సమావేశము - III
వాల్యూము - I
నెం. 4

వెల : రూ. 7-00
13 మార్చి, 2015
శుక్రవారము,
(శక సం. 1936,
ఫాల్గుణం - 22)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | జీరో అవర్ | ... | 15 |
| 3. | ప్రకటన : కోత తీర్మానాల స్వీకరణ గురించి | ... | 18 |
| 4. | వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 18 |
| 5. | 2015-16 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై - చర్చ | ... | 19 |
| 6. | ప్రకటన : తెలంగాణ రాష్ట్రంలోని పంచాయితీరాజ్, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులకు గౌరవ వేతనాల పెంపునకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారి వివరణ | ... | 31 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము - నాల్గవ రోజు)

## శుక్రవారం, మార్చి 13, 2015

(సభ ఉ. గం. 9.30 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

Mr. Speaker:- Question Hour. Now the Question No. 21 (676)

### పోలీసు శాఖచే వాహనాల కొనుగోలు

ప్రశ్ననెం. 676

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్), సర్వశ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు (కోరుట్ల), ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), నల్లల ఓదేలు (చెన్నూర్), గువ్వల బాలరాజు (అచ్చంపేట), పల్లి బాబుమోహన్ (ఆందోల్), పైళ్లశేఖర్ రెడ్డి (భువనగిరి), చింతల కనకారెడ్డి (మల్కాజ్‌గిరి), బానోతు మదన్‌లాల్ (వైరా):- హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలిపెదరా:

(అ) పోలీస్ శాఖ వందలాది ఇన్నోవా కార్లు, సుమోలు, మోటారు సైకిళ్లను కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ వాహనాల సేకరణ కోసం ఏవేని టెండర్లను ఆహ్వానించడం జరిగిందా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి; సదరు వాహనాల సేకరణ కోసం ఖర్చు చేసిన మొత్తం ఎంత;

(ఈ) పోలీస్ శాఖలో అనేకమంది డ్రైవర్లను ప్రభుత్వం రిక్రూట్ చేస్తున్నదన్న విషయం వాస్తవమేనా;

(ఉ) అయితే ఆ వివరాలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహ రెడ్డి):- (అ) అవునండి.

(ఆ) లేదండీ. డిజిఎస్&డి రేటు రేటు కాంట్రాక్టు క్రింద లేని వాహనాలను, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై బహిరంగ టెండర్ వ్యవస్థ ద్వారా సేకరించడమయింది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు. అయితే, కేటాయించిన మొత్తం బడ్జెటు రూ. 206,37,57,000/- లభ్యంగా ఉన్న మిగులు మొత్తం రూ. 37,38,68,177/-.

(ఈ) అవునండీ.

(ఉ) పోలీస్ కానిస్టేబుల్‌లు/డ్రైవర్లకి సంబంధించి 3620 కొత్త పదవుల ఏర్పాటు నిమిత్తం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించడం జరిగింది. సదరు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నది.

శ్రీమతి డి.కె.అరుణ: అధ్యక్షా, మొత్తం ఎన్ని టాటాసుమోలు, ఇన్నోవా కార్లు, మోటార్‌సైకిళ్లను కొనుగోలు చేసిందో తెలుపాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. మంత్రి గారు ఆ వివరాలు తెలిపిన తరువాత మరల నేను మాట్లాడుతాను.

శ్రీ నాయిని నర్సింహ రెడ్డి: అధ్యక్షా, హెవి మోటార్ వాహనాలు 26, మీడియం మోటార్ వాహనాలు 300, లైట్‌మోటార్ వాహనాలు 1484, మోటార్ సైకిళ్లు 2073.

శ్రీ కె.విద్యాసాగర్ రావు: అధ్యక్షా, పోలీసు వ్యవస్థ గురించి మాట్లాడే అవకాశాన్నిచ్చినందుకు మీకు, మా ప్రియతమ ముఖ్యమంత్రి గారికి, గౌరవ సభా వ్యవహారాల శాఖ అధ్యక్షులు గారికి నా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ప్రపంచ స్థాయి పోలీస్ వ్యవస్థను ఏర్పాటుచేయాలనే ఆలోచనతో లండన్, న్యూయార్క్ తరహాలో రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి పోలీసులకు, ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడాలని, నడవలేని పరిస్థితుల్లో ఉన్న జీపులను, అద్దెకు వాహనాలను తీసుకొని నడిపించే పరిస్థితిలో ఉన్న పోలీసు వ్యవస్థను పటిష్టపర్చాలని, సేఫ్ సిటీ ఆలోచనలో భాగంగా జిపిఎస్4 టెక్నాలజీ అందుబాటులో ఉండే విధంగా 100 ఇన్నోవా పెట్రోలింగ్ వాహనాలు, 300 మోటార్ సైకిళ్లను హైదరబాదుకు

సమకూర్చడం జరిగింది. పోలీసు వ్యవస్థను పటిష్ఠిరించినందుకు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. ప్రజల తరుపున ముఖ్యమంత్రి గారికి అభినందలు తెలియజేస్తున్నాను. 600 వాహనాలను కొనుగోలు చేసి ప్రతి పోలీస్ స్టేషన్‌కు టాటాసుమో, బొలేరో వాహనాలను సమకుర్చడం జరిగింది. పోలీసులకు, ప్రజలకు మధ్య స్నేహపూర్వక వాతావారణం ఏర్పడాలని, మహిళలపై అత్యాచారాలు, అగాయిత్యాలు జరగకుండా ఉండాలని, పేకాట స్థావరాలపై దాడులు జరిపే బాధ్యతను పోలీస్ వ్యవస్థకు అప్పగించి, పోలీస్ వ్యవస్థలో నూతన అధ్యాయాన్ని ఏర్పర్చాలని, దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీసు వ్యవస్థను పటిష్టపరచడానికి చర్యలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఉపన్యాసాలు ఇవ్వకుండా సూటిగా విషయంపై మాట్లాడండి.

శ్రీ కె.విద్యాసాగర్ రావు:ఈ వ్యవస్థలోని మార్పును చూసి దేశ ప్రధాని మోది గారు ఇక్కడ జరుగుతున్న విధానాన్ని తెలుసుకోవడం మరియు మన ప్రియతమ గవర్నర్ నరసింహన్ గారు కూడా ఈ విషయంలో చాలా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. పోలీస్ వ్యవస్థలో ఈ రకమైన మార్పు తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. నాకు మాట్లాడే ఈ అవకాశానిచ్చినందుకు మీకు కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహ రెడ్డి (హోం శాఖ మంత్రి): 694 ఇన్నోవా వాహనాలు, 426 సుమోలు, 260 బొలేరోలు, 2003 మోటారు సైకిళ్లను కొనుగోలు చేయడం జరిగింది.

శ్రీ ఈ. రవిందర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారి సమాధానానికి చాలా సంతోషిస్తున్నాను. గౌరవ మంత్రి గారిని ఒకట్రెండు ప్రశ్నలు మీ ద్వారా అడగాలనుకుంటున్నాను. గతంలో పెట్రోలింగ్ వాహనాల పరిస్థితి, గ్రామాల్లో ఉండే వాహనాల పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. ప్రయాణించే సమయంలో ఎక్కడ వాహన పరికరాలు ఊడిపోతాయోమనని, ఆగిపోతాయోమనని భయపడే పరిస్థితి ఉండేది. పోలీసు వ్యవస్థలో ఈవిధమైన కొత్త ఒరవడి, కొత్త వాహనాలు వచ్చినందుకు ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. ఆ పాత వాహనాలను వేలం వేస్తారా? కండెమ్ చేస్తారా? తెలియజేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఆ వాహనాలన్ని కూడా కండెమ్డ్ స్థితిలో ఉన్నాయి. హైదరాబాదు నగరంలో ఎక్కడ చూసిన బ్రహ్మాండమైన రీతిలో పెట్రోలింగ్ వాహనాలు, పోలీసు మోటార్ సైకిళ్లు కనబడుతున్నాయి. కానీ, హైవే పై ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నందున హైవేపై పెట్రోలింగ్‌ను మెరుగుపర్చాలని కోరుతున్నాను. ఇతర దేశాల్లో మితిమీరిన వేగంతో ప్రయాణించే వాళ్లను, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వాహనాలను ఛేజ్‌చేసి పట్టుకుంటున్న విధంగానే మన దగ్గర కూడా అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లయితే హైవే పై ప్రమాదాలను తగ్గించి మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది. హైదరాబాదులో గల్లీగల్లీల్లో పోలీసు పెట్రోలింగ్ వాహనాలు, మోటర్ సైకిళ్లు పెట్రోలింగ్ చేస్తున్నాయి. ఇంత పెద్ద వ్యవస్థను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. హైవే పెట్రోలింగ్ విషయంలో కూడా మంత్రి గారు సమాధానం తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. గువ్వల బాలరాజు: అధ్యక్షా, హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మర్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న చర్యలను యావత్ రాష్ట్రం హర్షిస్తున్నది. గతంలో గ్రామ పోలీస్ స్టేషన్స్‌ల్లో సరైన స్థితిలో, సరిగా పనిచేయని వాహనాల స్థానంలో కొత్త వాహనాలను ఏర్పాటు చేసి, పోలీసు వ్యవస్థపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్లు కనబడుతోంది. అయినప్పటికి కూడా ఉద్యోగాల నియామకాలను ఎప్పుడు చేపడుతారని, ఎప్పుడు పూర్తి చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. పోలీసు స్టేషన్ల మెయింటెనెన్స్ కొరకు రూ.25 వేలు, రూ.50వేలు, హైదరాబాద్ నగరంలోని పోలీస్ స్టేషన్లకు రూ.75 వేలు కేటాయించడం సంతోషకరం. హైదరాబాద్ నగరంలో పోలీసు వ్యవస్థను పునరుద్ధరించిన విధంగా, గ్రామల్లో కూడా అంతే స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుతానికి ఏమైనా ఉన్నట్లయితే తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, నాకున్న సమాచారం మేరకు మొత్తం 1,500 ఇన్నోవా వాహనాలను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఫైనలైజ్ చేసినట్లుగా మంత్రి గారు ఒక పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చెప్పినట్లుగా పత్రికల్లో చదివాను. 1,500 వాహనాల్లో భాగంగా 694 ఇన్నోవా వాహనాలను కొనుగోలు చేశామని మంత్రి గారు చెప్పడం జరిగింది. 426 టాటా వెహికిల్స్‌ను , 264 బొలేరో వాహనాలను కొనుగోలు చేసినట్లు మంత్రి గారు తెలియజేశారు. మొదటగా ఇన్నోవా వాహనాలను కొనుగోలు చేయాలని ఆలోచన చేసిన తరువాత టాటా వెహికల్స్‌ను కొనాలనే ఆలోచన చేసిన విషయమై బయటు అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. టాటా కంపెని థర్మల్‌పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేసే దానిలో భాగంగా ఈ టాటా వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం వారితో ఒప్పందం కుదుర్చుకుందనే అపవాదు

ఉన్నది. దీనిలో వాస్తవం ఎంతనేది కూడా తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఒక్కో ఇన్నోవా వాహనాన్ని కొనుగోలు చేయడానికి రూ.12 లక్షలు ఖర్చు చేసినట్లుగా పత్రికల్లో చూశాం. ఆరోజు మార్కెట్లో ఉన్నటువంటి కొత్త మోడల్ వాహనాలను కాకుండా షోరూమ్స్‌లో మిగిలిపోయిన పాత మోడల్ వాహనాలను కొనుగోలు చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతమున్న మార్కెట్ రేట్ల ప్రకారం పాత మోడల్ వాహనాలను కొనుగోలు చేశారని, ఆ పాత మోడల్ వాహనాలకు కొత్త పార్ట్స్‌ను వేసి కొత్తగా వాహనాలను తయారుచేసి ప్రభుత్వానికి అమ్మినట్లు బయట పెద్ద ఎత్తున చర్చ ఉన్నది. కావున, ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. మొదటగా 1,500 ఇన్నోవా వాహనాలను కొనుగోలు చేయాలని ఒప్పందం కుదుర్చుకొని, ఆ తరువాత టాటా వెహికల్స్‌ను ఎందుకు మారాల్సి వచ్చింది? దీనిలో టాటా కంపెనీతో ఏమైనా 'క్విడ్‌ప్రోకో ' ఉన్నదా? టాటా వారు థర్మల్ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నందున ప్రభుత్వంతో మా కంపెనీ వాహనాలనే కొనాలనే ఒప్పందం ఏమైనా జరిగినట్లయితే తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా డ్రైవర్స్‌కు సంబంధించిన విషయంలో, ముఖ్యమంత్రి గారు ఈ వాహనాలను ప్రారంభించిన రోజే వాహనాలు ఒకదానికొకటి కొట్టుకోవడం చూశాం. ఆ సంఘటన జరగడానికి కొద్ది సమయం ముందే సరైన డ్రైవర్లను నియమించలేదని డిజిపి గారు వ్యాఖ్యానాలు చేసినట్లు మేము పత్రికల్లో చదివాం. కొత్తగా డ్రైవర్లను కూడా నియామకం చేస్తుందని తెలపడం జరిగింది. ఈ డ్రైవర్ల నియామకంలో పూర్తి స్థాయి ట్రైనింగ్ ఇవ్వడానికి తగు చర్యలు తీసుకుంటున్నారా? అనేక సమయాల్లో హైవేల్లో పోలీసు వాహనాలే ప్రమాదాలకు గురవ్వడాన్ని, మంత్రుల కాన్వాయ్‌లో వెళ్తున్న సమయంలో కూడా కొన్ని సందర్భాల్లో సడెన్‌గా బ్రేకులు వేయడం వల్ల ప్రమాదాలు జరగడం కూడా చూస్తున్నాము. కావున, దయచేసి ఈ పోలీసు వాహనాలను నడిపే డ్రైవర్లకు పూర్తి స్థాయిలో ట్రైనింగ్ ఇప్పించాలని కోరుతున్నాను. అదే విధంగా నేనడిగిన ప్రశ్నలకు సమాధానాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**9.45 ఉ.** శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, పచ్చ కామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనపడుతుంది. వారి అలవాట్లు మాకు నేర్పే ప్రయత్నం చేస్తున్నారు. మాకు అటువంటి అలవాట్లు రావు. మేము ఎట్టి పరిస్థితులలో అటువంటి పనులు చేయము.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

తెలంగాణా ప్రభుత్వం హైదరాబాదు సిటీని ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయడానికి దృష్టి సారించింది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో హైదరాబాదు నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్ ఎంత పెంచితే తెలంగాణా ఇమేజ్ అంత పెరుగుతుంది.

2014–15వ సంవత్సరపు బడ్జెట్‌లో రూ. 206.38కోట్లు హైదరాబాదు, సైబరాబాదుకు పోలీసులకు నూతన వాహనాల కొనుగోలు కొరకు నిధులు కేటాయించాము. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో 24 గంటలు, 365 రోజులు పోలీస్ వ్యవస్థ పూర్తి సంసిద్ధతతో అనునిత్యం అందుబాటులో ఉంటుంది. నేరం లేదా ఏదైనా సంఘటన జరిగినవెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోవాలని ప్రజలు ఆశిస్తారు. అలా జరిగినప్పుడే ప్రజలకు పోలీసులపై విశ్వాసం పెరుగుతుంది, భద్రత, భరోసా ఉంటుంది. నేరాలు అదుపులోకి వస్తాయి. అందుకే నేరం జరిగిన 10 నిమిషాలలోపు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. ఆవిధంగా విజిబుల్ పోలీస్ విధానం, రోడ్ల కూడలిలో పోలీసులు కనపడే విధానం కూడా నేరాల అదుపు కొరకు ఎంతైనా అవసరం.

అధ్యక్షా, ప్రతీ చౌరస్తాలో నలుగురు గన్‌మెన్‌లు, ఒక వెహికల్, డ్రైవర్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే వెంటనే అక్కడకు చేరుకునే విధానం కూడా ఏర్పాటు చేశాము. ఇందు కోసం కోటి మందికి పైగా జనాభా ఉన్న హైదరాబాదు, సైబరాబాదులలో పోలీసు శాఖ యొక్క మంచి మొబిలిటీ చాలా అవసరం. ఇది శాఖా పని తీరుకు గుర్తింపు. ఇందులో భాగంగా ప్రజలలో పోలీసు శాఖ వ్యవస్థపై మరింత విశ్వాసం పెంచే విధంగా సమీప భవిష్యత్తులో తెలంగాణాలో ఉన్న 690 పోలీస్ స్టేషన్‌లకు బ్రాండ్ వాహనాలను ఇచ్చినాము. పోలీస్ స్టేషన్స్‌కు పోలీస్ స్టేషన్ పేరు రాసి వెహికల్ ఇవ్వడం అనేది దేశ చరిత్రలో మొట్టమొదటి సారి. అదే విధంగా ఇప్పటికి డిపార్టుమెంటులో ఉన్న పాత వాహనాలను సహాయకశాఖలకు సిఐడి, ఇంటెలిజెన్స్, పోలీస్ ట్రైనింగ్ కాలేజీలకు, పోలీస్ బెటాలియన్‌లకు అవసరం ఉన్న చోట కేటాయించడం జరుగుతుంది. అందుకొరకు రాష్ట్ర ప్రభుత్వం వాహనాల కొనుగోలు కొరకు ఈ క్రింద పేర్కొన్న జీ.ఓల ద్వారా రూ. 206.38 కోట్ల రూపాయలు మంజూరు చేసి విడుదల చేయడం జరిగింది. జీ.ఓ. నెం . 199, జీ.ఓ. నెం . 15, జీ.ఓ. నెం . 23, జీ.ఓ. నెం . 190, జీ.ఓ. నెం . 390 2014వ సంవత్సరంలో ఈ జీ.ఓలను ఇవ్వడం జరిగింది. ఇందాక మేడం గారు చెప్పినట్లు ప్రభుత్వం డిజిఎస్అండ్‌డి రేటు కాంట్రాక్టులోని వాహనాలను నేరుగా తయారుదారుల నుండి లేక ఆదిత్యా డీలర్ల నుండి గాని కొనుగోలు

చేయడం జరిగింది. అటు డిజిఎస్అండ్‌డి రేటు కాంట్రాక్టులో లేని వాహనాలను ఇ ప్రొక్యుర్‌మెంట్ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. వాహనాల కొనుగోలు కొరకు మొత్తం రూ.206,37,57,000/- కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు వాహనాల కొనుగోలు కొరకు రూ.168,98,88,823/- ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన రూ.37,38,68,177/- తో మిగిలిన వాహనాలు కొనుగోలు చేస్తాము.

## ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం.22(539)

సర్వశ్రీ దయాకర్ రావు ఎర్రబెల్లి (పాలకుర్తి), ర్యాగ కృష్ణయ్య ( ఎల్.బి. నగర్), అనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్), మాగంటి గోపీనాధ్ (జూబ్లీ హిల్స్), కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్), జీవన్‌రెడ్డి తాటిపర్తి (జగిత్యాల), శ్రీమతి అరుణ డి.కె. (గద్వాల్), సర్వశ్రీ పట్లోళ్ల కిష్టారెడ్డి (నారాయణఖేఢ్), అజయ్‌కుమార్ పువ్వాడ (ఖమ్మం), రవీంద్రకుమార్ రమావత్ (దేవరకొండ), ఎన్.వి. ఎస్. ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):- ఉప ముఖ్యమంత్రి (రెవిన్యూ) శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ కోసం జి. ఓ. ఎం. ఎస్.నెం. 58, 59, (రెవిన్యూ)లను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, నియమ నిబంధనలతోపాటు ఆ వివరాలు ఏమిటి;

(ఇ) 16-12-2014న జరిగిన అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలేమిటి;

(ఈ) సదరు నిర్ణయం ఫలితంగా, 125 చదరపు గజాల కంటే తక్కువ భూములను ఆక్రమించుకున్న పేద ప్రజలకు బదులుగా ధనికులు, భూకబ్జాదారులు లబ్ధి పొందుతున్న విషయం అలాగే రాష్ట్ర ఖజానాకు బాగా నష్టం వస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఉ) 125 చదరపు గజాలకు మించి క్రమబద్ధీకరించనున్న భూముల వివరాలేమిటి?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ):-
(అ) అవునండీ.

(ఆ) 30-12-2014 తేదీ రెవిన్యూ (అసైన్-I) శాఖ ఎం. ఎస్.నెం. 58, 59 జి. ఓ.ల ప్రతులను జతపరచడమైంది.

(ఇ) పేద కుటుంబాల పేరిట ఆక్రమణలను కొంతె విస్తీర్ణం మేరకు ఉచితంగా క్రమబద్ధీకరించాలని, ఇతరులకు క్రమబద్ధీకరణ కోసం కొంత మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరాలని రాజకీయ పార్టీలు సిఫారసు చేశాయి.

(ఈ) లేదండీ.

(ఉ) దరఖాస్తులు పరిశీలనలో వున్నాయి, వీటిని కంప్యూటరీకరించడమవుతున్నది. సమాచారం లభ్యమైన తరువాత ఈ ప్రక్రియ పూర్తవుతుంది.

శ్రీటి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, జీ.ఓ.ఎం.యస్. నెం 58 కేవలం 125 చదరపు గజాలకు లోబడి ఆక్రమించుకున్న స్థలాల్లో ఇండ్లు నిర్మించుకుంటే ప్రభుత్వమే ఉచితంగా పట్టాలు ఇచ్చే పథకం రూపొందించడం జరిగింది. కానీ జీ.ఓ.ఎం.యస్ నెం.59 కు వచ్చే సరికి నాన్ రెసిడెన్సియల్ పర్పస్‌లో వాళ్లు ఇండ్ల నిర్మాణం చేసుకోకపోయినప్పటికీ కూడా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నట్లయితే ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా డబ్బు చెల్లిస్తే వారికి కేటాయించే విధంగా రూపొందించింది. ఈ జీ.ఓ. నెం .59 ఏదైతే ఉందో భూఆక్రమణ దారులకు మద్దతు తెలిపే విధంగా, వారికి ఒక షెల్టర్ కల్పించే విధంగా ఉంది. ఇండ్ల నిర్మాణం చేసుకోకపోయినప్పటికీ బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లలో, ఇతర ప్రాంతాలలో ఉన్న మంచి విలువ గల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారికి రెగ్యులరైజ్ చేసేందుకు అవకాశం కల్పించినట్లవుతుందా కాదా అని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. ఈ 59 జీ.ఓలో 250 స్వేర్ యార్డ్స్ వరకు ఉంటే 50 శాతం అని పేర్కొన్నారు. జీ.ఓ 58లో 125 చదరపు గజాలవరకు ఉచితంగా అన్నారు. 125 గజాలకు పైబడిన వారికే వర్తిస్తుందా లేక 250 చదరపు గజాలకు పైబడిన వారికి వర్తిస్తుందా అనేది చెప్పాలి. జీ.ఓ 58కి సంబంధించి జిల్లాల వారీగా వివరాలు వచ్చాయి. అలాగే జీ.ఓ.ఎం.యస్ నెం 59 కూడా ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి. దీని ద్వారా ఎన్ని ఎకరాలు క్రమబద్ధీకరణ చేయడానికి అవకాశం ఉంది. ఈ రెండు ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వానికి సమకూరే రెవెన్యూ ఆదాయం కూడా ఎంతో తెలపాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): جیون ریڈی صاحب جو بتا رہے ہیں کہ G.O.No.58 میں 125 Sq.yds تک دے رہے ہیں، اور G.O.No.59 میں یہ جو ریٹ ہے 250 گز تک registration کا 25% جو ہے اس کو لے رہے ہیں، 500 کے اندر جو زمین ہے جو 2nd June 2014 registration value کی market value کا registration میں ہے، اس کا 50% ہے، 20-25% کم کئے ہیں، کیونکہ بہت سے لوگ آ کر بتا رہے تھے کہ ہم already ceiling land خریدے ہوئے ہیں، اس میں تھوڑا کم کرنا چاہتے تو 500 above، اس کے لئے 75% رکھا گیا، اور اس میں commercial land کو کوشش کیا جا رہا ہے، residential land جس کا proof already ہے وہ 2nd June, 2014 سے پہلے وہاں پر جا رہے ان کے پاس راشن کارڈ ہونے ہو یا الکشن کارڈ ہونے ہو یا آدھار کارڈ ہونے ہو تو ان کی کو regularize کر رہے ہیں۔

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, ఎవరైతే ఇళ్లు నిర్మాణం చేసుకోకుండా స్థలాలను ఆక్రమించుకున్న వారికి కూడా ఈ జీ.ఓ.ఎం.యస్ నెం 59 ద్వారా అవకాశం కల్పిస్తున్నారు.

آپ کے جی او میں آپ نے خود کہا کہ non-residential ہے، اس کو residential کیسا کریں گے؟ خالی زمین پر اگر کوئی قبضہ کرلیں تو اس زمین پر تو راشن کارڈ نہیں ملتا۔ اگر اس کے پاس راشن کارڈ اور آدھار کارڈ ہو تو اس کے ذاتی مکان پر رہتا۔

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): قبضہ نہیں، لوگ کچھ نہ کچھ registry کئے ہیں، ceiling land ہے یا land purchase کئے ہیں۔ اگر سرکاری زمین ہو، اگر illegal طریقہ سے خریدے تو ضرور ان کے پاس document proof رہتا۔

శ్రీటి. జీవన్ రెడ్డి: ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి, దాని ద్వారా ఎన్ని ఎకరాలు క్రమబద్ధీకరణ చేయడానికి అవకాశం ఉంది. ఈ రెండు ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వానికి సమకూరే రెవెన్యూ ఆదాయం ఎంత?

یہ تو ضرور حقداروں کو فائدہ پہنچانے کے لئے آپ نے جی اورنکالے صاحب۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): نہیں، open land بالکل نہیں دے رہے ہیں جیون ریڈی صاحب۔

جناب ٹی۔جیون ریڈی (Sri T.Jeevan Reddy): آپ نے پھر جی او کیوں جاری کیا؟ آپ نے جی او نکالا non-residential purpose will also be regularized اس جی او کا مقصد ہی ہاتھ سے نکل جارہا ہے۔ آپ یہ بات بولئے کہ جنہوں نے گھر بنایا۔۔۔

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): G.O.No.59 میں جو applications آئے، وہ 29,281 ہیں، اور اس کے لئے 133 کروڑ amount وصول ہوا جو regularize کئے ہیں، اور اس کے لئے 701 ایکڑ زمین، یہ 79 میں جو applications دئے ہیں، ان کے لئے ہے، اور ہمارے محترم سی ایم صاحب نے بھی بتایا، بعد میں تمام پارٹیوں کے ایم ایل ایز کے ساتھ بیٹھ کر اس مسئلہ کا حل نکالیں گے، کیونکہ applications لے رہے ہیں، ان کی scrutiny کرنے کے بعد ضرور اس مسئلہ کو اور ایک بار میٹنگ کرتے ہوئے حل کیا جائے گا۔

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ : అధ్యక్షా, మొదటిగా జీ.ఓ.ఎం.యస్ నెం 58కు సంబంధించి ఖమ్మంలో ఒక ప్రధానమైన సమస్య ఉంది. జూన్ 2014వ తేదీని కటాఫ్ డేట్‌గా పెట్టి అంతకు ముందు ఎవరైతే పొసెషన్‌లో ఉన్నారో వారికి సంబంధించి పేద ప్రజలకు 125 గజాలకు జీ.ఓ 58 ఎలిజిబిలిటీ గురించి చెప్పారు. ఖమ్మంలో ఫిబ్రవరి 2014వ సంవత్సరంలో దాదాపు 3వేల మంది పేదలు దాదాపు 10 సంవత్సరాల పాటు నివసిస్తున్న పేదవారిని కోర్టు ఆర్డర్‌ను సాకుగా చూపించి 3 వేల గుడిసెలను నిర్ధాక్షిణ్యంగా తొలగించడం జరిగింది. ఆ పేదవారు దాదాపు 10 సంవత్సరాల పైనుండి అక్కడ నివాసం ఉంటున్నారు. వాళ్లని నిరాశ్రయుల్ని చేసినప్పుడు కలెక్టర్ గారికి చెప్పడం జరిగింది, గత సమావేశాలలో కూడా నేను రెవెన్యూ మినిస్టర్ గారికి జీరో అవర్‌లో మెన్షన్ చేశాను. రెవెన్యూ మినిస్టర్ గారు దానిమీద మా కలెక్టర్ గారికి రాశారు. దానిమీద ఎవరైతే అఫెక్టెడ్ పార్టీస్ ఉన్నారో వారు తొలగించిన గుడిసెల స్థానంలో పట్టాలతో తాత్కాలికంగా గుడిసెలు నిర్మించుకుని ఉంటున్నారు. వారందరూ కూడా ఈ జీ.ఓ.ఎం.యస్ నెం 58 ప్రకారం న్యాయం చేయాల్సిందిగా అప్లై చేయడం జరిగింది. కాబట్టి కటాఫ్ డేట్‌ని చూపించి గత పది సంవత్సరాలుగా ఉన్న వాళ్లు ఫిబ్రవరి 2014వ సంవత్సరంలో ప్రభుత్వం వారు ఖాళీ చేయించడం వల్ల వారి గుడిసెలు కూలగొట్టబడి, అక్కడనే తాత్కాలికంగా నివసించే వారికి కూడా ఈ జీ.ఓ.ఎం.యస్ నెం 58 ద్వారా రెగ్యులరైజ్ చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**10.00 ఉ.** రెండవది, గతంలో ప్రభుత్వం ఖమ్మం పట్టణంలోని దాదాపు మూడు వేల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చారు కాని ఇంతవరకూ పొసెషన్ చూపించలేదు. ఆ విషయంలో గత శాసనసభలో జీరో అవర్‌లో రెవెన్యూ మినిస్టర్ గారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. నా రిక్వెస్ట్ మేరకు వారు ఎండార్స్‌మెంట్ చేశారు. గతంలో డెబ్బై గజాలకు పట్టాలు ఇచ్చారు, స్థలాలు చూపించలేదు, 125 గజాలకు సంబంధించి స్థలాలు ఇచ్చారు, పొసెషన్ ఇవ్వాలని కోరాము. గత పది సంవత్సరాలుగా ఈ సమస్య నెలకొని ఉంది. ఇది పేదవారికి సంబంధించిన విషయం. జీఓ నెం. 58 ప్రకారం వారికి న్యాయం జరగవలసిన అవసరం ఉంది. దాదాపు పది వేల మంది ఉన్నారు. నేను ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. దయచేసి అర్థం చేసుకోండి.

ریونیو منسٹر صاحب! پچھلے سیشن میں میں نے آپ کو petition بھی دیا تھا، اس کے بارے میں اب تک انصاف نہیں ملا ہے تو اس وجہ سے میں دوبارہ آپ کی نوٹس میں لا رہا ہوں کہ already جن کو پٹے دئے گئے ہیں، ان کو 125 گز بدل کے possession بنانے کے لئے میں گزارش کر رہا ہوں۔ دوسری بات آپ ہمارے جو پورے۔۔۔

జీఓ నెం.59 ఉంది. మనం ప్రెజెంట్ రిజిస్ట్రేషన్ ధరలను తీసుకున్నాము. వారు 20-30 సంవత్సరాల నుండి పొసెషన్‌లో ఉన్నారు. ముప్పై సంవత్సరాల నుండి ఉంటున్న వారికి ప్రెజెంట్

రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోమంటున్నారు. అందువల్ల జీఓ నెం. 59కి స్పందన లేదు. వారు ఏ రోజైతే పొసెషన్ తీసుకున్నారో ఆ రోజున్నటువంటి ధర ప్రకారం రెగ్యులరైజ్ చేస్తే చాలా మందికి న్యాయం జరుగుతుంది.

ریونیو منسٹر صاحب سے ہماری گزارش ہے کہ ہمارے کھمم ٹاؤن میں تقریباً دس ہزار غریب لوگ ہیں، جن کے ساتھ انصاف کرنا ہے۔

శ్రీ టి. హరీష్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి) : అధ్యక్షా, పది ప్రశ్నలున్నాయి. రెండవ ప్రశ్నకి ఇంత టైం అంటే మిగతా ప్రశ్నల సంగతి ఏమిటి? చాలా మంది సభ్యులు వారి ప్రశ్నల కోసం ఎదురుచూస్తున్నారు. క్వశ్చన్ అవర్‌లో స్ట్రెయిట్‌గా ఒక్క నిమిషంలోనో, అర నిమిషంలోనో ప్రశ్న అడగాలి. ప్రశ్న పది నిమిషాలు వేస్తే సమాధానం యాభై నిమిషాలు ఉంటుంది. వినడానికి వారు సిద్ధంగా ఉన్నారా? మంత్రులు ఎక్కువ టైం తీసుకుంటున్నారని మళ్లీ వారే అంటారు. అడగవలసిన ప్రశ్న స్ట్రెయిట్‌గా అడిగితే బాగుంటుంది. క్వశ్చన్ అవర్‌ని గంట వ్యవధిలో మనం పూర్తి చేసుకోవాలి, మనకి పది ప్రశ్నలుంటాయి. Please try to understand, please co-coperate.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ : అధ్యక్షా, కొత్త ప్రభుత్వం వచ్చాక జీఓ నెం.58, జీఓ నెం.59 జారీ చేయడం జరిగింది. జీఓ నెం.58 పేదలకు మేలు చేసే విధంగా ఉంది. 125 గజాల స్థలాలలో, అంతకు లోపు స్థలాలలో ఉన్న గుడిసెలకు, ఇళ్లకు సంబంధించి చాలా మంది పేదలు రెగ్యులరైజేషన్‌కి దరఖాస్తులు పెటుకున్నారు. ప్రభుత్వం, ఉచితంగా వారికి రెగ్యులరైజ్ చేస్తామని చెప్పింది, అంతవరకూ బాగానే ఉంది. జీఓ నెం.59 కి వచ్చేసరికి, సీలింగ్ ల్యాండ్స్ ఉన్నాయి, ప్లాట్లు వివిధ రకాలుగా ఉన్నాయి. ఇరవై సంవత్సరాల నుండి నా నియోజకవర్గంలోనే ముప్పై కాలనీలు ఎఫెక్ట్ అవుతున్నాయి. సుమారు పది వేల మంది నష్టపోతున్నారు. మన వాళ్లు ఇప్పుడున్నటువంటి రిజిస్ట్రేషన్ వాల్యూకి అనుగుణంగా ధరలు నిర్ణయిస్తున్నారు. ఆ ప్రకారం రెండు వందల గజాల ప్లాటులో ఉన్న ఇంటికి ఎనిమిది లక్షల నుండి పది లక్షల రూపాయలు కట్టవలసిన పరిస్థితి ఉంది. జోన్ల విభజన శాస్త్రీయ పద్ధతిలో జరగలేదు. ఒకొక్క ప్రదేశంలో ఒకొక్క ధర ఉంటుంది. ఇరవై సంవత్సరాల క్రింద సీలింగ్ ల్యాండ్ కొనుక్కొని ఇళ్లు కట్టుకున్నవారు చాలా మంది ఉన్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ఆదాయం కోసం ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ పెట్టినప్పుడు, వారు అదనంగా డబ్బు చెల్లించారు, రిజిస్ట్రేషన్ క్రింద కూడా డబ్బు ఎక్కువ చెల్లించారు, ఇంటి పన్ను కింద ఆదాయాన్ని ప్రభుత్వానికి ఒనగూరుస్తున్నారు. బెటర్‌మెంట్ ఛార్జీలని ఈ విధంగా ఇన్ని రకాల పన్నులను, ప్రభుత్వానికి సమయం సందర్భం వచ్చినప్పుడలా, ఆదాయవనరుల నిమిత్తం ప్లాట్ ఓనర్స్ కట్టుకుంటూ వచ్చారు. మళ్లీ ఇప్పుడు మన ప్రభుత్వం జీఓ నెం. 59 పేరుతో, 200 గజాల ప్లాట్ ఉన్నటువంటి వారిని, మళ్లీ ఎనిమిది, పది లక్షల రూపాయలు కట్టాలని అంటున్నారు. సీలింగ్ భూమిని అమ్ముకున్నటువంటి వ్యక్తిని మనం వదిలేసాము, సీలింగ్ భూమిని కొనుకున్నటువంటి వ్యక్తికి పదిసార్లు అపరాద రుసుము వేయడం సబబు కాదు. ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ కట్టినటువంటి వారికి మినహాయింపు ఇవ్వాలి. అప్పుడున్న రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం రెగ్యులరైజ్ చెయ్యాలి. ప్రభుత్వం ఏమైనా వసూలు చేయదలచుకుంటే, ఈ సీలింగ్ భూమిని అమ్ముకున్న వ్యక్తి నుండి వసూలు చేయండి. వీళ్లను మాత్రం కాపాడాలి. ఆ ఇళ్లకు సంబంధించిన వారు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ రకమైన మినహాయింపులు ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ మరియు ఇతరత్రా పన్నులు కట్టినవారికి ఇవ్వాలని మీ ద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, జీఓ నెం. 58 అనేది గుడిసె వాసులకు సంబంధించి, హైదరాబాద్ నగరంతోబాటు అన్ని ప్రధాన పట్టణాలలో ఉన్న గుడిసెలను రెగ్యులరైజ్ చేయాలని, ఈ ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి, మా అందరి సలహాలు, సూచనలతో ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. పభుత్వం ఇచ్చిన గడువు ప్రకారంగా, వీళ్లందరూ దరఖాస్తులు పెట్టుకోడానికి ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాలకు, మనం ఏర్పాటు చేసిన సెంటర్లలో దరఖాస్తులు ఇవ్వడానికి వెళ్తే, అధికారులు వాళ్లని నానా ఇబ్బందులు పెట్టారు. కొంతమంది దగ్గర దరఖాస్తులు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. మేము కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు చేసిన తరువాత తీసుకున్నారు. ఆ స్థలం, గుడిసె, ఇల్లు ఎందులో ఫిట్ అవుతుందో తెలుసుకోడానికి ఆ దరఖాస్తులలో 15-16 కాలమ్స్ పెట్టారు. మా ప్రాంత గుడిసె వాసుల గురించి నేను దేవరకొండ ఆర్‌డిఓతో మాట్లాడాను. వారికి రేషన్ కార్డు, ఆధార్ కార్, గుడిసెలకు కరెంట్ బిల్లులు కూడా ఉన్నాయి. పక్కా ఇల్లు లేదు కాబట్టి 15-16 కాలమ్స్‌లో ఎక్కడా ఫిట్ కాలేదు, మీకు రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరానికి అతి దగ్గరలో మంగల్‌పల్లి దగ్గర కొమరం భీం కాలనీ దగ్గర మూడు వేల మంది గుడిసెలు వేసుకొని అయిదారు సంవత్సరాల నుండి నివసిస్తున్నారు. రెగ్యులరైజేషన్ చేయాలని మనం అనుకుంటుంటే అధికారులు మాత్రం గుడిసెలను తొలగించి కొమరం భీం గారి విగ్రహాన్ని కూడా పడగొట్టారు. మంచినీళ్ల బోర్లలో రాళ్లు వేసి గుడిసెలను తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. సెమీ పక్కా, గృ

హాలు, ఇటుకలతో కట్టుకున్న ఇళ్లను కూలగొట్టి మూడు వేల మందిని రోడ్డు మీద పడేసారు. వారు ఆందోళన చెందుతున్నారు. గౌరవ మంత్రి గారు ఈ విషయమై ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను.

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): اسپیکر صاحب! اجئے کمار صاحب نے جو بتایا، کھمم میں already لیٹر دے چکا تھا ضرور کچھ لوگوں کو پٹہ دیا گیا، مگر قبضہ نہیں دیا گیا، اور یہ اسکیم جو لائی گئی، اس اسکیم کے تحت G.O.No.58 and 59 کے تحت زیادہ سے زیادہ ان لوگوں کو جن کے پاس title نہیں ہے، ان کو title دیا جائے گا، اور جسے already title and patta دے دیا گیا، انہیں زرعی زمین الاٹ کرنے کی کلکٹر کو بھی ہدایت دی جائے گی اور ریٹ کے بارے میں جو بتا رہے ہیں، ضروری ڈپٹی کلکٹر سے ایک بار انکوائیری کروائی جائے گی، اگر کوئی آدمی سلم ایریا میں رہتا ہے، تو ضرور اس کے حساب سے اس کا ریٹ لگا کر اس کے فیصد کے حساب سے، اور 125 Sq.yds. کے علاوہ اگر کوئی غریب آدمی کے پاس 150 گز ہے تو 25 گز جو بڑھ کے ہے، اس پر صرف 10% جو registration value ہے جو 2014 کی registration value ہے، اس کا صرف 10% لیا جائے گا۔ اور رویندر کمار صاحب نے جو بات بتائی، جس کے پاس کچے مکانات ہیں، اگر ان کے پاس document برابر ہے، زمین میں اگر کوئی litigation نہیں ہے، تو ان کے مسئلہ میں کوئی رکاوٹ نہیں ہے۔ حکومت کی زمین پر بھی بعض لوگ جو پہلے کی socieities والے الاٹ کئے ہیں، کوئی litigation ہو یا دوسرے کوئی کیس چل رہے ہوں، تو litigation کی زمین کو regularize نہیں کر سکتے، litigation حل ہونے پر فیصلہ اگر حکومت کے طرف آئے گا تو ضرور ان لوگوں کو پٹہ دیا جائے گا۔ کومرم بھیم کے پاس جو بچا ہے اور یہ single patta کی بات بتائی گئی، ضرور جو بھی جہاں پر بھی ایسے مسائل ہوں گے، کلکٹر صاحب سے انکوائیری کروا کر اسے حل کیا جائے گا۔ ایک اور بات یہ کہ جو ہمارے پربھاکر صاحب نے بھی بتایا کہ ریٹ بہت زیادہ ہے، ریٹ میں بعض بعض جگہ بہت پہلے، یعنی بیس بیس سال پہلے لوگ خرید چکے تھے، ضرور وہ لوگ suffer ہو رہے تھے، تو ضرور اس کے بارے میں انکوائیری کروائی جائے گی، اس کا مقصد پبلک کو راحت دینا ہے، پبلک کو پریشان اور harrass کرنا نہیں ہے، سی ایم صاحب یہی چاہتے ہیں۔ تلنگانہ میں خاص طور سے رنگا ریڈی اور حیدرآباد میں کافی litigations کے زمینات ہونے کی وجہ سے باہر کے کمپنیز یہاں آ کر زمین خریدنے ڈر رہے ہیں، اس لئے جتنے زمینات ہیں، ان کو regularize کرنے کے بعد کوئی land grabbing نہ ہو، اس کا قانون پاس کریں گے اور پربھاکر صاحب نے جو بتایا، ضرور ایک میٹنگ ایک اور بار بلائی جائے گی۔ پورے applications آنے کے بعد اور scrutiny کرنے کے بعد پورے شہر کے ایم ایل ایز ایک بار بیٹھ کر اس مسئلہ کو حل کریں گے، جہاں بھی جو complaints رہ گئے ہیں، انہیں ضرور حل کیا جائے گا۔ سی ایم صاحب نے بھی پرسوں جو بتایا ہے، G.O.No.58 and 59 کے بارے میں، پہلے ایک دو بار میٹنگ ہو چکی ہے، میٹنگ میں طے کرنے کے بعد ہی یہ فیصلہ لیا گیا، مزید اس میں جو بھی مسائل ہوں گے، تمام شہر کے ایم ایل ایز بیٹھ کر اس مسئلہ کو حل کریں گے۔

10.15 ఉ.

MR.SPEAKER: Question No.716, Minister for Finance……..

(INTERRUPTIONS FROM MIM )

اب ٹائم کیا ہو رہا ہے صاحب؟ 10:15 ہو رہے ہیں، دوسرا سوال چل رہا ہے اور باؤز بہت چلانے کا ہے۔

جناب ایٹالہ راجندر (Sri Eatala Rajender): قادری صاحب 16 اور 17 کو پورا discuss کر سکتے ہیں۔

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): بولئے ایسی کوئی بھی زمین جہاں پر میں نے بتایا، جس زمین پر litigation ہے، چاہے Hindu Endowments کی ہو، چاہے وقف بورڈ کی زمین ہو، دینے کا سوال ہی پیدا نہیں ہوتا۔

SRI JAFFAR HUSSAIN (Nampally): Thank you so much Speaker Sir. My question is: How many applications were received? How many applications were verified? How many applications were pending as on today?

کتنی درخواستیں pending ہیں آج کی تاریخ میں؟ کب regularize کریں گے آپ؟ اور کیا کوئی وقف کی زمین کا آپ کے پاس کوئی application آیا کیا؟ ہمارے فلور لیڈر اکبر الدین اویسی صاحب نے جو مطالبہ کیا تھا کہ Government should not regularize any wakf land in that scheme. اس کے لئے کیا کریں گے؟

Whether you have taken any NOC from the WAKF Board or not? Under G.O.59 how many applications were received

Under the said G.O., how much amount was received till now along with the applications and what is the estimated amount to be deposited in the Government. Please furnish city wise and district wise details.

ایک اور چیز ہے صاحب کہ کورٹ کیس میں جو زمین ہے، کیا اس زمین کو بھی آپ regularize کر رہے ہیں؟ ایک اور چیز، جو 125 sq.yds. upto 135 sq.yds. ہے، کیا آپ اس کو regularize کر رہے ہیں؟ Suppose 150 sq.yds. ہے اگر، تو کیا وہ پورے 150 sq.yds. کا payment کرنا؟ فرض کیجئے اگر کسی کے پاس 150 گز زمین ہے تو کیا وہ پورا دینا ہوگا؟ جتنی درخواستیں MLA Constituency wise ہیں، کیا وہ applications کو آپ MLA سے contact کئے؟ ایک اور چیز، جس کا registration ہے، ان کو کیا registration cancel کر کے ڈی فارم دے رہے ہیں؟ ایک اور چیز، جو غریب لوگ پچھلے تیس سال سے چار چار بار جہاں transaction ہوا، وہ زمین بیچی جانے کے بعد آج جس نے وہ زمین خریدی، کیا وہ present value سے اگر registration کروائے تو آج اس کی پوزیشن کیا رہے گی؟ آپ کو اگر amount دینا ہے تو کیا وہ اپنا گھر بیچ کر amount دے گا؟ آج یہ پوزیشن آ گئی۔ یہ چیز میں آپ سے پوچھنا چاہتا ہوں۔ اگر آپ کو regularize کرنا ہو تو پورا سوچ سمجھ کر غریب عوام کے بارے میں دھیان رکھ کر regularize کرنا ہوگا۔ یہ میری personal request ہے، thank you so much.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): صاحب! G.O.No.58 کے تحت 3,36,869 applications آئے جس کا 5,969 ایکڑ رقبہ ہے اور اس کو 90 دن کا وقت دیا گیا scrutiny کرنے کے لئے۔ ابھی تو scrutiny کی جاری ہے، ابھی کوئی زمین نہ کسی کو الاٹ کی گئی اور نہ ہی اس پر کوئی فیصلہ لیا گیا۔ اسی طرح G.O.No. 59 میں 28,281، اگر district wise دیکھا جائے تو عادل آباد میں 3,273، حیدرآباد میں 942، کریم نگر میں 2,164، کھمم میں 1,265، محبوب نگر میں 395، میدک میں 6,172، نلگنڈہ میں 1,804، نظام آباد میں 176، رنگاریڈی میں 11,744، ورنگل میں 1,346، جملہ 29,281 ہے، اور اس کے لئے 133 کروڑ جمع ہوئے۔ دوسری بات یہ ہے کہ حکومت All Party Meeting میں اس بات کا فیصلہ لے چکی ہے، کوئی زمین جو وقف بورڈ کی ہو یا Hindu Endowments کی ہو، اس کی انکوائری کی جائے گی، کسی زمین کو ابھی final نہیں کیا گیا، ابھی صرف scrutinty کی جاری ہے، اس میٹنگ کے بعد پھر All Party Meeting میں شہر کے تمام ایم ایل ایز کو بلایا جائے گا۔ اس میں کبھی بھی کسی غریب آدمی کے ساتھ ناانصافی نہیں ہوگی۔ اگر پہلے سے کوئی document رکھتا ہے، اور جیسا ہمارے جعفر حسین صاحب نے پوچھا کہ 125 سے بڑھ کر جس کے پاس 150 گز ہے تو اس سے صرف 25 گز کے 10% کے حساب سے پیسے لے رہے ہیں جو registration value ہے 2014 کی، اور جن لوگوں کے پاس زیادہ زمین ہے، اگر وہ سلم ایریے میں رہتے ہیں، وہاں پر بالکل اس کو بھرنے کے لئے تکلیف ہے تو ضرور اس کو discuss کیا جائے گا اور اس کے بعد ہی کوئی فیصلہ لیا جائے گا۔ اور جو اوقاف اور Endowments کی زمین ہے، اس کی پوری انکوائیری کرنے کے بعد ہی ہم کسی فیصلہ پر پہنچیں گے۔

MR.SPEAKER: Question No.716, Minister for Finance……

### ప్రభుత్వోద్యోగులకు పి.ఆర్.సి.

ప్రశ్న నెం.23 (716 )

సర్వశ్రీ సోమారపు సత్యనారాయణ (రామగుండం), వేముల వీరేశం (నక్రేకల్), బిగాల గణేష్ (నిజామాబాద్), రాథోడ్ బాపురావ్ (బోథ్), బి సంజీవరావ్ (వికారాబాద్), అల్ల వెంకటేశ్వర్ రెడ్డి (దేవరక ద్రసంగారెడ్డి), చింతా ప్రభాకర్ (సంగారెడ్డి), చల్లా ధర్మారెడ్డి (పర కాల్), అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పుర), మహ్మద్ మోజంఖాన్ (బహదూర్‌పుర), జాఫర్ హుస్సేన్ (నాంపల్లి), సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి (చార్మినార్), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల (మలక్‌పేట), కౌసర్ మొయినుద్దీన్(కార్వాన్)– గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వివిధ సంక్షేమ చర్యలను అమలు చేయాలని, తెలంగాణ ఇంక్రిమెంటు వంటి నగదు ప్రయోజనాలను కల్పించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) ప్రభుత్వం ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ప్రయోజనంతో కొత్త వేతన సవరణను ప్రకటించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటెల రాజేందర్) : అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) మూలవేతనంలో 63.344 శాతం కరువుభత్యానికి 43శాతం ఫిట్‌మెంట్ ప్రయోజనాన్ని కలుపుతూ 2.6.2014వ తేదీ నుండి నగదు ప్రయోజనంతో, 1.7.2013 నుండి 10వ వేతన సవరణ కమీషన్ సిఫార్సు చేసిన విధంగా సవరించిన వేతన స్కేళ్లను అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ సోమారపు సత్యనారాయణ: అధ్యక్షా, ప్రభుత్వోద్యోగులు గానీ, కార్పోరేషన్ ఉద్యోగులు గానీ, ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ సంస్థల ఉద్యోగులు తెలంగాణ సాధన కోసం చేసిన పోరాటంలో వారందరూ పాల్గొన్నారు. వారి సేవలు ఘననీయం. ఉద్యమ సమయంలో వారిని సస్పెండ్ చేస్తామన్నా, భయపెట్టినా వారు అకుంఠిత దీక్షతో తెలంగాణకోసం పోరాటం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు 25 రోజులు సమ్మె చేయడంతో ఒక్క బస్సు కూడా తిరగలేదు. ప్రయాణీకులు కూడా అందుకు పూర్తిగా సహకరించారు. సింగరేణి కాలరీస్ ఉద్యోగులు 40రోజులు సమ్మె చేస్తే బొగ్గు ఉత్పత్తి తగ్గిపోయి దక్షిణ భారతదేశంలో విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా లేక విద్యుదుత్పత్తి నిలిచిపోవడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రాజీ పడింది. అదే విధంగా ప్రభుత్వోద్యోగులు కూడా చాలా పోరాటం చేశారు. పెద్దలు చంద్రశేఖర్‌రావు గారు వారి త్యాగాలను గుర్తించారు. ఉద్యోగులకు ఆరోగ్యకార్డులు జారీచేశారు. శాసనసభ్యులకు కూడా వైద్య ఖర్చులలో ఒక పరిమితి ఉంది కానీ ఉద్యోగులకు ఎటువంటి పరిమితి లేకుండా ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు ఉచిత వైద్యం అందించడంకోసం ఆరోగ్య కార్డులు జారీచేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలోకి వచ్చినవెంటనే అంతకు ముందు హామీ ఇచ్చినట్లుగా తెలంగాణ ఇంక్రిమెంట్‌ను ప్రభుత్వోద్యోగులకు, కార్పోరేషన్ ఉద్యోగులకు, ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ సంస్థల ఉద్యోగులకు కూడా ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వడంతో వారు ఉద్యోగంలో కొనసాగినంతకాలం వారికి ఆ ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వోద్యోగులకు వేతన సవరణ కావాలంటే ఎన్నో పోరాటాలు, ధర్నాలు చేసినా నాన్చిన సందర్భాలున్నాయి కానీ

ఉద్యోగులకు పూర్తి సంతృప్తి ఎప్పుడూ వేతన సవరణలో కలగలేదు. ఇపుడు 43శాతం ఫిట్‌మెంట్ కల్పించడంతో నూరు శాతం ఉద్యోగులు తృప్తిగా ఉన్నారు. ప్రభుత్వోద్యోగులు తృప్తిగా ఉండబట్టే రోజుకు రెండు గంటలు అదనంగా పనిచేసిన రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళతామని, రాత్రింబవళ్లు పనిచేసి బంగారు తెలంగాణ సాధిస్తామని చెబుతున్నారు. చంద్రశేఖర్‌రావుగారి ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని నిరూపించుకున్నది. భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, తీసుకొన్న నిర్ణయాలు పేదప్రజలకు సక్రమంగా చేరాలంటే ప్రభుత్వోద్యోగులు కష్టించి పనిచేయాల్సిన అవసరముంది. ముఖ్యమంత్రిగారు ఉద్యోగులను పూర్తిగా మోటివేట్ చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులు ఆశించినదానికంటె ఈ ప్రభుత్వం ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తుంది. ప్రభుత్వోద్యోగులు బంగారు తెలంగాణ సాధించడంలో పూర్తి బాధ్యత వహిస్తామని చెప్పారు. వారు సమ్మె చేసిన కాలానికి జీతం చెల్లిస్తామని ఇంతకు ముందు చెప్పడం జరిగింది. కోర్టులో ఆ విషయం పెండింగ్‌లో ఉంది కాబట్టి దానిని కూడా పరిష్కరించినచో ఉద్యోగులు తృప్తి చెందుతారు. అమరులైన పోలీసులకు కానిస్టేబుల్ నుంచి ఎస్పై వరకు రూ.40 లక్షలు, సి.ఐ ఆ పైన రూ.45లక్షలు, ఐపిఎస్ అధికారులకు కోటి రూపాయలు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. ఉద్యోగులకు వేతన సవరణ తదితరాలకు రూ.6500 కోట్లు అదనపు భారం ప్రభుత్వం మీద పడుతున్నా కూడా ప్రభుత్వం భారంగా భావించకుండా బాధ్యతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. అందువలన ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వంలో బాగా పనిచేసి మంచి పేరు తీసుకురావాలి. సమ్మెకాలానికి జీతం చెల్లించేలా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.గణేశ్ గుప్తా: అధ్యక్షా, తెలంగాణ సాధనలో ఉద్యోగులందరి పాత్ర చాలా అమోఘం, అద్భుతం. వారు లేని ఉద్యమాన్ని ఊహించుకోలేం. అందుకు ప్రతిగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరవాత ఉద్యోగుల పాత్రను గుర్తించి వారికి ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వడం, టీఎన్జీవో నాయకులు శ్రీ దేవీప్రసాద్‌గారికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడం, శాసనసభ్యులుగా ఎన్నికైన టీజీవో నాయకులు శ్రీ శ్రీనివాస్ గౌడ్‌గారికి పార్లమెంటరీ సెక్రటరీగా, స్వామిగౌడ్‌గారిని ఎమ్మెల్సీని చేసి శాసనపరిషత్తు ఛైర్మన్‌గా, విఠల్ గారిని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో సభ్యులుగా నియమించారు. చరిత్రలో గతంలో ఎన్నడూ లేనంతగా ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం, తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడం, ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు జారీచేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఉద్యోగులు ఉద్యమంలో పాల్గొన్న తీరు చూసినందున ప్రత్యేక ఇంక్రిమెంట్ మంజూరుచేయడంతోబాటు, పీఆర్సీ వలన ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఖజానాపై రూ.6500 కోట్లు అదనపు భారం పడుతున్నా కూడా ఉద్యోగులకోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వోద్యోగులను కుటుంబసభ్యులుగా భావించబట్టే ఆ భారాన్ని లెక్కజేయడంలేదు. ఆరోగ్య కార్డులు జారీచేసినందున ప్రభుత్వోద్యోగులకు ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం అందుతున్నదా, లేదా అనేది చూడాల్సిన అవసరముంది. తెలంగాణ ప్రత్యేక ఇంక్రిమెంట్‌వలన ప్రతి సంవత్సరం ప్రభుత్వంపై రూ.200 కోట్ల భారం పడుతుంది. కాబట్టి ప్రభుత్వోద్యోగులకు జారీచేసిన ఆరోగ్య కార్డుల అమలు గురించి శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

**10.30 ఉ.** శ్రీ ఏ. వెంకటేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య స్నేహ పూర్వకవాతావరణం ఉండేలా ఉద్యోగులకు తెలంగాణ స్పెషల్ ఇంక్రిమెంటు, 43 శాతం ఫిట్‌మెంట్ , ఉద్యోగులతోబాటుగా పెన్షనర్లకు కూడా హెల్త్ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. తెలంగాణ ఉద్యమంలో, ' సకల జనుల సమ్మె 'లో 42 రోజుల పాటు నిజాయితిగా పాల్గొని పని చేసినందుకు, ముఖ్యమంత్రి గారు ఉద్యోగులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు క్రింది స్థాయిలో వందకు వంద శాతం అమలుపర్చాలని అధికారులందరిని కోరుతున్నాను. ఉద్యోగులందరు కేవలం ఉద్యోగం చేస్తున్నామన్న భావనతో కాకుండా తెలంగాణ ఉద్యమంలో, 'సకల జనుల సమ్మె' లో ఏ స్ఫూర్తి తో పాల్గొని తెలంగాణను సాధించారో, అదేవిధంగా ఇప్పుడు కూడా 'బంగారు తెలంగాణ' సాధనలో భాగస్వాములు కావలనే స్ఫూర్తి తో పనిచేస్తే వందకు వంద శాతం ఫలితాన్ని సాధించవచ్చు. ఉదాహరణగా 'మిషన్ కాకతీయ ' లో, ఆర్.డబ్ల్యు.ఎస్, పంచాయితి రాజ్‌లలో చాలా పని ఒత్తిడి ఉన్నప్పటికి కూడా వారు మంచిగా పని చేస్తున్నారు. 'బంగారు తెలంగాణ ' సాధించే దిశలో ఇంకా చాలా చేయాల్సిన అవసరమున్నది. ఈ విధంగానే ఉద్యోగులందరు కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఉద్యోగులందరి మేలు కొరకు ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నాను.

جناب محمد معظم خاں(Janab Mohd.Moazam Khan): اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے پوچھنا چاہ رہے ہوں---

Sir, I would like to ask a few questions:

What is the total number of employees in Telangana State? What is the total number of employees in the Corporations, Undertakings etc? What is the present sanctioned strength and how many are the vacant posts? What is the Budget estimated and allotted for salaries and also towards pensions in the State of Telangana? What is the increase in the salary of employees after 43% Fitment? Is it a fact that the File is still pending in the Finance Department? When will the Government Employees get the benefit of 43% Fitment and whether or not the G.O. was issued? If so, the details thereof. What happened to 10th PRC? When will it be implemented? P.K. Agarwal Commission submitted its Report. It is now for the Government to take a decision. After filling of all the vacant posts, what is the estimated Budget for salaries? When will the Government issue Notification for filling up the vacant posts?

Question ہی کر رہا ہوں صاحب! ایک ایک question کر کے پوچھ رہا ہوں، میں آپ کے ذریعہ منسٹر صاحب سے جتنے بھی سوالات کیا، اس کے پورے جوابات ہونا as per the Budget book for 2014-15, Budget Estimates 25,709.90 crores and 2015-16 is Rs.30,216.20 crores. آپ کے ذریعہ میں نے منسٹر صاحب سے یہ سوالات کئے ہیں، ان کا جواب چاہئے۔ شکریہ۔

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్‌: అధ్యక్షా, ఉద్యోగులు మొన్న జరిగిన తెలంగాణ ఉద్యమంలో చూపినటువంటి అంకిత భావం, రాష్ట్రాన్ని సాధించుకున్న దానిపై నేనం సందర్భంగా పి.ఆర్.సి కి సంబంధించిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 43శాతం ఫిట్‌మెంట్‌ను ఇస్తున్నట్లు ప్రకటన చేసింది. మన తెలంగాణ రాష్ట్రానికి మిగులు బడ్జెట్ ఉన్నప్పటికి కూడా ఈ ఫిట్‌మెంట్ గత పి.ఆర్.సి కన్నా కేవలం 4 శాతం మాత్రమే అధికంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి కూడా వారు 43 శాతం ఫిట్‌మెంట్‌ను పెంచడం జరిగింది. కావున, ఫిట్‌మెంట్‌ను ఇంకా పెంచే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో చూసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు టి.ఏ, డి.ఏ, హెచ్.ఆర్.ఏ విషయాల్లో చాలా తేడాలు ఉన్నాయని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వీటిని కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెంచాలని మనవి చేస్తున్నాను. పెన్షనర్లకు కూడా పి.ఆర్.సి, టి.ఏ, డి.ఏ, హెచ్.ఆర్.ఏ విషయంలో సుప్రీం కోర్టిచ్చిన గైడ్ లైన్స్, తీర్పు మన దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. కావున, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా పెన్షనర్లకు కూడా వీటిని పెంచాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్‌: అధ్యక్షా, పి.ఆర్.సి విషయంలో ప్రభుత్వం యొక్క నిర్ణయం చాలా గొప్పగా, అమోఘంగా ఉందని అనేక మంది సభ్యులు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. కానీ, బిజెపి పార్టీ శాసనసభ్యులు ప్రభాకర్ గారు మరొక అడుగు ముందుకు వేసి ఇంకా ఏమైనా పెంచే ఆస్కారముందా? అని అడిగారు. ఇతర గౌరవ గౌరవ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం ఎంత మంది ఉన్నారనే అంశాన్ని, ఇతర ప్రశ్నలను అడగడం జరిగింది. ప్రస్తుతం ఉద్యోగులు 9వ పి.ఆర్.సి 01.07.2008 కు సంబంధించిన జీతభత్యాలు తీసుకుంటున్నారు. 10వ పి.ఆర్.సి ప్రకారం పెంచినటువంటి జీతభత్యాలు మార్చి 2015 నుంచి అమలవుతాయి. ఏప్రిల్ 1వ తేది నుండి పెంచిన జీతాలను తీసుకోబోతున్నారు. 9వ పి.ఆర్.సి 39 శాతం రికమెండ్ చేయగా, 10వ పి.ఆర్.సి 29 శాతాన్ని మాత్రమే రికమెండ్ చేసినప్పటికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "మా గౌరవసభ్యులందరు కోరిన ప్రకారం, తెలంగాణ అభివృద్ధిలో, బంగారు తెలంగాణ నిర్మాణంలో మా ఉద్యోగుల పాత్ర లేకుంటే తెలంగాణ రాష్ట్రం సాధ్యం కానందున మాకు ఉద్యోగులకు ఉన్నటువంటి సంబంధం కేవలం ఉద్యోగులనే భావన కాకుండా, మంత్రులైన, ప్రజాప్రతినిధులైన, ప్రజలైన, ఉద్యోగులైన అందరిని కూడా తెలంగాణ కుటుంబ సభ్యులుగా భావించి" వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగులందరు కూడా తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత అవసరమయితే ప్రతి రోజు 2 గంటల పాటు అదనంగా పని చేసైనా బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషిస్తామని అనేక వేదికల మీద కమిటయ్యారు. దానికి అనుగుణంగానే ఈ రోజు కె.సి.ఆర్ గారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 43 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలనే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 3లక్షల మంది ఉద్యోగులకు లబ్ధి కలుగుతుంది. 2.4 లక్షల మంది పెన్షనర్లకు కూడా లాభం జరుగనుంది. దానితో బాటుగా అనేక కార్పోరేషన్లలో పని చేసే ఉద్యోగులకు కూడా లాభం జరగుతుంది. All employees of State Government, all employees of Local Bodies, employees working in regular posts in aided Institutions, work-charged employees who are on regular scale of pay and non teaching staff of the Universities - ఇలాంటి వారందరికి దీనిని అమలు చేయబోతున్నాము. దీని వల్ల ఎంతమేరకు లాభం జరుగుతుందనే

విషయం పూర్తి స్థాయిలో అందరికి తెలువకపోవచ్చు. గతంలో రూ.6,700 లోయెస్ట్ పే, బేసిక్ శాలరి ఉండగా అది ఇప్పుడు దాదాపు రూ.13,000 అవుతుందన్న విషయాన్ని మర్చి పోకూడదని మనవి చేస్తున్నాను. గతంలో ఒక ఉద్యోగికి జీతం గరిష్టంగా రూ.55వేలు ఉండగా 10వ పిఆర్‌సి అమలు తరువాత రూ.1,10,850 గా మారుతుంది. అనగా దాదాపు డబుల్ అవుతుంది. మినిమమ్ పే స్కేలు, మ్యాక్సిమమ్ స్కేలు కూడా డబుల్‌గా మారనుంది. గతంలో జి.హెచ్.ఎమ్.సి లో ఉన్నటువంటి హెచ్.ఆర్.ఏ సీలింగ్‌ను రూ.12,000 నుండి రూ.20,000వేలకు పెంచడం జరిగింది. గతంలో పెన్షన్ కనీసంగా రూ.3,350 గా ఉండగా దానిని తెలంగాణ ప్రభుత్వం రూ. 6,500 గా చేసింది. గతంలో స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్స్ 3 ఉండగా తెలంగాణ ప్రభుత్వం వాటిని 5 కు పెంచింది. గతంలో రూ. 8 లక్షలుగా ఉన్నటువంటి రిటైర్మెంట్ గ్రాట్యుటిని కూడా పెంచాలనే నిర్ణయం కూడా జరిగింది. గతంలో మెడికల్ నెలకు అలవెన్స్ రూ.200 గా ఉండగా దానిని రూ.350కు పెంచింది. గతంలో ఉద్యోగుల పిల్లలకు రూ.1,000గా ఉన్న ట్యూషన్ ఫీజు రియింబర్స్‌మెంట్‌ను ఇప్పుడు రూ.2,500 కు పెంచడం జరిగింది. సిటీ కంపెన్సేటరి అలవెన్స్‌ను కూడా డబుల్ చేసుకోవడం జరిగింది. డి.ఏ దాదాపు 63.344శాతం గా ఉంది. నాకు తెలిసి దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగులకు అన్ని విధాల ఈ విధంగా లబ్ధిని చేకూర్చలేదు. దీని మూలంగా రాష్ట్ర ఖజానాపై ప్రతి సంవత్సరం కూడా రూ.6,500–6,700 కోట్లు భారం పడే అవకాశం ఉన్నప్పటికి ఆ భారాన్ని కూడా లెక్క చేయకుండా......

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు చాలా విశదీకరించి చెప్పకుండా క్లుప్తంగా చెప్పండి.

శ్రీ ఈటల రాజేందర్: చాలా మంది పెంచిన జీతాలను ఎప్పటినుండి చెల్లిస్తారని, ఏ విధంగా చెల్లిస్తారని అడుగుతున్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు కూడా ప్రాస్పెక్టివ్‌లో అమలు చేసిన సందర్భం ఉంది. కానీ, రిట్రోస్పెక్టివ్‌లో అమలు చేసిన ఘనత కూడా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. 2 జూన్ 2014 నుండి 28 ఫిబ్రవరి 2015 వరకు పెంచిన జీతాలన్నింటిని కూడా బాండ్‌ల రూపంలో ఇవ్వబోతున్నాము. డబ్బులకు వడ్డీతో సహా కలిపి ఆ మొత్తం కూడా 5 సంవత్సరాల తరువాత అందుబాటులో వచ్చే విధంగా చేయబోతున్నాము. 2 జూన్ 2014న రాష్ట్రం వచ్చింది. కానీ, పిఆర్‌సి 01.07.2013 నుంచి కావాలని కోరగా ఆ అంశాన్ని లా డిపార్ట్‌మెంట్‌కు పంపించి న్యాయ సలహాలు తీసుకొన్న తరువాత ఇబ్బంది లేదనుకోని రిటైర్‌మెంట్ ఉద్యోగులకు కూడా ఆ పిరియడ్‌లో లబ్ధి చేకూరాలనే పి.ఆర్.సి. ని 1.07.2013 నుంచి అమలు చేయాలని, ఎన్నికలు జరుగుతున్నప్పటికి, ఎన్నికల నిబంధనలు అంగీకరించనప్పటికి కూడా పి.ఆర్.సి అమలు చేయాలనే సంకల్పంతో ఎన్నికల కమిషన్‌కు లేఖ వ్రాసి క్లియరెన్స్‌ను తీసుకొని ఆ పద్ధతిలో దానిని అమలుచేయనున్నాము.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు చాలా విశదీకరించి చెప్పకుండా క్లుప్తంగా చెప్పండి.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, బడ్జెట్ సమాధానం చెప్పే సందర్భంలో పూర్తి వివరాలు తెలియజేస్తాను. ఈ విషయంలో సభ యావత్తు కూడా ప్రభుత్వాన్ని అభినందిస్తారని ఆశిస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

*827-Q.- Sri Sunnam Rajaiah:- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether it is a fact that the tribal population is higher in the State;

(b) if so, the details thereof; and

(c) the action to be taken to enhance statutory reservation to the tribals in accordance with the increase of their population in the State?

Sri Azmeera Chandulal (Minister for Tribal Welfare):- (a) Yes Sir.

(b) The tribal population in the undivided State of Andhra Pradesh is 59.18 lakhs constituting 7% to total population as per 2011 census. The tribal population of Telangana State is 32.87 lakhs constituting 9.34% of the total population.

(c) Government have issued orders vide G.O.Ms.No. 5, Tribal Welfare (LTR) Department dated 03-03-2015, constituting Commission of Inquiry for Scheduled Tribes with a Chairperson and two other members to prepare a comprehensive report.

*746-Q.- Sri Koppula Eshwar:- Will the Minister for Housing and Law and Endowments be pleased to state:

(a) whether there is any proposal to develop Sri Laxminarsimha Swamy Temple, Dharmapuri of Karimnagar District;

(b) if so, the details of action plan thereon?

Sri A. Indrakaran Reddy (Minister for Housing and Law and Endowments):- (a) Yes Sir.

(b) Development works are being taken up in 'Dharmapuri Devasthanam'. As of now (30) works cost of Rs. 200 Lakhs, administrative and technical sanctions accorded in connection with Godavari Pushkarams.

*761-Q.- Sri Kalvakuntla Vidya Sagar Rao, Sarvasmt. Gongidi Sunitha, Konda Surekha, Bodiga Shobha, Ajmeera Rekha, Sarvasri Rasamai Balakishan, Banoth Shankar Nayak and Chinta Prabhakar:- Will the Minister for Finance and Civil Supplies and Consumer Affairs be pleased to state:

(a) whether there is any proposal to sanction new gas connections under Deepam Scheme to the Below Poverty Line families in the State;

(b) if so, the number of BPL families Identified so far to cover under Deepam Scheme; and

(c) the time by which the said gas connections will be distributed?

Sri Eatala Rajender (Minister for Finance, Civil Supplies and Consumer Affairs):- (a) Yes Sir.

(b) 6.25 lakh BPL families would be covered under the scheme in 2014-15.

(c) Orders have been issued to the district administration to select beneficiaires to identify eligible women for distribution of Deepam connections. Soon after selection of the beneficiaries the distribution process will commence.

*495-Q.- Sri Nallamothu Baskar Rao, Dr. G. Chinna Reddy, Smt. Aruna D.K., Sarvasri Bhatti Vikramarka Mallu, Patlolla Kista Reddy, Ajay Kumar Puvvada, Vemula Prashanth Reddy, Guvvala Balaraju, Smt. Gongidi Sunitha, Sarvasri Durgam Chinnaiah, Chinta Prabhyakar, Smt. Bodiga Shobha, Sarvasri Muthireddy Yadagiri Reddy, B. Sanjeeva Rao, Challa Dharma Reddy, Sunnam Rajaiah and N.V.S.S. Prabhakar:- Will the Minister for Irrigation be pleased tos tate:

(a) whether it is a fact that steps have been taken for restoration of Tanks under Kakatiya Mission scheme;

(b) if so, the district-wise details of tanks identified;

(c) the details of modalities there for; and the funds allocated for the said scheme and the progress of works thereon; and

(d) whether there is any proposals to involve Panchayat Raj, Forest, Rural Development, Agricultural, Animal Husbandry, Fisheries and other related Departments in this activity for all round development of villages self sufficient?

Sri Thanneeru Harish Rao (Minister for Irrigation):- (a) Yes, Sir.

(b) Statement showing the district-wise details of MI Tanks in Telangana State is pleased on the table of the House.

STATEMENT SHOWING THE DISTRICT WISE NO. OF MINOR IRRIGATION TANKS IN TELANGANA STATE

| Sl. No. | District | Total No. tanks | Targeted Tanks for this Year |
|---|---|---|---|
| 1. | Karimnagar | 5939 | 1188 |
| 2. | Adilabad | 3951 | 790 |
| 3. | Warangal | 5839 | 1173 |
| 4. | Khammam | 4517 | 903 |
| 5. | Nizamabad | 3251 | 651 |
| 6. | Medak | 7941 | 1947 |
| 7. | Ranga Reddy | 2851 | 570 |
| 8. | Mahbubnagar | 7480 | 1477 |
| 9. | Nalgonda | 4762 | 952 |
| | | **46531** | **9651** |

(c) The modalities of Mission Kakatiya Programme are placed on the table of the House. The budget provision for the year 2014-2015 is Rs. 2016 Crores. So far the Administrative Approvals are given for 4374 Nos. of works costing of Rs. 1484.88 Crores under Mission Kakatiya. Out of above 3105 Nos. tenders are called and 1324 Nos. are finalised. 801 Nos. agreements concluded as on 28-02-2015.

(d) Yes, Sir.

(C) Answer (c) of starred LAQ No. 495

MODALITIES FOR MISSION KAKAYIYA PROGRAMMDE

1. Componets involv3ed in restoration of Tanks

I. Site removal & Silt application

II. Restoration of Feeder Channel to the tank (Part of chain of tanks)

III. Re-sectioning of Irrigation Channel & Repairs to CM & CD works.

IV. Repairs to Bund, Weir & Sluices

V. Raising of FTL, wherever possible

2. It is proposed to take up the restoration of all tanks in a phased manner.

3. It is proposed to take up the desilting/Site application of tank and re-sectioning/Improvement of Feeder Channel works in the 1st instance in the tanks linked to TCBTMP & RRR Programmes.

4. Action plan (Mandal level)

I. The District Minister/local MLA/MLC/Public representatives will be involved to identify priority order for restoration of local tanks.

II. 1st Preference will be given to the tanks where farmers agree to transport the silt to the farm lands with their cost.

III. Preference will be given to tanks which have greater ayacut and have dependable flows.

IV. Tanks which have not been covered under any programme will be given priority.

V. The chain of tanks in Mandal will be identified in the 1st phase. Repairs/Re-sectioning of Feeder channel and silt removal in the tanks will be taken up as priority basis. Though it is chain of tank, estimate is confined to individual tank wise with its feeder Channel. The continuation of chain into the next mandal shall be identified at Division/Sub-division level.

VI. One Urban tank at Constituency Head Quarter may be taken up and developed as mini tank bund.

5. Farmers are to be motivated to utilize the maximum possible silt/fertile soil into their fields.

6. Public Representatives/farmers shall be motivated to participate in the programme and make the programme a grand success.

7. Motivate the students to participate in the programme.

8. The different caste communities who are the dependent on tank are to be encouraged in participation.

9. All the works will be executed on tender basis only.

10. Tenders to be called for Each tank separately.

*756.-Q.- Smt. Gongidi Sunitha Sarvasri Ramesh Chennamaneni, Vemula Veeresham, Koosukuntla Prabhakar Reddy and Pailla Shekar Reddy:- will the Minister for Housing & Law and Endowments be pleased to state:

(a) whether it is a fact that the Government is contemplating to develop the Temple of Lord Lakshmi Narsimha Swamy, Yadagiri Gutta on the lines of Tirumala Thirupathi;

(b) if so, whether any land is being acquired for the purpose; if so, the details thereof;

(c) whether any consultancy is appointed to conduct a survey and prepare a master plan for comprehensive development of the said temple; if so, details thereof; and

(d) the total budgetary allocation made for the said purpose?

756.-A.- Sri A. Indra Karan Reddy ( Minister for Housing & Law and Endowments): (a) Yes sir, the Government vide G.O.Ms.No. 47, MA & UD (M3) Department, dated : 27-02-2015 has constituted the Yadagirigutta Temple Development Authority under section (3) of A.P. Urban Areas (Development) Act, 1975 for the special development areas in and around the Yadagirigutta temple complex.

(b) Yes sir.

(c) Appointment is under process.

(d) Rs. 100 Crores.

*762.-Q.- Sarvasri Vemula Prashanth Reddy, Guvvala Balaraju, Malipeddi Sudheer Reddy, Chintala Kanaka Reddy, B. Sanjeeva Rao, Chinta Prabhakar and Gudem Maipal Reddy:- will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that there is a proposal to construct a new headquarters building for Hyderabad City Police with a modern Police Command Control Centre at Banjara Hills, Hyderabad;

(b) if so, the details thereof;

(c) whether any budgetary allocation is made in this regard; and

(d) the time by which it will be completed?

762-A.- Sri Naini Narasimha Reddy ( Minister for Home): (a) Yes Sir,

(b) Government have issued orders vide G.O.Ms.No. 65, Home (Legal) Department, dated: 27-12-2014 in which complete details have been given. A copy of the G.O. is annexed.

(c) Yes Sir. During the financial year 2014-15, Rs. 20 Crores is allocated.

(d) It is proposed to complete the project within (3) years.

GOVERNMENT OF TELANGANA

ABSTRACT

Home Department - Hyderabad City Police - Construction of Hyderabad City Police Commissionerate Headquarters - Constitution of High Powered Committee and Project Management Unit (PMU) cum Technical Committee - Orders - Issued.

HOME (LEGAL) DEPARTMENT

G.O.Ms.No. 65 Date: 27-12-2014

Read:-

From the Commissioner of Police, Hyderabad City Rc.No. L & O/D1/561/2014, Dt: 03-12-2014.

ORDER:-

In the reference read above, the Commissioner of Police, Hyderabad City has stated that the Government of Telangana has set out a vision to develop Hyderabad City into a Global City. In order to achieve the Government's vision, the Hyderabad City Police also needs to be upgraded simultaneously to deliver policing services at Global Standards. This will help attract Global Investments in Hyderabad City and the rest of the State of Telangana.

2. Keeping this objective in view, the Govenment of Telangana proposes to build a modern iconic structure in the existing Police land of (06) acres situated at Road No. 12, Banjara Hills for housing the Head Quarters of Hyderabad City Police Commissionerate.

3. The new building will fulfill the requirement to have a modern and State-of-art Integrated Command and Control Centre and it would be the hub for incident management system to coordinate as a System tool used for the Command, Control and Coordination of emergency Response of several kinds along with the requirements of daily policing operations of Hyderabad Mega City.

4. Availability of all multidimensional networks of technology in the new building like computers, video analytics connected with over a hundred thousand CCTV cameras from the streets of Greater Hyderabad City, giant video wall, wireless systems, traffic management nodes, process control sensors, network devices, video and audio conferencing center with State and National level Departments/Agencies, geographical information system (GIS), aerial surveys, integration with emergency response systems such as Dial 100, Fire, Ambulance, TETRA etc., crime hot spot analysis, Commando Teams, Quick Reaction Teams, City Disaster response unit, Crowd Control Teams, Helibase at roof top, nodes for quick interaction with other departments will make it the epicenter of all response mechanism of the Government through Police. These facilities can be of great utility to other sister organizations like Revenue, GHMC, Roads and buildings, Health, Transport etc., in times of crisis and emergencies. It will also reduce duplication of work as many of the above mentioned functions are currently being done at various places.

5. In order to built City Police commissionerate Headquarters at Hyderabad in a definite period, Government have proposed to constitute the High Powered Committee and Project Management Unit (PMU) cum Technical Committee for the project conceptualization and implementation in a mission mode.

6. Accordingly, Government hereby constitute the following High Powered Committee under the Chairmanship of Chief Secretary to Government and Project Management Unit (PMU) cum Technical Committee under the Chairmanship of Additional Commissioner of Police, Hyderabad City to implement the project of construction of new building to City Police Commissionerate Headquarters at Road No. 12, Banjara Hills. Hyderabad.

I. High Powered Committee

| | | |
|---|---|---|
| 1. Chief Secretary to Government | – | Chairperson |
| 2. Director General of Police, Telangana | – | Member |
| 3. Principal Secretary to Govt., Roads & Building | -- | Member |
| 4. Principal Secretary to Government Home | -- | Member |
| 5. Secretary to Government Finance | – | Member |
| 6. Managing Director, Hyderabad Metro Rail Ltd. | – | Member |
| 7. Commissioner of Police Cyberabad | – | Member |
| 8. Commissioner of Police Hyderabad City | – | Member Convenors |

Role:

* Take all the decisions for implementation of this Mega Project.

* Approve the plans, specifications and internal benchmark estimates before tenders are invited.

* Approve the technical-financial evaluation report recommended by the PMU-Cum-Technical Committee.

* Review the progress of the Project.

* Issue Policy directions and guidance for successful execution of the Project.

* Create a supporting environment for the success of the Project.

II. Project Management Unit (PMU)-cum-Technical Committee:

1. Additional Commissioner of Police, Hyderabad City - Chairperson and Nodal Officer.
2. A representative of Finance Department (to be appointed by Secretary, Finance Dept.) -- Member
3. Chief Engineer, Roads & Buildings Dept. -- Member
4. Chief Engineer, Hyderabad Metro Rail Limited -- Member
5. An independent Technical Expert (retired officer) (post selection) -- Member
6. Joint Commissioner of Police, Hyderabad City -- Member Convenor

The Commissioner of Police, Hyderabad shall appoint the Additional Commissioner of Police, Hyderabad City as Chairperson and Nodal officer and Joint Commissioner of Police, Hyderabad City as Member-Convenor on Project Management Unit (PMU)-cum-Technical Committee.

The Nodal Officer shall coordinate with the Project Consultants and the Project executing agencies and report to the High Powered Committee. He will be exclusively responsible for implementation for the project.

Role :

* Evaluate and recommend for appointment of Project Design and Management Consultant by the High Powered Committee.

* Evaluate and recommend for appointment of an independent Technical Expert (retired officer) by the High Powered Committee.

* Provide inputs and freeze-the functional planning, specifications and time lines for architectural planning, designing, tendering etc., vis-a-vis the schedule and deliverables.

* Review and recommend the above to the High Powered Committee.

* Review and recommend the technical-commercial evaluation report to the High Powered Committee.

* Recommend the release of part payments of the bills to the Contractor.

* Review the implementation work and provide necessary directions/guidance and course correction as needed.

* Review the overall plan and progress of the project; and formulate and recommend/approve necessary mid-course corrections.

7. The Directions General of Police, Telangana shall take necessary further action in the matter.

MR. SPEAKER: All the remaining questions are deemed to have been answered. Now Zero Hour.

10.45 ఉ.

## జీరో అవర్

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

جناب ممتاز احمد خاں (Sri Mumtaz Ahmed Khan): اسپیکر صاحب! میں آپ کے ذریعہ Municipal Administration منسٹر صاحب سے Property Tax کے تعلق سے بولنا چاہ رہا ہوں۔ آج property tax کے تعلق سے شہر میں جو harrassment کیا جارہا ہے پچھلے چھ چھ سات سات سال کے taxes پر arrears کا لگائے جارہے ہیں، جبکہ ان جائیدادوں پر assessment کا باقی ہے، اور جبکہ owners مسلسل GHMC کے چکر کاٹ رہے ہیں، پھر بھی ان کا assessment نہیں کیا جارہا ہے، بلکہ ان پر چھ چھ سات سات سال کے arrears کا کر ان پر ظلم کیا جارہا ہے۔ اس سے پہلے جگدیش مارکٹ کو سیل کر دیا گیا، وہاں پر کاروبار کرنے والے بے چارے middle class کے لوگ ہیں، ان کو سیل کر کے ان سے لاکھوں روپے property tax وصول کیا جارہا ہے۔ اسی طریقے سے شہر میں جہاں پر جائیداد کی value چار پانچ لاکھ روپے ہے، وہاں پر کرایہ تین ہزار روپے آرہا ہے، ان جائیدادوں کا ماہانہ جو tax assess کیا گیا ہے، وہ چار ہزار روپے ماہانہ ٹیکس لگا رہے ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے property tax کے مسئلہ میں یہ کہنا چاہ رہا ہوں کہ ہر حکومت penalty تو معاف کرتی آئی ہے، ہر سال penalty کو معاف کیا جاتا ہے، لیکن آج جو arrears وصول کئے جارہے ہیں، اس تعلق سے تمام ایم ایل ایز کی ایک میٹنگ بلا کر arrears کے تعلق سے بھی حکومت کو فیصلہ کرنا چاہئے اور arrears کو معاف کرنا چاہئے۔ غریبوں پر رات دن ظلم کیا جارہا ہے جبکہ 31st March آخری تاریخ ہونے کے باوجود بلدیہ کے عہدیداران کے دکانوں اور مکانوں کو سیل کر رہے ہیں۔ میں آپ سے بھی گزارش کرتا ہوں کہ آپ چیف منسٹر صاحب سے کیونکہ یہ portfolio چیف منسٹر صاحب کے پاس ہے، آپ تمام ایم ایل ایز کی ایک میٹنگ بلا کر اس property tax کے تعلق سے پوچھئے جبکہ current year کا tax payment کرنے کے باوجود ان پر پچھلے تین سال کے arrears ڈال کر آج یہ کہہ رہے ہیں کہ پچھلے تین سال کے arrears بھرئیے۔ میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ اگر اس طریقہ سے حکومت غریبوں پر ظلم کرے گی تو میں نہیں سمجھتا کہ یہ حکومت غریبوں کے ساتھ کچھ ہمدردی کر رہی ہے۔ تو حکومت اس مسئلہ پر concerned Minister کی تمام ایم ایل ایز کے ساتھ ایک میٹنگ فوراً بلا کر ان arrears کے تعلق سے سوچے۔

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): اسپیکر صاحب! ہمارے ایم ایل اے صاحب نے جو بتلایا اس کو نوٹ کر لیا گیا ہے۔

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్)ః అధ్యక్షా, జిహెచ్ఎమ్‌సికి సంబంధించినటువంటి ప్రోపర్టీ ట్యాక్స్ గురించి నేను మాట్లాడాలనుకుంటున్నాను ఇది చాలా తీవ్రమైన సమస్య. ఇది హైదరాబాదు శివారు ప్రాంతాలలోని ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్న సమస్య. గత ఐదు సంవత్సరాల నుంచి పెంచిన పన్నులకు సంబంధించిన జీవోను అప్పటి ప్రభుత్వం జిహెచ్ఎమ్‌సి వాళ్లు abeyance లో పెట్టారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని తెరమీదకు తీసుకువచ్చి ఇప్పుడు ఉన్న ఈ జిహెచ్ఎమ్‌సి అధికారులు పాత బకాయిలు కట్టాలని వేలాది రూపాయలను ఒక్కొక్క సాధారణ పౌరుడి మీద బలవంతంగా రుద్దుతున్నారు. పన్నులు వసూలు చేయడానికి అనేక రకాలుగా వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఒక వైపు విద్యాసంవత్సరం పరీక్షలు జరుగుతున్నాయి. ఛారిటబుల్ ట్రస్టుల ఆధారంగా నడుస్తున్న పాఠశాలలు, కళాశాలలు మొదలైన వాటిని విద్యా సంవత్సరం ముగింపు పరీక్షలు ఉన్నాయని కూడా చూడడం లేదు, ఆసుపత్రులను సైతం పన్నులు కట్టడం లేదని, వాటికి వాళ్లు తాళాలు వేస్తున్న దృశ్యం కూడా అనేక చోట్ల కనపడుతోంది. మన బంగారు తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత కొత్త జీవోను తీసుకువస్తే బాగుండేది, కానీ పాత జీవోలో రకరకాలుగా పెంచిన పన్నులకు సంబంధించిన జీవోను abeyance లో పెట్టిన దృశ్యాన్ని మరిచి పోయి ఇప్పుడు దానిని అమలులోకి తీసుకువచ్చి అందరినీ కూడా ఇబ్బంది పాలు చేస్తున్నారు. దానితో పాటు నా నియోజక వర్గంలో కమర్షియల్‌గా చిన్న మలిగీలున్నాయి. వాటిలో చేతి వృత్తులు చేసుకుంటున్నటువంటి చాకలి, వడ్రంగి, మంగలి, కుమ్మరి వాళ్లు చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుంటే లేదా ఇంట్లో చిన్నచిన్న వృత్తులు చేసుకుంటుంటే కరెంటు కనెక్షన్ కమర్షియల్‌గా అవుతుందని, కిరాయికి ఐదు రెట్లు పన్నులు విధిస్తే అసలు ఆ యొక్క మలిగీలను తీసేసే పరిస్థితులు వస్తున్నాయి. ఇది ఆషామాషీగా తీసుకునే విషయం కాదు. జంట నగరాలు, శివారు ప్రాంతాలు అందులో మాయొక్క నియోజక వర్గాలు అంతకు ముందు మున్సిపాలిటీలుగానూ, దానికంటే ముందు గ్రామ పంచాయితీలుగాను ఉండేవి. అవి జిహెచ్ఎమ్‌సి క్రిందకు వచ్చి ఐదు సంవత్సరాలే అయినప్పటికీ, పన్నుల విషయానికి వస్తే ఒకేసారి సుమారు ఐదు నుండి ఎనిమిది రెట్లు భారం పౌరుల మీద పడుతున్నది. కాబట్టి దీని మీద ప్రత్యేక దృష్టిని పెట్టాలి. Abeyance లో ఉన్న జీవోను abeyance లోనే పెట్టమని కోరుతున్నాను. కొత్తగా ఎమైనా పన్నులు విధించాలనుకుంటే ఏ రకంగా విధించాలనే దానిపైన శాస్త్రీయమైన సర్వే చేసి ఆ రకమైన పన్నులు విధించాలని కోరుతున్నాను. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో వేస్తున్న పన్నులు మా నియోజక వర్గంలో ఉన్న ఎర్ర గుంటలో, ఉప్పల్‌లో ఉన్న చిలకా నగర్‌లో, ఇంకో దగ్గర ఉన్న ఎన్.టి.ఆర్ నగర్‌లో కూడా వసూలు చేస్తున్నారు. ఒకవైపు అభివృద్ధికి సంబంధించిన విషయంలో జంట నగరాల వారు రోజు విడిచి రోజు మంచినీళ్లు తాగుతుంటే, మా దగ్గరలో ఉన్న ప్రజలు ఐదు రోజులకొకసారో, వారం రోజుల కొకసారో మంచినీళ్లు త్రాగుతున్నారు. దానితో బాటు రోడ్ల విషయంలో జంటనగరాలలో ఒక రకంగా ఉంటే మా దగ్గర మరొక రకంగా ఉంది...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : ఒక ప్రశ్న మాత్రమే అడగాలి.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి)ః అధ్యక్షా, సభ్యులు శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అడిగిన ప్రశ్న నోట్ చేసుకున్నాము, సమాధానం పంపిస్తాము.

శ్రీ టి. రామమోహన్ రెడ్డి (పరిగి)ః అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గంలో రంగాపూర్ అనే గ్రామం దగ్గర విద్యుత్ సబ్ స్టేషన్ నిమిత్తం గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పునాదిరాయి వేయడం జరిగింది. దానికి సంబంధించి భూసేకరణకు కలెక్టరు గారు ట్రాన్స్‌కో అధికారులకు డబ్బులు చెల్లించమని లెటరు వ్రాయడం జరిగింది. ఆ లెటరు వ్రాసిన తరువాత డబ్బులు చెల్లిస్తామని ట్రాన్స్‌కో సి.యం.డి గారు కూడా లెటరు ఇవ్వడం జరిగింది. కానీ అక్కడ ఉన్నటువంటి రైతులకు ఈరోజు వరకు ఎలాంటి కాంపెన్సేషన్ ఇవ్వలేదు. ఈ సబ్‌స్టేషన్ మూలంగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని పరిగి, వికారాబాద్, తాండూర్, చేవెళ్ల నియోజకవర్గాలకు కరెంటు ఇవ్వడం జరుగుతుంది. దీని నిర్మాణం చేపట్టకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కచ్చితంగా తొందరలోనే రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తొందరలోనే ప్రారంభించేవిధంగా ట్రాన్స్‌కో అధికారులకు ఆదేశం ఇవ్వాల్సిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను, సమాధానం పంపిస్తాము.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక)ః అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్స్ యొక్క దీర్ఘకాలిక సమస్యల గురించి నేను మాట్లాడుతాను. 2006 సంవత్సరం నుంచి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొంటూ, క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ, గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలకు పనులు కల్పిస్తూ, పేదరిక నిర్మూలనలో భాగస్వాములుగా పనిచేస్తూ కీలకపాత్ర పోషిస్తున్నారు. మన దేశంలో ఉపాధి హామీ పథకాన్ని అగ్రస్థానంలో

నిలబెట్టినటువంటి ఫీల్డ్ అసిస్టెంటు యొక్క పాత్ర మరువలేనటువంటిది. గత ఎన్నికల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్తగూడెం బహిరంగ సభలో కూడా ప్రకటించడం జరిగింది. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోని ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పడం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే క్రమబద్ధీకరించాలని, పనిదినాల పేరుతో ఫీల్డ్ అసిస్టెంట్ల యొక్క తొలగింపునకు అనుకూలంగా ఉన్న సర్క్యులర్ నెం.491 ని వెంటనే రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు అసిస్టెంట్ పంచాయితీ సెక్రటరీగా హోదా కల్పించాలని, అర్హత అనుభవం ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ ఇవ్వడానికి ఆలోచన చేయాలని, వారికి నెలకు వేతనం రూ. 5440 లు ఇస్తున్నారు, దీనిని పే స్కేలు గా గుర్తించి, కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.10,000 లకు పెంచాలని, ఫీల్డ్ అసిస్టెంటు కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య భద్రత కార్డులు కల్పించాలని, ఐఆర్ మరియు పిఆర్‌సి యొక్క సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ తెలంగాణా ఇంక్రిమెంటులు కూడా ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం కింద ఉన్న నియామకాలు చేపట్టాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉన్న దీర్ఘకాలిక సమస్యలపైన ప్రభుత్వం ఆలోచన చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తమద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను, సమాధానం పంపిస్తాము.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, నేను ప్రస్తావించవలసిన అంశానికి సంబంధించిన మంత్రులు లేరు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు వ్యవసాయం చేసుకునే సాగుదారుల మీద ఫారెస్టు నిర్బంధనలు ఆపాలి. ఎందుకంటే చెట్టుపుట్ట చదును చేసి వ్యవసాయం చేస్తున్న గిరిజనులను ఈరోజు ప్రొక్లెయిన్లతో ఫారెస్టు వాళ్లు వెళ్లి గ్రామాలలో దాడి కొనసాగిస్తున్నారు. నా నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలోని రాజుపేట అనే గ్రామంలో సుమారు 20-30 ఏళ్ల నుంచి గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తున్నారు. ఫారెస్టు వాళ్లు వెళ్లి పొక్లెయిన్లతో దానిని తొలగిస్తుంటే, అడ్డుపడ్డ గిరిజనుల మీద కేసు పెట్టారు. ఆ కేసులను వెంటనే వెనక్కు తీసుకోవాలి. ఖమ్మం జిల్లాలోని చంద్రుగొండ, మిగతా గ్రామాల్లోని, సాగుదారుల మీద, గిరిజనుల మీద, పేదల మీద తీవ్రమైన నిర్బంధం కొనసాగుతోంది, వెంటనే దానిని ఆపకపోతే తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందని మొన్న ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువచ్చాము. కాబట్టి వెంటనే పోడు వ్యవసాయం చేసుకునే సాగుదారులకు రక్షణ కల్పించాలి, ఫారెస్టు పోలీసులు వెనక్కు రావాలి. మేము పోడు వ్యవసాయం గురించి కొత్తగా చెప్పడం లేదు, అది సుమారు 20-30 ఏళ్లనుంచి కొనసాగుతుంది. భూమిలో సాగు చేసుకునే వారికి రక్షణ కల్పించి, పట్టాలను ఇవ్వమని అంటున్నాము. ఫారెస్టు వాళ్లు, ఈ భూములకు సంబంధించి కొత్త భాష్యం సృష్టిస్తున్నారు, అలా జరుగడానికి వీలు లేదు. ఇప్పటివరకు సాగుచేస్తున్న భూములన్నింటికి రక్షణను కల్పించడానికి ఫారెస్టు వాళ్లను వెనక్కు తీసుకువెళ్లాలి, పోలీసులు రాకుండా చూడాలి, వాళ్లపై పెట్టిన కేసులు ఎత్తేయాలి. పోడు వ్యవసాయం చేస్తున్న వారు ఓటు హక్కు కలిగి ఉన్న దృష్ట్యా, అందుబాటులో ఉన్న 10 లక్షల ఎకరాలను పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్కడా కూడా గిరిజనులను డిస్టర్బ్ చేసే అవకాశం లేదని చెప్పడం జరిగింది. ఏ అధికారికి అలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. మా ప్రభుత్వం అణగారిన వర్గాలకు న్యాయం చేయడమే ధ్యేయం అని చెప్పింది కాబట్టి వారు ప్రస్తావించిన అంశాన్ని గురించి తప్పకుండా పాజిటివ్‌గా మాట్లాడుతాం, చర్యలు చేపడుతాము.

శ్రీ రవీంద్రకుమార్ రమావత్(దేవరకొండ): అధ్యక్షా, ఇది మా నియోజకవర్గంలోని దేవరకొండకు సంబంధించిన సమస్య. గత పదిహేను రోజులుగా కృష్ణా త్రాగునీటికి సంబంధించి మా దేవరకొండ నగర పంచాయతీతో పాటు ఆ పరిసర గ్రామాలకు నీరు రాకపోవడం వల్ల ఈ వేసవి కాలంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. నాగార్జునసాగర్ నిర్మాణం చేసే సందర్భంలో, దేవరకొండ ప్రాంతమంతా మునకకు గురి అయ్యింది. అయినప్పటికీ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కోసం భూముల్ని, గ్రామాల్ని త్యాగం చేసిన నియోజక వర్గం మా దేవరకొండ. అదేవిధంగా నాగార్జునసాగర్ నుంచి దేవరకొండ మీదుగానే హైదరాబాదుకు రెండు ఫేజులలో కృష్ణా త్రాగునీటిని అందిస్తుంది. కనీసం అక్కడ రోడ్డు బాగుందని కూడా వదలకుండా అక్కడి రోడ్డు మధ్యలో తవ్వినప్పుడు, మా ప్రాంత ప్రజలు అనేకమంది ప్రమాదాలలో చనిపోయినా హైదరాబాదు నగరానికి త్రాగునీరు అవసరం కాబట్టి, ఎంతో ఓపికతో ఎదురు చూశాము. అలాంటి మా దేవరకొండ పట్టణానికి గానీ, చుట్టుప్రక్కల గ్రామాలకు గానీ కృష్ణా త్రాగునీరు వచ్చే ప్రాంతాలకు ఒక రిజర్వాయర్‌ను strengthen చేస్తున్నామని, ఆ ప్రాజెక్టులో ఉన్న నీళ్లన్నింటిని బయటకు పంపించారు. అక్కడ నుంచి రావలసిన నీళ్లు రాకపోగా, హైదరాబాదుకు సప్లైచేసే ఆ రెండు ఫేజులకు సంబంధించిన నీరు మా గ్రామాలకు కూడా రావాలి, అవి కూడా రావడం లేదు. అందువలన

పదిహేను రోజులనుంచి దేవరకొండ పట్టణం చుట్టుప్రక్కల గ్రామాలన్నీ కూడా కృష్ణా త్రాగునీటి సరఫరా ఆగిపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి సంబంధించి గౌరవ మంత్రిగారు, ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఎందుకంటే మా దగ్గర నుంచే త్రాగునీరు హైదరాబాదుకు వస్తుంది, కానీ మా నియోజకవర్గంలో నీరు త్రాగేందుకు అవకాశం లేకుండా పోతుంది. ఇలాంటి పరిస్థితులలో వేసవికాలంలో చాలా ఇబ్బందిగా ఉంది, మాకు ఆ నీరు తప్పితే వేరే మార్గం లేదు, మాకు బోర్లు కానీ, బావులు కానీ లేవు. త్రాగునీరంతా అడుగంటి పోయింది. కాబట్టి మా ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని, కృష్ణాత్రాగునీటిని వెంటనే పునరుద్ధరించి, మా ప్రాంతానికి త్రాగునీరు అందించే కార్యక్రమం గురించి ఆలోచన చేయాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి (గృహనిర్మాణ శాఖ మంత్రి): అధ్యక్షా, సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను, సంబంధిత డిపార్టుమెంటుకు పంపిస్తాము.

శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్): అధ్యక్షా, గత ప్రభుత్వంలో మినీ బ్యారేజి గురించి శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ మన ప్రభుత్వంలో నా నియోజకవర్గంలో మిని బారేజి కట్టాలని నా యొక్క కోరిక. ఎందుకంటే రైతులకి న్యాయం చేసినట్లవుతుంది. ఈరోజు ఉట్నూరు దగ్గర ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఏ ద్వారా క్లాస్-4 వాళ్లు 9 నెలల నుంచి జీతాలు రావడం లేదని, స్ట్రైక్ చేయడం జరుగుతుంది. దాని గురించి కూడా మంత్రిగారు ఆలోచించి, వాళ్లకు ఉన్న సమస్యను పరిష్కరించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాము.

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి: అధ్యక్షా, సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను, సంబంధిత డిపార్టుమెంటుకు పంపిస్తాము.

శ్రీ ఎన్. ఓదేలు (చెన్నూర్): అధ్యక్షా, సింగరేణి ఏరియా అంతా ఈరోజు అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. సింగరేణికి సంబంధించి పొరుగుసేవల సిబ్బంది, ఓబి కి సంబంధించిన డ్రైవర్లు, హెల్పర్స్, సివిల్‌కి సంబంధించిన కాంట్రాక్టు లేబరు గత 22 రోజులుగా సమ్మె చేయడం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైపవర్ కమిటీ వేతనాలివ్వాలనేది వారి సమ్మెకు ప్రధాన అంశం. ఈరోజు వెస్టర్న్ కోల్ ఫీల్డ్‌లో హైపవర్ కమిటీ వేతనాలివ్వడం జరుగుతుంది, అలాగే మన సింగరేణిలో కూడా హైపవర్ కమిటీ వేతనాలివ్వాలని కోరుతున్నారు. గతంలో కూడా మన ప్రైవేటు కార్మికులు, కాంట్రాక్టు లేబర్లు తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నారు. ఆరోజు మన ముఖ్యమంత్రిగారు ఔట్‌సోర్సింగ్‌వారిని, కాంట్రాక్టు వారిని పర్మినెంట్ చేస్తామని చెప్పారు.

**11.00 ఉ.** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం, మన ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాను. సింగరేణి కంపెనీలో వాలెంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న ఉద్యోగులు, మరణించిన కార్మికుల పిల్లలకు మెడికల్ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించినప్పటికీ ఇప్పుడు వారికి ఉద్యోగాలు ఇవ్వం, మళ్లీ మెడికల్ ఫిట్‌నెస్ పరీక్ష నిర్వహిస్తామంటున్నారు. ఇది చాలా దారుణం. సింగరేణి కంపెనీలో పనిచేసే కార్మికులు డబ్బులు కాకుండా జబ్బులు మూట కట్టుకొనిపోతున్నారు. ఇతరత్రా కార్మికులు డబ్బులు మూట కట్టుకొనిపోతున్నారు. వీళ్లు మాత్రం జబ్బులతో బయటపడుతున్నారు. యాజమాన్యం కొత్త చట్టాన్ని తీసుకురావడం జరిగింది. మళ్లీ ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదు. ఇప్పటికే చాలా మంది కార్మికులు చనిపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యాజమాన్యానికి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఏ. ఇంద్రకరణ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు సింగరేణి కార్మికుల అంశం ప్రస్తావించడం జరిగింది. తప్పకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్‌కి పంపించడం జరుగుతుంది.

## ప్రకటన

## కోత తీర్మానాల స్వీకరణ గురించి

Re: Receiving of Cut-Motions.

MADAM DEPUTY SPEAKER: I am to announce to the House that the Cut-Motions to the Demands for Grants for the Budget 2015-16 will be received upto 5.00 P.M on 14th March, 2015.

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. 2014-15కి సంబంధించి విద్యార్థుల scholarship మరియు fee reimbursement విషయం గూర్చి చర్చించుటపై డా.కె. లక్ష్మణ్ గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, కరవు మరియు రైతాంగ సమస్యలపై చర్చించుట గూర్చి శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. రాష్ట్రంలోని కాంట్రాక్ట్, టెంపరరీ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ గురించి శ్రీ ఆర్. రవీంద్రకుమార్, శ్రీ సున్నం రాజయ్యలు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, tea break for ten minutes.

(The House then adjourned at 11.03 AM)

11.30 ఉ. (స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉ. 11.30 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై - చర్చ

MR.SPEAKER: Please resume your seats. Now, General discussion on budget.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, 2వ సారి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా బడ్జెట్ మీద ప్రారంభపు చర్చలో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉన్నది. అదే సమయంలో ఈ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను మరియు బడ్జెట్‌లో చేస్తున్న అవకతవకల గురించి పదే పదే ప్రస్తావించవలసి రావడం నాకు బాధాకరంగా ఉన్నది. ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్షనాయకుడిగా నా బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తున్నానని ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా ప్రభుత్వం ఊహాలోకంలో విహరిస్తున్నట్లుగా, వాస్తవాలకు దరిదాపుల్లో లేదనే ఆధారాలతో, రుజువులతో అంచనాలు తయారు చేశారనే విషయాన్ని నొక్కి వక్కాణించి చెప్పడమే కాకుండా ఫిగర్స్‌తో చెప్పడం జరిగింది. ఆ తరువాత ఆఖరిగా నేను చెప్పిన విషయాలు వాస్తవాలా కాదా అనేది అధ్యయనం చేయమని చెప్పాను. వచ్చే బడ్జెట్‌లోనైనా వాస్తవాలను అంచనాలకు తగినట్లుగా ప్రిపేర్ చేయించి ఇవ్వాల్సిన అవసరమున్నదనే విషయాన్ని నేను చెబితే ప్రభుత్వం ప్రత్యక్షంగా విన్నది. అందుచేత కనీసం ఈసారైనా నేను చెప్పే విషయాలను సభాపతి గారి వైపు నుంచి చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వ పక్షానికి గుర్తు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మన ఆర్థిక మంత్రి గారు ఒక బ్రహ్మాండమైన ప్రావర్బ్‌ను ఉటంకించారు. The budget is not just a collection of numbers but an expression of values and aspirations. కళ్లల్లో తొణుకులాడుతున్న వారి కలలు, ఆశలు, ఆకాంక్షలను నిజం చేసేటటువంటి నిర్మాణాత్మకమైన బడ్జెట్ కానీ ఆచరణాత్మకమైన బడ్జెట్ కాదు. ఇది వాస్తవం కాదా అనేది నేను చెప్పేటటువంటి విధానాన్ని బట్టి మీరు ఆలోచించుకోవాలి. ఇది ప్రావర్బ్‌కు చాలా బాగుంది. నాకు యతిప్రాసలు ఎక్కువ రావు. బడ్జెట్ అంటే కేవలం అలంకారప్రాయంతో కూడి నినాదాలతో అలంకారప్రాయంగా ఉండేటటువంటి బడ్జెట్ కాకూడదు, ఒక స్పష్టమైనటువంటి విధానమైన బడ్జెట్ కావాలి. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా ఉద్యమ సమయంలో అప్పుడున్న పరిస్థితులలో ఆవేశంతో కొన్ని విషయాలను చెప్పవచ్చును. కానీ ఇప్పుడు ప్రాక్టికల్‌గా అనుభవంతో, అధ్యయనంతో, అవగాహనతో ముందుకు సాగవలసిన అవసరమున్నదన్నారు. అందువల్ల అప్పుడప్పుడు మాట్లాడుతుంటే అదే ఊపుతో మాట్లాడుతున్నట్లుగా నాకు అనిపిస్తున్నది. వాస్తవానికి ఈ బడ్జెట్ విశ్వసనీయతకు దగ్గర్లో లేదు. ఇది ఒక ఊహాలోకంలో విహరించినట్లుగా లేదా ఎప్పుడూ పడికట్టు పద్ధతి ప్రకారం పోతున్నట్లుగా కనిపిస్తున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అయిదు నెలల కాలం తరువాత ప్రవేశపెడుతున్న పూర్తిస్థాయి బడ్జెట్‌లో అయిదు నెలల కాలానికి ఎంత ఖర్చు పెట్టారనేది చెప్పవలసిన అవసరమున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా ఆరు నెలలకొకసారి అంచనాలను తయారు చేసుకొని పెట్టుకుంటుంది. కానీ ఈ ప్రభుత్వం మాత్రం అటువంటి ప్రయత్నం చేయలేదు కాబట్టి కనీసం వచ్చే బడ్జెట్‌లోనైనా చెప్పమని నేను గత సమావేశాలలోనే చెప్పాను. కానీ ఇప్పుడు బడ్జెట్‌లో అంచనాలు ఎలా వేశారు? కనీసం ఎంత ఖర్చు చేశారనేది కూడా చూపించలేకపోయారు.

11.45 ఉ. ఈ 8 మాసాల్లో ఎంత మొత్తం ఖర్చు చేశారనే విషయాన్ని రెప్లైలోనైనా చెప్పాలని కోరుతున్నాను. బడ్జెట్‌లో ఎవరైన పెడితే అద్భుతంగా చేశారని, నిర్మాణాత్మకంగా చేశారని అంటారు. సవరించిన బడ్జెట్‌లను గత 10-20 సంవత్సరాలుగా చూస్తూనే ఉన్నాము. బడ్జెట్ ఎస్టిమేట్స్, తరువాత రివైజ్డ్ ఎస్టిమేట్స్, యాక్చ్యువల్స్, ఆ తరువాత ఇప్పటి అంచనాలు. కొత్త రాష్ట్రం కావడం వల్ల ఆక్చువల్స్ రాలేదు. కానీ, రివైజ్డ్ బడ్జెట్ అయినా రావాల్సింది. 2014-15 బడ్జెట్‌లో ఏవైతే అంకెలు పెట్టారో వాటినే రివైజ్డ్ బడ్జెట్‌లో కూడా పెట్టారు. ఇది రివైజ్డ్‌బడ్జెట్ అని అనబడుతుందా? ఆ బడ్జెట్‌లో పెట్టినటువంటి అంకెలనే కనీసం ఒక్క అంకె కూడా ఏమాత్రం మార్చకుండా అదే విధంగా వాటినే పెట్టారు. సంవత్సరం మొత్తంలో రివైజ్డ్‌బడ్జెట్‌లో కనీసం అర్థరూపాయి కూడా అటుఇటు మారకుండా ఉంటుందా? బడ్జెట్ ఇలా ఉంటే అద్భుతమా? ఉదాహరణకు కొన్ని విషయాలను మీకు చెబుతాను. 80,009,32,88,000 రూపాయలు 2014-15 బడ్జెట్‌లో పెట్టి రివైజ్డ్‌బడ్జెట్‌లో కూడా అంతే మొత్తాన్ని పెడితే అది ఏవిధంగా రివైజ్డ్ బడ్జెట్ అవుతుంది? ఏమైనా రివైజ్ చేశారా? రివైజ్డ్ బడ్జెట్ అనకుండా కేవలం డ్యాష్ పెట్టి ఉంచినా బాగుండేది. ఒక వేళ యాక్చువల్స్ లేకున్నా రివైజ్డ్ బడ్జెట్‌లో నైనా కొంచం మార్పులుచేర్పులు చేసి పెట్టకుండా మక్కీకిముక్కీగా పెట్టడం జరిగింది.

శ్రీ ఈటల రాజేందర్‌: అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు చాలా అపారమైన అనుభవం కలిగిన వారు. బడ్జెట్‌ను సాధారణంగా ఈ మార్చి సమయంలో పెట్టాల్సినప్పటికీ, కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణాల వల్ల నవంబర్ మాసంలో పెట్టుకోవడం జరిగింది. సాధారణంగా జనవరి మాసంలో అన్ని డిపార్ట్‌మెంట్‌ల నుండి వివరాలను సేకరించి ఏ బడ్జెట్‌నైన రూపొందించుకోవడం జరుగుతుంది. నవంబర్ మాసంలో బడ్జెట్ ముగిసింది. మళ్లీ ఏవిధంగా దానిని జనవరి మాసంలోనే రివైజ్ చేసుకోగల్గుతాము. ఆ విధంగా చేసుకోవడానికి ఆస్కారమే ఉండదు. మీరడిగింది వచ్చే సంవత్సరానికి వీలువుతుంది. వచ్చే సంవత్సరానికి మాకు పర్‌ఫెక్ట్‌గా యాక్చువల్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్ కూడా వచ్చే ఆస్కారమున్నది. కావున, వచ్చే సంవత్సరం రివైజ్డ్, యాక్చ్యువల్స్, బడ్జెట్ ఎస్టిమేట్స్‌ను, అన్నింటిని కూడా పెట్టుకుంటాము. కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక 15 రోజులకే బడ్జెట్ ఎస్టిమేట్స్‌ను ఇచ్చారని, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను మాత్రం ఇవ్వలేదనడం మంచి పద్ధతిగా ఉండదు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీరు చెప్పేదేముంది ముందుగా నేనే ఆ విషయాన్ని చెప్పాను. మీకు సంవత్సరం కూడా కాలేనందున మీకు లెక్కలు లేనందున వచ్చే సంవత్సరం వస్తాయి. అందులో మాకు ఎటువంటి అభ్యంతరం కూడా లేదని చెప్పాను. నవంబర్‌లో బడ్జెట్‌ను పెట్టారు. మరల మీరు జనవరిలో బడ్జెట్‌ను పెడుతున్నప్పుడు సవరించుకోవాలని అనుకోని సందర్భంలో మీరు రివైజ్డ్ ఎస్టిమేట్స్ అని ఎందుకు పెట్టారు. Is it the part or not? రివైజ్డ్‌గా పెట్టకుండా ఖాళీగా వదిలివేస్తే బాగుండేది. ఆ విధంగా కూడా పెట్టవచ్చునే విషయాన్ని కూడా నేను చెప్పాను. బడ్జెట్ ఎస్టిమేట్ అని డ్యాష్ పెట్టి చూపిస్తే బాగుండేది. సవరించుకోవడానికి సాధ్యం కానందున ఆవిధంగా పెట్టడం జరిగిందనే విషయాన్ని చెబితే సరిపోయేది. రిప్లైలో పూర్తి సమాచారాన్ని ఇవ్వండి. మీరు చాలా ఉధృతంగా ఉద్యమరూపంలోనే ప్రభుత్వంలో ఉన్నట్లుగా, స్పష్టమైన విధానంతో కాకుండా నినాదంతో అలంకారప్రాయంగా బడ్జెట్‌ను వ్రాస్తూ, చెబుతూ ఇక్కడ కన్విన్స్ చేద్దామనే ధోరణి ఒక భాగం కాగా, ఈ సభ కొరకే కాకుండా మొత్తం యావత్ ప్రజల ఆకాంక్షలు నేరవేరాలి. మీరు ఉద్యమ పార్టీగా తెలంగాణ రావాలని ఏవిధంగా అయితే పోరాడారో, మేము ప్రభుత్వం లో ఉండి కూడా తెలంగాణ రాష్ట్రఏర్పాటు కోసం ఉద్యమ కారులుగా తయారయ్యాము. కాంగ్రెస్ పార్టీ, ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమానికి అగ్రభాగాన ఉండి, ఇతర పక్షాలను కూడా తోడుగా వచ్చి పట్టుబట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తేక పోయినట్లయితే మీరు చేసిన ధర్నాలు, రోడ్ షో లు, రాస్తారోకోలు ఏమాత్రం కూడా పనికిరాకపోయేవి, ఈ రాష్ట్రం కూడా ఏర్పడకపోయేది. ఈ రాష్ట్రాన్ని తేవడం కోసం కాంగ్రెస్ పార్టీ అగ్రభాగాన పనిచేసిందని మీ అందరికి కూడా తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ లేకపోయినట్లయితే ఈ రాష్ట్రాన్ని తెచ్చుకోవడం ఏవిధంగా సాధ్యమవుతుందనే విషయాన్ని మీరు ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవాలని కోరుతున్నాను. కేంద్రంలో, రాష్ట్రంలో కూడా మా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నది. మీ ఉద్యమాన్ని అణగదొక్కాలన్నా, కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ఏర్పాటును ఆమోదించకుండా ఉండాలన్నా కాంగ్రెస్ పార్టీయే ప్రధానం.

(ఈ దశలో కొంత మంది టిఆర్ఎస్ సభ్యులు మధ్యలో మాట్లాడే ప్రయత్నం చేశారు.)

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు ఏమైనా మాట్లాడాలనుకుంటే తరువాత మాట్లాడండి.

It is the congress party, which has cleared the A.P. Reorganization Act; other wise Telangana State would not have been created. అనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఇది వాస్తవం. దీనిని ఈ రోజు ప్రజలందరు గమనిస్తున్నారు మరియు అర్థం కూడా చేసుకున్నారు. ప్రత్యక్షంగా రెండు ఎమ్.పి సీట్లు కూడా లేని మీరు, వందలాది మంది సభ్యుల పార్లమెంట్‌లో పోరాడటాన్ని ప్రత్యక్షంగా చూసిన మీరు, రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్రలేదని చెప్పడానికి మీకు నోరు ఏవిధంగా వస్తున్నది.

(అంతరాయం)

ఈ రోజు ఇక్కడ కామెంట్ చేస్తున్న మీరంతా ఆ రోజు నా దగ్గర ఏమి మాట్లాడారో నాకు తెలుసు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి మీరు ఏవిధంగానైనా ముందు భాగాన ఉండాలని పదే పదే విజ్ఞప్తి చేసిన వారే నా ముందర ఉన్నారు. ఉద్యమ పార్టీగా మీరు పనిచేశారని చెబుతున్నాను. కానీ, కాంగ్రెస్‌పార్టీ లేకుండా తెలంగాణ రాలేదని చెప్పడమే నా మాటల సారాంశం . ఇది నిజమా? కాదా? అనే విషయాన్ని మీరు ఆత్మావలోకనం చేసుకోండి. ప్రజలు అర్థం చేసుకుంటారు. ఒక వేళ కాదంటే ఆ సంగతే వేరు. ఈ సందర్భంగా మా బాధ్యతను గుర్తు చేసుకోవడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఉద్యమ పార్టీగా మీరు ఎంతమేరకు కారణభూతులో, అంతే పాత్ర మావైపు కూడా ఉన్నదనే విషయాన్ని చెప్పడానికే మేము ఈ విధంగా చెబుతున్నాము. తరువాత అది అవునో? కాదో? అనే విషయాన్ని మీ మాటల్లో మీరు తెలియజేయండి.

(అంతరాయం)

మీరు కూడా ఏవిధంగా ఉంటారనే విషయం నాలుగు రోజుల తరువాత తెలుస్తుంది. మీరు ఏదైనా విషయాన్ని తెలియజేయాలను కుంటే తెలియజేయండి. అంతే కానీ, ఈ విధంగా మధ్యమధ్యలో కామెంట్స్ చేయడాన్ని ఆపేయండి. మాట్లాడే సమయంలో మీరు కామెంట్ చేయకూడదని మీకు గతంలో, మొన్న, నిన్న కూడా చెప్పడం జరిగింది. అయినప్పటికి కూడా మీరు ఆ విధంగా కామెంట్స్ చేసే ప్రయత్నం చేస్తే మీ కామెంట్స్‌ను వింటూ సభలో ఉండవల్సిన అవసరం మాకు లేదు. మీరు ఆవిధంగా కామెంట్స్ చేస్తే ప్రతిపక్ష పార్టీగా సభలో కూర్చోవాల్సిన అవసరం మాకు లేదు. మీ కామెంట్స్ వింటూ ప్రతి పక్షంగా సభలో కూడా ఉండం. బయటకు వెళ్లిపోయి 4 సంవత్సరాల తరువాత మేము మరల సభలో అటువైపు కూర్చొని మీసంగతి చూస్తాం. That you have to remember it.

(అంతరాయం )

అధ్యక్షా, ఇలాంటి ఉద్యమకారులను చాలా మందిని చూశాం. అస్సాంలో ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చిన మరునాడే ఏమి జరిగిందో మనందరం చూశాం. శ్రీలంక దేశం లోని తిరుగులేని నాయకుడు అని చెప్పుకునే రాజాపక్సే విషయంలో ప్రజలు తిరుగుబాటు జరిగినప్పుడు ఏమి జరిగిందో చూశాం. కాంగ్రెస్ పార్టీ ఇంత పనిచేసినప్పటికి ప్రజలిచ్చిన తీర్పు ఆధారంగా మేము ప్రతిపక్షం వైపుకు కూర్చున్నాం. అదే విధంగా మీరు కూడా చేయవలసి ఉంటుందనే విషయాన్ని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. మీరు ఆవిషయాన్ని గుర్తుంచుకోండి. ఈ రాష్ట్రంలో అనేక వర్గాల ప్రజలు తమ ఆశయాలను, ఆశలను, శాంతి భద్రతలతో కూడిన సామాజిక న్యాయ పరిపాలన, ఆర్థిక న్యాయంతో కూడుకున్నటువంటి పరిపాలనను మీరు అందిస్తారని ఆశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఎంత మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారో, అంత మేలు జరుగుతుందని వాళ్లని నమ్మించిన వాళ్లలో మేము కూడా ఉన్నాము. ఈ రోజున మేము ప్రభుత్వంలో లేకపోయినప్పటికి చేసే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి, సహాయ పడాలి. ఆ తరువాత సహకరిస్తూ తెలంగాణ ప్రజలు ఎందుకొరకు తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకున్నారో అది ఫలించే విధంగా మనందరం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ పక్షంగా ప్రజలకు మేలు చేయడానికి మీరు ఎంతమేరకు కృషిచేస్తారో అంతే మేరకు ప్రతిపక్ష పార్టీగా, అనేక దశాబ్దాలు పరిపాలించిన పార్టీగా కాంగ్రెస్ పార్టీపైన ప్రధాన భాధ్యత ఉన్నది. ఆ బాధ్యత మాకు లేకపోయినట్లయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మాత్రమే బాధ్యత వహించిందని, ప్రభుత్వంలోనప్పుడు ప్రజల బాధ్యతను నిర్వర్తించలేదనే అపవాదు కాంగ్రెస్ పార్టీకి వస్తుందనే, ఈ వేదికనుండి ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వడానికి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి అవసరమైన విధంగా సహాయం చేయడమనేది మా విధి. ఆ భాగంగానే నేను ప్రయత్నం చేస్తున్నాను. పరిపాలన చేసి ప్రజలకు మేలు చేయాలని మీకు ఉన్న విధంగానే మాకు కూడా ప్రజలు ఆశించిన విధంగా పని చేయాలనే బాధ్యత కూడా మాకు ఉంది. మరొకసారి ఈ రాష్ట్రంలో మత వైషమ్యాలు చెలరేగడానికి, విద్యార్థుల ఆందోళన మరొకసారి రగలడానికి వీలు లేదని, గిరిజన, హరిజన, దళితులకు, అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని, రైతుల ఆత్మహత్యలు ఇక ఉండవని, వ్యవసాయానికి సక్రమైన పరిస్థితి ఉంటుదనే విధంగా ఈ ప్రభుత్వం ద్వారా పరిపాలన అందించవలసిన అవసరం ఉంటుంది. దాని కొరకు మేము కూడా కృషి చేయవలసిన అవసరం ఉన్నది. మరల ఒక సారి రాష్ట్రంలో ఆందోళన పొడచూపినట్లయితే తిరిగి దానిని సరిచేయడం మీకు మరియు మాకు కూడా చాలా కష్టతరమైన పనిగా అవుతుంది. పోరాడి రాష్ట్రాన్ని తెచ్చుకున్న ప్రజలు బాధ పడకుండా ఉండటానికి నేను మీకు కొన్ని విషయాలను గుర్తు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రభుత్వ పక్షంలో కూర్చోగానే కొంత మంది సభ్యులకు ఇదొక సరదాగాలాగా కనిపిస్తుంది. ఆ విషయాన్ని మీరు గమనించవలసిన అవసరం ఉన్నది. మిత్రులారా నేను చెప్పే రెండు విషయాల ద్వారానే మీ బడ్జెట్ ఎలా ఉన్నదనే విషయం మీ అందరికి కూడా అర్థం అవుతుంది. మీరు గత ప్లాన్ బడ్జెట్‌లో రూ.48వేల కోట్ల రూపాయలు పెట్టుకుంటే మీకు 25 వేల కోట్ల రూపాయలు వస్తే చాలా ఎక్కువ అని చెప్పడం జరిగింది. 22 నుంచి 23 వేల కోట్ల రూపాయలు కూడా రావని చెప్పడం జరిగింది. చాలా స్థూలంగా చెప్పాలంటే భూముల మీద పెట్టినటువంటి 6,500 కోట్ల రూపాయలు రావని చెప్పడం జరిగింది. ఆ రోజు వ్రాసినటువంటి విషయాలే ఇంకా ఈ కాగితం మీద అలాగే ఉన్నాయి.

12.00 మ. ఆ రోజు చెప్పినట్లుగానే మళ్లీ ఒకసారి చెబుతున్నాను. ఇవన్నీ టూకీ లెక్కలు. దానికి ముందు మీకొక చిన్న విషయం చెప్పదలచుకున్నాను. అంతకుముందు మీరంతా "కాంగ్రెస్ పార్టీలో వృద్ధి రేటు లేదు, కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదు, కాంగ్రెస్ పార్టీ వల్లనే ఇబ్బంది వచ్చింది" అంటే ఎలా? అందుకే అన్నీ విషయాలను నేను గుర్తుచేస్తున్నాను. ఇప్పుడున్నటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు అభిమానించారు, నమ్మారు. మమ్మల్ని ప్రక్కకు పెట్టి మీకు అవకాశాన్ని ఇచ్చారు. మిమ్మల్ని ప్రజలు నమ్మినప్పుడు మీరు చేయవలసినటువంటి అవసరాన్ని, మేము ఒకవేళ విడిచిపెట్టినవి కానీ

చేస్తారని మీ మీద ఎంతో ఆశతో ఉన్నారు. ఆ ఆశ నేరవేర్చడం మీ బాధ్యత అని కూడా చెప్పాను. నిన్న ఆర్థిక మంత్రిగారు ఒక మాట చెపుతూ ఒక విషయాన్ని గుర్తు చేశారు. నేను అన్ని విషయాలు చెప్పను. ఒక విషయాన్ని మాత్రమే చెప్తాను.

2013-2014లో 2014-2015లో 5.3 శాతం వ్యవసాయంలో GSDP వృద్ధి రేటు ఉన్నది. ఆల్ ఇండియా యావరేజ్ కంటే ఎక్కువగా ఉన్నది. ఇది నిజమే మీరు ఇచ్చిన పేపరులోనే నేను చూసి చెబుతున్నాను. ఏమంటే 2004-2005 నుండి 2013-2014 వరకు మొత్తం 10 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో యావరేజ్ రేటు ఆల్ ఇండియా యావరేజ్ కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నది. ఆ తరువాత ఆ 9 ఏళ్ల యావరేజిలో 9.8 వృద్ధి రేటు ఉన్నది.

అందుచేత కాంగ్రెస్ పార్టీ హయాంలో తక్కువ ఏమి చేయలేదు. వివిధ పథకాలు అమలు చేయడం, వ్యవసాయానికి ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం మా అంచనా ప్రకారం 0.5, 0.6 ఉంటే 0.48కు దిగజారింది. దిగజారడం వాస్తవమే, ప్రొవిజనల్ ఎస్టిమేట్ నుంచి మళ్లీ ఎస్టిమేట్ వేసినప్పుడు 0.5, 0.6 ఉన్నది 0.48 అయ్యింది. మీది కూడా ప్రొవిజనల్ ఎస్టిమేట్ 5.3 మీది 0.6 క్రిందకు పోతే మాది 0.8 క్రిందకు పోయింది. 2014-2015లో 5.6 అంచనా మేము పెట్టాము. మా అంచనా రివైజ్డ్ ఎస్టిమేట్‌లో 0.8 తగ్గి 4.8 అయ్యింది. 4.8 దిగజారిన దానిని 2014-2015లో మా అంచనా 5.3కు వెళ్లిందని ఈ పరిపాలనలోచెప్పారు. మా అంచనా రివైజ్ చేస్తే 0.8 తగ్గింది. అయినా ఆల్ ఇండియా యావరేజ్‌కు ఎక్కువగా ఉన్నది. మీ అంచనా కూడా 5.3 ఉన్నది 0.8కి తగ్గితే 4.5 అవుతుంది మాకంటే తక్కువగానే ఉంటుంది. అందుచేత ఈ అంకెలు ముఖ్యం కాదు. ఇది కేవలం అర్థం కావడానికి మాత్రమే. అయినప్పటికి ఇది మీరు ఇచ్చిన పేపర్లలో ఉందని నేను చెప్పాను వేరే విధంగా ఏమి కాదు. అధ్యక్షా, ఈ బడ్జెట్ గురించి మీరందరూ కూడా చర్చించి ఉంటారు.

ఒక బడ్జెట్ నుంచి ఇంకొక బడ్జెట్‌కు మారుతున్నప్పుడు ప్రతి సంవత్సరం కొంత పెరుగుదల ఉంటుంది. అది 10శాతమా, 15శాతమా, 20 శాతమా అని గత మన అంచనాలు లేకపోతే మన అనుభవాలను బట్టి ఉంటుంది. అయినప్పటికి మన అంచనాలను, అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక శాఖ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొన్ని లెక్కలు వేయడం జరుగుతుంది. ఆ విధంగానే ఎకనామిక్స్ సర్వేలో గ్రోత్‌రేటు ఒకవేళ మన ఇన్‌ఫ్లేషన్‌రేటు 6 శాతం ఉంటుందని, ఎస్టిమేటెడ్ రేటు ఇంచుమించు 5 నుంచి 8 శాతానికి వెళ్లవచ్చని minimum 5, maximum 8 తీసుకున్నా ఇన్‌ఫ్లేషన్ రేటు 6 తీసుకున్నా 8+6 కలిపి 14 శాతం అవుతుంది. అంటే మీ బడ్జెట్ గత అంచనాల కంటే 14శాతం ఎక్కువగా అంచనా వేయడం జరిగింది. 14శాతం కాకుండా ఇంకా కాస్త 15, 16శాతం ఎక్కువగా పెట్టుకోండి. కానీ ఇవాళ గత సంవత్సరం ఉన్న బడ్జెట్ మాదిరిగా మీరు రూ.59వేల కోట్లకు వెళ్లిపోయారు. ఇంకొక విషయం టాక్స్ మరియు నాన్‌టాక్స్ రూ.59వేల కోట్లు వస్తుందని చెప్పి వెళ్లారు. మొత్తం రెవిన్యూ రిసీప్ట్స్ అన్ని కలిపి 94 వేల కోట్లు. అసలు ఎంత వచ్చిందనే సమాచారాన్ని మీరు ఇవ్వలేదు.

కానీ, మేము లెక్కకట్టిన ప్రకారం వివిధ సోర్స్ నుంచి మేము సమాచారం సేకరించి ఇది తప్పా, ఒప్పా అని చెప్పడానికి సరైన అంకెలు ఇవి కావు. డిపార్టుమెంట్ మీ దగ్గర ఉన్నది. మీరు నేను చెప్పినటువంటి దానిని అంచనా వేసుకొని వాస్తవం కాకుంటే కొంచెం పెంచుకోండి. వాస్తవమైతే అది తగ్గించి అసలైనది చూపించండి. కానీ మేము questionable కాదు ఎందుకంటే మీరు actual figure రీచ్ అయ్యారు. ఈ 8 నెలల కాలానికి మీకు టాక్స్ రెవెన్యూ సుమారు రూ. 30 వేల కోట్లు వచ్చి ఉంటుందని అంచనా. ఇది కేవలం 8 నెలల కాలానికి మాత్రమే. కానీ మీరు 10 నెలల కాలానికి బడ్జెట్ పెట్టారు ఇంకా రెండు నెలలు కాలేదు కదా. రెండు నెలలు లేరు కదా. మొత్తం నాలుగు నెలలు కలిపితే ఆ ట్రెండ్‌ని అలాగే కొనసాగిస్తే మీకు రూ.44 వేల కోట్ల ఆదాయం వస్తుంది, 59 వేల కోట్లు కాదు. ఇప్పుడు పెరిగిన దాని మీద 15 శాతం వేస్తే ఈ సంవత్సరానికి మీకు రూ.50 వేల కోట్ల కంటే ఎక్కువ రాదు. కానీ మీరు 34 శాతం పెంచుకొని రూ.59 వేల కోట్లు చూపించారు. ఇది సాధ్యమా? ఇది తగునా? ఆ తరువాత ఇంతకుముందే నాన్ టాక్స్ విషయంలో కూడా చెప్పాను. ఇప్పుడు నాన్‌టాక్స్‌లో ఏమి పెట్టారు? రూ.13500కోట్లు విలువ గల భూములను అమ్మకూడదు అని ఇంతకుముందు చెప్పారు. ఇప్పుడు అవి అమ్మి రెగ్యులరైజ్ చేస్తామని చెప్తున్నారు. టాక్స్, నాన్‌టాక్స్ ,గ్రాంట్ ఇన్ ఎయిడ్స్ ఈ మూడింటి గురించి మాట్లాడి ఈ బడ్జెట్ ప్రసంగాన్ని ముగిస్తాను.

నాన్‌టాక్స్ విషయంలో 8 నెలలకు వచ్చింది, నాలుగు నెలల ట్రెండ్‌ని కలుపుకుంటే సుమారుగా రూ.33 వందల కోట్లు వస్తుంది. దీంట్లో రూ.22 వేల కోట్లు పెట్టారు. మరి ఆ రూ.22 వేల కోట్లు ఏమంటే మీకు మాకు ఆ విషయం తెలుసు. అందులో మూడు వేల కోట్లలో interest కట్టాలి. ఇదే నేను అంటున్న రూ.13500కోట్లు. రూ.13500కోట్లు రూ.6,500 కోట్లు ఎట్లా కాదు అని చెప్పారో ఇవాళ కూడ అసలే రాదు అనకుండా రూ.3,500 కోట్లు అన్నా సాధిస్తే చాలా

గొప్ప. రూ. 10 వేల కోట్లు రావు. అంటే ఇప్పుడు వచ్చిందే రూ.120 కోట్లు మహా సాధిస్తే రెండు, మూడు వేలు సాధిస్తాము. కానీ అంత కంటే ఎక్కువగా సాధించము. అయినా కూడా రూ.3,500 కోట్లు మీ దగ్గరే పెట్టుకోండి. ఆ విధంగా రూ.22 వేల కోట్లలో ట్రెండ్ ప్రకారం రూ.3300 కోట్లు వచ్చింది. రూ.3,500 కోట్లు మీకు ఏలా వస్తుంది? ఇంకో రూ.500 కోట్లు ఎక్కువ వేసుకున్నా రూ.12 వేల కోట్లు నాన్‌టాక్స్‌లో రాదు. ట్యాక్స్‌లో నేను చెప్పిన ప్రకారం రూ.59వేల కోట్లలో రూ.8వేల కోట్లు పైన రాదు. ఈ రూ.12వేల కోట్లు కూడా రాదు. గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో రూ.12వేల కోట్లు పెట్టుకున్నారు. మీకు ఈ సంవత్సరం వచ్చింది రూ.6, రూ.7 వేల కోట్లు మాత్రమే కానీ కేంద్రప్రభుత్వం ఇంక నిధులు ఏమి మీప్రభుత్వానికి ఇవ్వనని చెబుతున్నది. ఇప్పుడు మీకు రూ.33 వేల కోట్లు నుంచి రూ.43 వేల కోట్లు పెంచినది చాలు. అందుకని వెనుకబడిన జిల్లాకు ఏమన్నా వస్తుందని ఒక ప్యాకేజిని పెట్టుకున్నారు. గత సంవత్సరం రాలేదు. ఈ సంవత్సరం కూడా రాదు. ఇవన్నీ కలిపితే అందులో కూడా రూ.4వేల కోట్లు రాదు. మొత్తం కలిపితే సుమారు 24వేల కోట్లు. ఇది రాదు అని అప్పుడే చెప్పాను ఇప్పుడు కూడా రూ.24వేల కోట్లు రాదు. ఇంకొకటి FRBM లో మీరు రాసుకున్నారు. అప్పుడు కూడా చెప్పాను మళ్లీ ఇప్పుడు కూడా సలహా ఇస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారంటే మనముందరము వెళ్లి ప్రయత్నం చేసి 3 శాతం కంటే ఎక్కువ నిధులు తీసుకొస్తామని చెప్పారు.

**12.15 ప.** ఇంకా విధివిధానాలు మాకు అందలేదని ఆర్థిక మంత్రి గారు అన్నారు. 14వ ఆర్థిక సంఘం రిపోర్ట్ మా దగ్గర ఉన్నది. మా దగ్గర రిపోర్ట్ ఉన్నప్పుడు మీకు తెలియకుండా ఉండదు. "The State will be eligible for flexibility of 0.25% over and above this for any given year for which the borrowing limits are to be fixed if their debt GSDP ratio is less than or equal to 25% in the preceding year or in a give year for which the borrowing limits are to be fixed if the interest payments are less than or equal to 10% of the revenue receipts of the preceding year." This was said by the Finance Commission. అన్ని ఫైనాన్స్ కమీషన్ చెప్పింది టుతి ంటిది. ఈ సిఫారసు ఆమోదించబడి ఇక్కడకు రావాలి. ఆ సిఫారసు ఆమోదింపబడినప్పటికీ, ఇంకా మన దాకా వచ్చి ఉండకపోవచ్చును. అయినప్పటికీ, మనకు అర్థం అయిపోయింది. 3.5% అప్పుకి మనం ఎలిజిబుల్ కాము. కానీ 3.49 % నేతి ం అప్పు తెచ్చుకుంటాను అని రాశారు. అప్పు తెచ్చుకోడానికి మీకు ఎలిజిబులిటీ ఉన్నది. 3.25 శాతం అప్పు తెచ్చుకోవచ్చు. సుమారు రూ.6000 కోట్లు ఇంట్రస్టులు కట్టాము అని చెప్పారు. మీకు రెవెన్యూ రూ.50,000 కోట్లే వస్తుంది. దానిపై 10% అంటే రూ.5000 కోట్లు అవుతుంది. కాబట్టి ఇంట్రెస్టు రూ.5000 కోట్లు దాటకూడదు. మనం రూ.6000 కోట్లు దాటిపోయాము. కాబట్టి 3.25 శాతం అప్పు వస్తుంది. ఇక ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లేది లేదు, అది వచ్చేది లేదు. అన్ని రాష్ట్రాలకు ఇదే. మీ ప్లాన్ బడ్జెట్ రూ.52,000 కోట్లు ఉన్నది. మాములుగా నాన్ ప్లాన్‌కి సంబంధించి, జరిగే ఖర్చులు జరుగుతూనే ఉంటాయి. కొంచెం ఎక్కువ, తక్కువ. మరి ఖర్చులు ఎక్కడ తగ్గించాలి. ఇరిగేషన్, వాటర్ గ్రిడ్, కాకతీయ మిషన్ లాంటి పథకాలకు ఈ రూ. 52,000 కోట్లలో ఖర్చు చేస్తామన్నారు. కానీ మిగతా ప్రైవేటే ప్లాన్ పథకాలు ఉన్నాయో, ఈ రూ. 52,000 కోట్లలో సుమారు నేను చెప్పిన వాటికి రూ. 22,000 కోట్లు అవుతుంది. రూ.30,000 కోట్ల రూపాయలకు ప్లాన్ లేదు. బడ్జెటుని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు మేరకు రూపొందించామని రాజేందర్ గారు చెప్పారు. వారి కళ్ళలో తొణికిసలాడుతున్న కలలను, ఆశలను ఆకాంక్షలను నిజం చేసే నిర్మాణాత్మకమైన బడ్జెట్టు అని ఇంగ్లీషులో చెప్పారు. Budget is not just a collection of numbers but an expression of our values and aspirations. ఇది అలంకార ప్రాయంగా ఉంది అని నేను అంటున్నాను. నిర్దిష్టమైన ప్రణాళిక లేదు, నిర్మాణాత్మకమైనది కాదు మమ్మల్ని గందరగోళంలో పెట్టారు అని చెపుతున్నాము. మీరు ఎట్లా యాక్సెప్ట్ చేస్తారు? గతంలో నేతి ం చెప్పింది కరెక్టా కాదా అనే విషయం ఈటెల రాజేందర్ గారు ఆయన రిప్లైలో చెపితే నేను సంతోషిస్తాను, సభ అంతా సంతోషిస్తుంది. మళ్ళీ రివైజ్ చేసుకోమని చెప్పడానికి నేను ఇదంతా చెపుతున్నాను. మళ్ళీ వాస్తవానికి దగ్గరలో రండి అని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను, లేకపోతే ఏమి చేయాలో ఆలోచించండి. ఏ పథకానికి ముందుకు పోవాలో, ఏ పథకానికి సంబంధించి వేగంగా ఉండాలో అన్నీ అంచనాలు వేసుకొని, అన్నీ మొదలు పెట్టి అందరినీ గందర గోళంలో పెట్టొద్దు అని చెప్పడానికి ఇదంతా చెబుతున్నాను. అధ్యక్షా, ఇది అంకెల విషయం. ఇక మూడవ విషయానికి వస్తున్నాను. ఇరిగేషన్ మంత్రిగారు ఉన్నారా ఇక్కడ? ఇరిగేషన్ మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, భవిష్యత్తులో ఇబ్బందుల పాలు కాకుండా ఉండాలి.

శ్రీ ఈటెల రాజేందర్ : ఈ రోజు వారు కౌన్సిల్ లో ఉన్నారు. నేను రాసుకుంటున్నాను. మీరు చెప్పింది అంతా నేను వారికి కమ్యూనికేట్ చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు (రోడ్లు మరియు భవనముల శాఖ మంత్రి): జానారెడ్డి గారూ ఇరిగేషన్ మంత్రిగారు వచ్చారు.

శ్రీ కె.జానారెడ్డి : వచ్చారా! ఇక్కడే ఉంటే అటు వెళ్లారని చెపుతారు ఏంటండి?

(సభలో నవ్వులు)

శ్రీ టి. హరీష్‌రావు : మీ మీద గౌరవం తప్ప మాకు ఇంకొకటి ఏమి లేదు సార్.

శ్రీ కె.జానారెడ్డి: వెరీ గుడ్, వెరీ గుడ్, నా మీద గౌరవం ఎంత ఉందో, మీ బాధ్యతని మీరు నిర్వర్తించి ప్రజల అభిమానం పొందే టట్లుగా మిమ్మల్ని తయారు చేయాలని నా ప్రయత్నం.

(సభలో నవ్వులు)

అంతే కాదు ప్రతిపక్ష పార్టీగా మా పాత్రను మేము నిర్వహించాలి. మూడవది కాంగ్రెసు పార్టీ పక్షాన మావంతు బాధ్యతను కూడా నిర్వర్తించాలని. నేను రెండు మూడు విషయాలు మాట్లాడతాను. ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ గురించి ఇంతకు ముందే మాట్లాడాను. ఇప్పుడు ఒకటిరెండు అంశాలను ప్రస్తావిసాను. మొన్న సిఎం గారు నోటు పంపించారు. ఆ నోటు గురించే మాట్లాడుతాను. ముందుగా ఇరిగేషన్ విషయంలో అధ్యక్షా, మీరే ఇచ్చినటువంటి దానిని బట్టి చూస్తే, మొదలు పెట్టినటువంటి ప్రాజెక్టులకు, సుమారు రూ.38 నుంచి 40 వేల కోట్లతో అయితేనే పూర్తి అవుతుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఏ గవర్నమెంటుకి అయినా కొన్ని ఇబ్బందులు ఉంటాయి. కానీ ఇందులో ప్రయారిటీస్‌ను ఫిక్స్ చేసు కొని వెంటనే ఏది ముందు చేయాలో అది ముందు చేయండి. మీకు అలకేట్ అయిన డబ్బును వెంటనే వినియోగంలోకి తెచ్చి రైతులకు ఉపయోగపడే విధంగా ఆ ప్రాజెక్టులను చేయాలి. 80 నుంచి 90 శాతం అయినటువంటి ప్రాజెక్టులను ముందు పూర్తి చేయాలి. నెట్టంపాడు, కల్వకుర్తి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. అలానే శ్రీశైలం ఎడమ కాలువ ఉంది. ఆల్‌రెడీ గత పది సంవత్సరాల నుంచీ నీళ్ళు వస్తున్నాయి. టన్నల్ గానీ మిగతా పనులు పూర్తి కావడానికి ఇంకా సుమారు 2500-2700 కోట్ల రూపాయలు కావాలి. వాటిని సత్వరమే పూర్తి చేయండి. రెండేళ్ళలో పూర్తి చేస్తే మూడు లక్షల ఎకరాలకు నిరంతరం నీరు అందుతుంది. ఇటువంటి విషయాలు బడ్జెటులో ఒక భాగం. కానీ మీ బడ్జెటులో ఎనిమిది వేల కోట్లే ఉన్నాయి. మిషన్ కాకతీయకు ఈ సంవత్సరం మీరు మూడున్నర, నాలుగు వేల కోట్ల రూపాయల కంటే ఎక్కువ పేమెంటు చేసినట్లుగా నాకు అనిపించలేదు. లేకపోతే మీరు చెప్పినపుడు నాకు అర్థం కాలేదేమో! మరి ఈ ప్రాజెక్టుని పూర్తి చేయడానికి ఎన్నాళ్ళు పడుతుంది? ఒక 20 నుంచి 30 సంవత్సరాలు పడుతుందా లేదా? ఇంకా ఎక్కువ సమయం పడుతుందా అనేటువంటి పరిస్థితి కనిపిస్తుంది. అందుకని ప్రాధాన్యతమైనటువంటి ప్రాజెక్టులను మీరు ఎంపిక చేసుకోండి. మీరే నిర్ణయించండి. 80 - 90 శాతం డబ్బు ఖర్చు అయినటువంటి ప్రాజెక్టులను ముందు పూర్తి చేయండి. ఈ సంవత్సరం ఎక్కువ భాగం వాటికి ఖర్చు చేయండి. ఆ తరువాతనే వేరేవి చేపట్టాలి. అంతే కానీ, అక్కడ కొంచెం అక్కడ కొంచెం మొదలు పెడితే ఇబ్బందులు వస్తాయి. ఉదాహరణకు పాలమూరు ఎత్తిపోతల పథకం అధ్యక్షా. మళ్ళీ మొదటకు వచ్చింది. దీనిలో ఇప్పటివరకు నిగూఢంగా అందరికీ తెలియనిది ఒక ప్రధానమైన అంశం చెపుతున్నాను. అడ్మినిస్ట్రేటర్లుగా మనం కూడా ఆలోచించాలి. ఇప్పుడూ గతంలో నేను ఒకటికి రెండుసార్లు ప్రశ్నించాను. మా ఇబ్బందుల వల్ల కాస్త ఆలస్యం అయింది. దేవాదుల, ప్రాణహితచేవెళ్ల వంటివి ఉన్నాయి. ఒక టిఎంసి ఆఫ్ వాటర్‌తో 15,000 ఎకరాలకు నీళ్ళు ఇవ్వాలని నిర్ణయించుకొని మీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు ఇప్పుడు తయారు చేసుకున్నారు. ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి.

**12.30 ఎ.** అంటే ప్రాణహిత-చేవెళ్ల కూడా ఒక టి.ఎం.సికి 15,000 ఎకరాలు అని లెక్క గట్టి 16 లక్షల ఎకరాలకు శాంక్షన్ ఇచ్చారు. 15,000 ఎకరాల చొప్పున అంటే మీరొక సారి ఆలోచించండి. ఏ ఉద్దేశంతో చేశారంటే డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పెడితే ఒక టి.ఎం.సికి ఆ విధంగా 15,000 ఎకరాలు పారుతుందనే ఉద్దేశంతో డి.పి.ఆర్. తయారుచేశారు. ఒక టి.ఎం.సి.కి 15,000 ఎకరాలు పారాలంటే డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంను ఉపయోగించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాలంటే ఎకరానికి సుమారు రూ.1,00,000/- ఖర్చు అవుతుంది. కానీ ఏ ప్రాజెక్టులో కూడా ఆ వ్యయాన్ని ఇంక్లూడ్ చేయలేదు. దేవాదులలో జరిగిన తప్పుకు పాలమూరు, రంగారెడ్డి అంటున్నాను. పది లక్షల ఎకరాలకు మీరు 70 టీఎంసీల నీటిని, పాలమూరు, రంగారెడ్డి పథకంలో అందిస్తామని అంటున్నారు. ఒక టీఎంసీకి పదిహేను వేల ఎకరాల చొప్పున 70టీఎంసీలకు పది లక్షల ఎకరాలు సాగులోకి రావాలి. ఆ విధంగా మీరు ఒక టీఎంసీకి పదిహేను వేల ఎకరాలు పెట్టారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, పెద్దలు జానారెడ్డిగారు చాలా ప్రధానమైన అంశాన్ని వారి ప్రసంగంలో లేవనెత్తారు. ఇటీవల గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఈ సభలో మాట్లాడుతూ ఒక విషయాన్ని ఈ సభలో ప్రత్యేకంగా చెప్పాను. వారు చెబుతున్నది వంద శాతం నిజమే, అందులో ఏమాత్రం అనుమానం లేదు. చాలా కఠోరసత్యాన్ని ఈ సభలోని సభ్యులందరూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గ్రహించాలని కోరుతున్నాను. జానారెడ్డిగారు మాట్లాడుతూ ఆ ప్రాజెక్టును మేమే ప్రారంభించామని, బిందు,

తుంపర్ల సేద్యం పెట్టామని చెప్పారు. వాస్తవంగా చెప్పాలంటే మనం సమైక్య రాష్ట్రంలో అంతర్భాగంగా ఉన్నప్పుడు జరిగిన అన్ని విషయాలు తెలిసే మాట్లాడుతున్నాను. నేను ఆషామాషీగా మాట్లాడడంలేదు. ఏ ప్రాజెక్టును తెలంగాణ కోసం ప్రారంభించామని చెప్పారో, నాగార్జునసాగర్ నుంచి ప్రారంభించి ప్రాణహిత-చేవెళ్లవరకు సమైక్యరాష్ట్రంలో పాలకులు చేసిన క్రూర పరిహాసమే తప్ప చిత్తశుద్ధితో తెలంగాణ ప్రాంతంలో నీరందించాలనే ప్రయత్నం చాలా తక్కువ జరిగింది.

గతంలో స్వర్గీయ చెన్నారెడ్డిగారికి కొద్ది సమయం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం వస్తే అప్పుడు ీఫ్ ఇంజనీర్‌గా ఉన్న కోటిరెడ్డిగారు తెలంగాణకు చెందినవారు కాబట్టి వారిద్దరూ కలిసి పుణ్యం కట్టుకొని మూలన ఉన్న ఎస్సారెస్పీని ప్రారంభించడంతో తెలంగాణలో నాలుగైదు లక్షల ఎకరాలకు గ్రావిటీద్వారా నీటిసౌకర్యం కలిగింది. మిగిలిన అన్ని ప్రాజెక్టుల గురించి నాకన్నా జానారెడ్డిగారికి ఎక్కువ తెలుసు. వారి జిల్లాలో కూడా క్రూర పరిహాసమే. ఎస్ఎల్‌బీసీ గతి ఏమైనదో తెలుసు. వారు, మేం గత సమావేశంలో కూడా కలసి కూర్చొని మాట్లాడుకున్నాం. ఆ తరవాత పాలమూరు ఎత్తిపోతల పథకం, ప్రాణహిత-చేవెళ్ల పథకం కావచ్చు వాటిని గత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు శంకుస్థాపన చేశారు. వాటిని మేం ప్రారంభించలేదు. నిధులు కేటాయించకుండానే శంకుస్థాపనలు చేశారు. శాసనసభ సమావేశాలు ముగిసిన వెంటనే అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులందరూ కూర్చొని ప్రజెంటేషన్ చూసి వాస్తవాలు విశ్లేషించి తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టుల రీఇంజనీరింగ్ జరగాలి. 70, 80శాతం పనులు జరిగినవాటిని ముందుగా పూర్తిచేయాలని వారు చెప్పడం నూరు శాతం సరైనది. రైతు శ్రేయోభిలాషి కావడంతోబాటు వారికి అనుభవం ఉన్నది కాబట్టి వారు చెబుతున్నది సరైనది. ఆ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయాలి, చేస్తుంది. ఇప్పటికే ఎక్కువ నిధులు వెచ్చింది కొద్ది నిధులతో పనులు పూర్తయ్యేవాటిని గురించి వాటికి అవసరమైన నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలి, చేస్తాం.

దుమ్ముగూడె-నాగార్జునసాగర్ టేల్‌పాండ్ ప్రాజెక్టు వలన తెలంగాణకు ఏ విధంగా ప్రయోజనం కలుగుతుంది? ఆ ప్రాజెక్టు వలన మన భూమి, మన అడవి, చివరకు మన నీరు పోతుంది కానీ ఒక్క చుక్క నీరు కూడా తెలంగాణకు రాదు. గ్రావిటీ ద్వారా నీరు వచ్చే ఏకైక నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఖమ్మం జిల్లా రైతుల పట్ల క్రూర పరిహాసం చేసే విధంగా ఆ కాలువలో దుమ్ముగూడెం నీరు పోస్తూవారు నీరు తీసుకోవాలని చూస్తున్నారు. దానికి ఇక్కడున్న ఎవరమూ బాధ్యులము కాదు. వాటి గురించి పూర్తిగా అధ్యయనం చేయడానికి మాకు కూడా చాలా సమయం పట్టింది. ప్రాణహిత-చేవెళ్ల పథకం గురించి గతంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒప్పందంలో సంతకాలు చేశారు కానీ ఆ ఒప్పందంలో పూర్తి వివరాలు లేవు. ఉభయ రాష్ట్రాల ఇంజనీర్లు కలిసి అధ్యయనం చేసి నిర్ణయించిన విధంగా ఒప్పందాలు ఉండాలి. ఆ కమిటీలో మన ఇంజనీర్లు 152 అంటే ఇంకా ఎక్కువ ఉన్నాయని వాదన్నారు. అక్కడ నీరు వచ్చే పరిస్థితి లేదు. అసలు ప్రాజెక్టు రూపకల్పనలోనే చాలా తప్పులున్నాయి. తుమ్మిడి నుంచి ప్రాణహిత నీరు గ్రావిటీ ద్వారా 116 కి.మీ. ప్రవహించి ఎల్లంపల్లికి వస్తాయి. అందుకు ఇంజనీర్ల అంచనా రూ.18,800కోట్లు ఖర్చు అవుతుంది. దానికి ప్రత్యామ్నాయంగా రూ.పదివేలు, పదకొండువేల కోట్లతో వచ్చే అవకాశముంది. ఎటువంటి ఎత్తిపోతల పథకాలు లేకుండా దానంతట అదే ప్రాణహిత నీరు గోదావరిలోకి వస్తుంది. అక్కడ నుంచి ఎల్లంపల్లి 70 కి.మీ. మాత్రమే ఉంది. వాస్తవాలను విస్మరించి వారు చెప్పిందే వేదం కాబట్టి అప్పుడు ఆ విధంగా పథకం రూపొందించారు.

జానారెడ్డిగారు పెద్దలు, అనుభవమున్నవారు, రాష్ట్రశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని చెబుతున్నారు. మీరు చెప్పిన సలహా మాకు శిరోధార్యం, తప్పకుండా పాటిస్తాం. శాసనసభ్యులందరికీ నేను చెప్పేదేమంటే ఎటువంటి భేషజాలకు పోకుండా ప్రస్తుత తరంలోని ప్రజలకు ముఖ్యంగా మనం వెచ్చించే ప్రతి పైసా కూడా మన రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడాలి. కొద్ది నిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులను మనం సత్వరమే పూర్తి చేసుకోవాలి. ముఖ్యమైన అంశాలలో శాసనసభ్యులందరితో, అన్ని పార్టీలతో చర్చించి కృష్ణా, గోదావరి ప్రాజెక్టులవలన మనకు కలిగే ప్రయోజనమేమిటో మాట్లాడుకొని చేద్దాం. అందుకే మేం బడ్జెట్‌లో ఫలానా ప్రాజెక్టుకు ఇంత మొత్తం అని కేటాయించలేదు. నీటిపారుదల రంగానికి రూ.8000వేల కోట్లు, మిషన్ కాకతీయకు రూ.2000కోట్లు కేటాయించాం. మిషన్ కాకతీయ చాలా క్లియర్‌గా ఉంది. కొత్తవి నిర్మించడం కాకుండా ఉన్న చెరువుల పునరుద్ధరణే మిషన్ కాకతీయ.

భారీ నీటిపారుదల రంగానికి వస్తే నక్కలగండి, పాలమూరు ఎత్తిపోతల పథకం, ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగంగా ఉన్న తడకపల్లి, పాములపర్తిలాంటి ప్రాజెక్టులన్నీ చేరి ఉంటాయి. పాత ప్రాజెక్టులైన నెట్టెంపాడు, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులు కొద్ది మొత్తంతో అనగా కొన్ని వందల కోట్ల రూపాయలతో పూర్తి కావచ్చు. వాటివలన వెంటనే ప్రయోజనం కలుగుతుంది. వాటి ప్రాధాన్యతను గుర్తించి ముందుకు వెళదాం. మిమ్మల్ని కాదని మేం ఎక్కడికీ పోం, ఏ పనీ చేయం. బడ్జెట్ అనేది స్టాట్యూటరీ కాబట్టి పెట్టాం. మీరు చెప్పే

సలహాలు నూరుశాతం పాటిస్తాం. శాసనసభ సమావేశాలు పూర్తయిన తరవాత అందరం కలసి కూర్చుని చర్చించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుందామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పరస్పర అవగాహనతో సమస్యను పరిష్కరించడమే కాకుండా ప్రజల క్షేమం కోసం కోరి చేయడం మంచిది, సంతోషం. అందుకు మా నుంచి ఎల్లప్పుడూ సహకారం ఉంటుంది. నేను గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పటికీ దుమ్ముగూడెం టేల్‌పాండ్ పథకం వలన ప్రయోజనం లేదని, దానిని విరమించుకోవాలని నేను అప్పటి ముఖ్యమంత్రులు శ్రీ రోశయ్యగారికి, శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డిగార్లకు లేఖలు రాశాను. అంతకు ముందు రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారితో కూడా చర్చించాను. మీ ప్రభుత్వంలో నీటిపారుదలరంగ సలహాదారుగా ఉన్న విద్యాసాగర్‌రావుగారు అందుకు ప్రత్యక్షసాక్షులు. నేను డిక్టేట్ చేస్తుండగా వారు ఆ లేఖను టైప్ చేశారు. వారి నుంచి కూడా మీరు తెలుసుకోవచ్చు.

బిందు, తుంపర్ల సేద్యం గురించి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారికి నేను బహిరంగ లేఖ రాశాను. మీతోబాటు రాష్ట్ర ప్రజలందరూ పత్రికల్లో కూడా ఆ వార్త చూశారు. బిందు, తుంపర్ల సేద్యం ఇండివిడ్యువల్‌గా ఉపయోగపడుతుంది కానీ ప్రాజెక్టులో దానిని అనుసరించాలంటే సాధ్యం కాదు. బిందు, తుంపర్ల సేద్యం ఇజ్రాయిల్‌లో సాధ్యమైంది కానీ ఇక్కడ చేయడానికి వీలు కాదు. అందుకు చాలా డబ్బు ఖర్చు అవుతుంది. బిందు, తుంపర్ల సేద్యాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేయమన్నాను. రాజశేఖరరెడ్డిగారు శ్రీశైలం ఎడమకాల్వ కింద పూర్తిగా బిందు, తుంపర్ల సేద్యం పెడతానన్నారు. కానీ అది సాధ్యం కాదని చెప్పి ఆ ఉత్తర్వును నిలిపివేసి మరలా కాలువలద్వారా నీటిసౌకర్యం అందించేలా మార్పు చేశాం. పది వేల ఎకరాలలో పైలట్ ప్రాజెక్టుగా పెడితే ఇప్పటివరకు విజయవంతం కాలేదు. బిందు, తుంపర్ల సేద్యంలో ఒక టీఎంసీ నీటితో 15,000ఎకరాలకు నీరు అందించవచ్చు అంటున్నారు. కానీ ఇరిగేషన్‌లో పదివేల ఎకరాలకు నీరు అందించడమే కూకష్టం. తుంపర్ల సేద్యం పెట్టడానికి డి.పి.ఆర్.లో లేదు. స్ప్రింకర్లు పెట్టడానికి మరో పథకం లేదు. తుంపర్ల సేద్యం పెట్టినచో మొదటివాడికి నీరు వస్తుంది కానీ చివరి రైతుకు నీరు రాదు. 16లక్షల ఎకరాలకు నిర్దేశించినది ఎనిమిది లక్షలకు, ఎనిమిది లక్షలకు నిర్దేశించినది మూడు లక్షలకు కూడా రాదు. తద్వారా ప్రాజెక్టులన్నీ గందరగోళంగా తయారయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విషయంలో పూర్తిగా సమీక్షించి ఇప్పటికైనా ముగింపు పలకాల్సిన అవసరముంది కాబట్టి ప్రతిపక్షం కూడా సహకరిస్తుందని తెలియజేస్తున్నాను. లేకపోతే ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా ఆశించిన ప్రయోజనం నెరవేరకుండా, రైతులకు నీరు అందకుండా ఎగువ ప్రాంత రైతులతో నీటికోసం కాల్వల చివరి భూముల ప్రజలు కొట్లాడుకొంటూ ఇబ్బందులు కలిగి చివరికి కాల్వలో చెట్లు మొలిచే ప్రమాదం ఉంది. ఒక టీఎంసీకి పదిహేను వేల ఎకరాలు అంటే అందులో సగానికి మాత్రం నీరు అందుతుంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకొని ఒక టీఎంసీకి 15,000ఎకరాలకు నీటిసౌకర్యం అందించవచ్చనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పాలమూరు-రంగారెడ్డి పథకంలో కూడా 70 టీఎంసీలతో ఒకొక్క టీఎంసీకి 15,000ఎకరాల చొప్పున 10లక్షల ఎకరాలకు నీరందిస్తామని చెబుతున్నారు. కానీ ఆ నీరు ఆరేడు లక్షల ఎకరాలకు మాత్రమే సరిపోతుంది. డ్రిప్ ఇరిగేషన్ కింద ఒక టీఎంసీకి ఎన్ని ఎకరాలకు నిర్దేశిస్తారు, ఎలా సాధ్యమవుతుందో చూడాలి. లేకపోతే చాలా ఇబ్బంది అవుతుంది కాబట్టి ఆలోచించాల్సిన అవసరముంది. పాత ప్రాజెక్టులకే ఇబ్బంది ఉంది కాబట్టి కొత్త ప్రాజెక్టులలో తగు జాగ్రత్తలు తీసుకోమని నేను పదేపదే చెబుతున్నాను. అందుకని ప్రాణహిత-చేవెళ్ల పథకంలో కూడా దశలవారీగా ఎంత విస్తీర్ణానికి నీరివ్వగలుగుతారో అంతవరకే ఇచ్చుకుంటూ సాధ్యాసాధ్యాలను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాలి కానీ వెనుకభాగాన కాలువలు తవ్వుకొని ముందుభాగాన ప్రాజెక్టు నిర్మాణానికి ఆలోచిస్తుంటే చాలా డబ్బు దుర్వినియోగం కావడమే కాకుండా పొలాలకు నీరు రాదు. ఒకటి రెండు సంవత్సరాలలో ఎంత విస్తీర్ణానికి నీరివ్వగలుగుతామో చూసి అంతవరకే నీరిచ్చుకుంటూ వెళ్లాలి. ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా ఆలోచించాలి.

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు ఎత్తిపోతల పథకంద్వారా నీరందివాల్సి ఉంది. అందులో రెండు లక్షల ఎకరాలకు నీరు రావడంలేదు. చాలా ఎత్తిపోతల పథకాలు మరమ్మతులకు వచ్చి డిఫంక్ట్ అయి ఉన్నాయి. వాటికి వెంటనే మరమ్మతులు చేయాలి. వాటి గురించి క్లుప్తంగా చెబుతాను. వాటిలో సుమారు 616 స్కీములను గుర్తించి సుమారు 3,40,000 ఎకరాలలో కేవలం 1,20,000 ఎకరాలు మాత్రమే పారుతున్నదంటే కేవలం 35% మాత్రమే పారుతున్నది.

12.45 మ. మోటార్లు పోయాయి, మోటార్లకు రిపేర్లకు వచ్చాయి. కాలువలు కూడా సరిగా లేవు. ఒకసారి రైతులకు అప్పచెప్పారు. మరొకసారి ఐ.డి.సికి అప్పచెప్పారు. మరొకసారి ప్రభుత్వమే చేస్తుందని చెప్పారు. ఈ గందరగోళంలో అవ్వన్నీ అటు ఇటు పోయి సుమారు 3లక్షల ఎకరాల్లోని లిఫ్ట్ ఇరిగేషన్ రైతులు

చాలా ఇబ్బందులు పడుతున్నారు. లక్షలాది ఎకరాలకు నీళ్లివ్వాలని మనం అనుకుంటున్న సందర్భంలో, చెరువులను స్థిరీకరణ చేసి నీరందిద్దామనుకునే సందర్భంలో ఈ మూడు లక్షల ఎకరాల స్థిరీకరణ చాలా ముఖ్యం కాదా? అనే విషయాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాను. ఐ.డి.సి ఎస్టిమేట్స్ ప్రకారం మూడు లక్షల ఎకరాలకు దాదాపు రూ.400కోట్లు అవసరమని తెలుస్తుంది. ఈ డబ్బులతో పాడైన మోటార్‌లను, రిపైర్స్, పార్షియల్‌గా ఉన్నటువంటి వాటిని, వర్కింగ్ లేనటువంటి వాటన్నింటిని కూడా సరిచేయవచ్చు. ఈ 400కోట్ల రూపాయలు మిషన్ కాకతీయలో 2శాతం కూడా కాదు. కానీ, దీని ద్వారా 3లక్షల ఎకరాలకు నీరందించే అవకాశం ఉన్నది. దీనిని మైనర్ ఇరిగేషన్‌గా చేసి ‘ మిషన్ కాకతీయ‘ లో భాగంగా ఆ మూడు లక్షల ఎకరాలను కూడా పునరుద్ధరించేందుకు సత్వరమే కృషిచేయడం వల్ల నీటి పారుదల శాఖకు, రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి కూడా న్యాయం చేకూరుతుందని చెబుతు మీరు దీనిపై వెంటనే అధ్యయనం చేయాలని మీకు గుర్తు చేస్తున్నాను. ‘మిషన్ కాకతీయ‘ విషయంలో మొత్తం 46 వేల చెరువులను పునరుద్ధరణ చేయడంలో ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ, ఏ చెరువులను ముందుగా చేయవలసి ఉంటుందనే విషయాన్ని మొదటగా అధ్యయనం చేయాలి. ఏ చెరువుకు ఫీడర్ ఛానెల్‌ను చేస్తే నీళ్లు నిండుతాయి, అన్నింటికి సిల్ట్‌ను తీయకుండా ఏ చెరువులో సిల్ట్ వచ్చిందో దానిసే ముందరగా తీయాలి. ఒక దానికి ఫీడర్ ఛానెల్ అవసరం, ఒకదానికి సిల్ట్ తీయాల్సిన అవసరం, ఒక దానికి మరమ్మత్తులు అవసరం, ఏ చెరువుకు ఏది అవసరమో, ఏది చేస్తే తొందరగా చెరువులోకి వెంటనే నీళ్లు నిండే అవకాశం ఉంటుందో వాటినే ముందరగా తీసుకోవాలి. టెక్నికల్‌గా, ప్రాక్టికల్‌గా ఎక్కడ మొదటగా అవసరమో అక్కడ మొదలు చేయకుండా ప్రతి సంవత్సరం 9,000 చెరువులను చేసుకుంటూ పోదామంటే వాటి వల్ల అంతగా ఉపయోగం ఉండదు. దానిలో మొదటగా ప్రభుత్వ పక్షం వాళ్లు చెప్పినటువంటి చెరువులనే పునరుద్ధరణ చేయండి...

శ్రీ కె. తారకరామా రావు (పంచాయితీరాజ్‌శాఖ మంత్రి): మీరు (జానారెడ్డి గారిని ఉద్దేశించి ) ప్రభుత్వం పక్షం వాళ్లు చెప్పిన వాటినే చేయమని చెప్పిన విషయంలో మా ప్రభుత్వం ఎంత పారదర్శకంగా ఉన్నదనే విషయాన్ని చెప్పడానికి మీకు ఒక విషయాన్ని చెబుతాను. మంత్రులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఎవరికి ఏ పని ఇవ్వాలి, ఏ నియోజకవర్గానికి ఏ పని ఇవ్వాలనే విధానం గత ప్రభుత్వాల్లో ఉండేది. కానీ, మా గౌరవ ముఖ్యమంత్రి గారు పార్టీలకతీతంగా అన్ని నియోజకవర్గాలో ఉన్నటువంటి అన్ని మండలాల్లోని ఇప్పుడున్నటువంటి చెరువుల్లో 20శాతం చెరువులను ప్రతి సంవత్సరం తీసుకొని పునరుద్ధరణ చేయాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీయా? తెలుగుదేశం పార్టీయా, బీజేపీ పార్టీయా, టిఆర్ఎస్ పార్టీయా, ప్రతి పక్షమా, స్వపక్షమా అనే తేడా లేకుండా అన్ని నియోజకవర్గాల్లోని 20 శాతం చెరువులను ప్రతి సంవత్సరం కూడా తీసుకోవడం జరుగుతుంది. మీరు ఇచ్చినటువంటి సూచనలను కూడా చాలా స్పష్టంగా దృష్టిలో ఉంచుకున్నాం. కొన్ని ప్రాంతాల్లో చెరువుల్లోకి ఔటర్ రింగ్ రోడ్ రావడం వల్ల మరమ్మత్తులు చేసినప్పటికి వాటిల్లోకి నీళ్లు వచ్చే అవకాశం లేదు. కొన్ని కారణాంతరాలవల్ల ఆ చెరువు యొక్క క్యాచ్‌మెంట్ ఏరియ పోవడం జరిగింది. అలాంటి చెరువులను తీసుకోవద్దని కూడా స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తక్కువ వర్షపాతంతో వెంటనే చెరువులు నిండేవిధంగా ఉన్నటువంటి చెరువులనే మొదటి సంవత్సరంలో తీసుకోవాలని చెప్పాము. అనేక మంది మేధావులు, రిటైర్డ్ ఇంజనీర్‌లు ఇచ్చిన సూచనలు తీసుకొని పని చేస్తున్నాము. మీరు కూడా ఈ విషయంలో ఏమైనా సూచనలను ఇచ్చినట్లయితే వాటిని కూడా తప్పకుండా పాటిస్తాము.

శ్రీ కె. జానారెడ్డి : అన్ని నియోజకవర్గాల్లో 20శాతము చెరువులను తీసుకోవాలనే అంశాన్ని నేను కూడా చూశాను. కానీ, ఆ 20 శాతం చెరువుల్లోనే ఉపయోగకరమైనదే తీసుకోండి, మీరు చెప్పేదే తీసుకోమని అన్నాను. That is the point. సాధారణంగా ప్రభుత్వ పక్షం వాళ్లని తీసుకుంటారని చెప్పాను. నేను కూడా పని చేసినప్పుడు మావాడికి 4 పనులు అధికంగా ఇచ్చేవాడిని. ఇలా చేయడం సహజం, సాధారణంగా ఎవరైన ఆ విధంగానే చేస్తారు. ఒక వేళ ప్రజోపయోగమై, అత్యవసరమైనదైతే అది విపక్షమైనా, స్వపక్షమైనా ఆ పనిని ప్రజల దృష్టితో ఆలోచించి దానిని మంజూరు చేయాలి. ప్రజల విషయంలో వివక్షలేకుండా ఉండాలని, మీ సొంత విషయంలో ఏమీ చేసుకున్నా ఫర్వాలేదు. అదే విధంగా ఎలక్ట్రిసిటి విషయంలో ముఖ్యమంత్రి గారు నిన్ననే నాకొక పేపర్ ను పంపించడం జరిగింది. వారు చాలా దూరదృష్టితో ఇన్ని వేల మెగావాట్లు చేసుకొని, దానిని అవసరమైన విధంగా మార్చాలనుకోవడం చాలా ముదావహం మరియు ఆ విషయాన్ని నేను ఆహ్వానిస్తున్నాను, స్వాగతిస్తున్నాను. ఈ విషయంలో వారికి సహకరిస్తాం. ఈ సందర్భంలో ఒకట్రెండు విషయాలను గుర్తుచేయాలనుకుంటున్నాను. అప్పుడప్పుడు కొన్ని సార్లు పార్టీలను విమర్శించడం సహజం. కాంగ్రెసు పార్టీ మూలానే ఇది జరిగిందని అంటున్నారు. ఇది అంటే ఏమిటని మీరు ఒకసారి ఆలోచించుకోండి. కాంగ్రెసు పార్టీ తక్కువేమీ చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మూలాన్నే ఏదో ఒక విధంగా ఈ రోజు సర్ప్లెస్

అవుతున్నాము. కాంగ్రెస్ పార్టీ చేసిందే లేకపోతే ఇంకా సర్వైవ్ ఎలా అవుతావు? మూడేళ్లకు ఇస్తామన్న దానికి, మూడేళ్ల దాకా విద్యుత్ కష్టాలు పడకుండా నిన్ను ఆపుతున్నది కాంగ్రెస్సే కదా. దానికి మూలం కాంగ్రెస్సే కదా. కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందనే దానికి వారిచ్చిన సమాచారం ఆధారంగానే ఈ లెక్కలను చెబుతున్నాను. భూపాలపల్లి నుంచి 600 మెగావాట్లు, సింగరేణి నుంచి 1,200, థర్మల్ విద్యుత్ 269, సీ.జీ.ఎస్.లో 209 మెగావాట్లు మొత్తం సుమారుగా 2వేల మెగావాట్లకు పైగా ఈ సంవత్సరంలో వస్తుంది. ఇదంతా భౌగోళికంగా మన ప్రాంతంలోనే ఉన్నది. మన భాగం మొత్తం 4వేల మెగావాట్లు. మనది మనకు వస్తుంది. ఇక్కడిది ఇక్కడే ఉంచుకుంటే బాగుంటుందని చెప్పిన మాటా యథార్థం. ఆ సూచనను గత సమావేశాల్లోనే సూచించాలనే ప్రయత్నం చేశాను. కానీ, అది సాధ్యమవుతుందా? కాదా, అని చెప్పలేకపోయాను. అప్పుడప్పుడు వార్త పత్రికల్లో వారు మీది మీరుంచుకోండి, మాది మేముంచుకుంటామని లేఖ వ్రాసినట్లుగా ఇటీవల వార్త పత్రికలో చూశాను. ఆ తేడాను మనం ఏదో విధంగా పూర్తి చేసుకోవచ్చు. కావున, వెంటనే ఓ.కె. అని చెప్పి దానిని అంగీకరించాలని నేను మనవి చేస్తున్నాను. దీని వల్ల మనకు మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇదే సందర్భంలో 4 వేల మెగావాట్లలో డిసెంబర్ నాటికి 2వేల మెగావాట్లు ఉత్పత్తిలోకి వస్తుంది. దీనిని మీరు పెట్టలేదు కదా. ఈ 2వేల మెగావాట్లు కూడా కాంగ్రెస్ వాళ్లు మూడు, నాలుగు సంవత్సరాల కింద ప్రారంభించినదే ఇప్పుడు మనకు అందుబాటులోకి వస్తుంది. ఈ రెండు వేల మెగావాట్లు లేకపోతే చాలా ఇబ్బందే కదా. కాంగ్రెస్ అంతో ఇంతో చేసిందా లేదా. ఆ రెండు వేల మెగావాట్లను ఇప్పుడైతే చేయలేదుగా, వెంటనే టేకాఫ్ కాలేదు కదా. అదే విధంగా మీరిచ్చిన పేపర్‌లోనే ఉన్నటువంటి మణుగూరు, కొత్తగూడెం ల గురించి మేము ప్రణాళికలను వేసినా మొదలు పెట్టలేదు. కానీ, వాటిని మీరు మొదలు పెడుతున్నారు. వాటిని తొందరగా పూర్తి చేయడానికి మా వంతు సహకారం కూడా ఉంటుంది. మీరిచ్చిన లెక్కలోనే మేము వేసిన ప్రణాళిక, లెక్కల ప్రకారం 3,000 మెగావాట్లు 2015-16లో, 2017 లోపునే రాబోతున్నది. సీ.జీ.ఎస్ కానీ సెంట్రల్ షేర్ 1,000 మెగావాట్లు, సింగరేణి, భూపాల పల్లి విషయంలో మేము చెప్పిన లెక్క ప్రకారం మరియు మణుగూరు నుంచి కూడా రెండు సంవత్సరాల్లో విద్యుత్ వస్తుంది. దీనిలో మేము సగం, మీరు సగం చేసినట్లుగా ఉంటుంది. రాష్ట్రం ఏర్పడిన తరువాత వచ్చే ఇబ్బందులను ముందు చూపుతో గుర్తించి NTPC నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్‌ను కేటాయించడం జరిగింది. ఆనాడు ఆ కేంద్ర ప్రభుత్వం హామీని ఇచ్చింది, ఆ పనిని చేసింది. మేము ఈ రోజు ప్రభుత్వంలో లేనందున ఉన్న ప్రభుత్వం చేయించే విధంగా మనం ఇద్దరం కలిసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకుని వచ్చి దానిని సాధ్యమైనంత త్వరగా ఆ ఏర్పాటు జరిగేలా చూడాలని, ఆ నాలుగు వేల మెగావాట్లల్లో 600మెగావాట్లు చొప్పునైన రెండు మూడు సంవత్సరాల్లో ఉత్పత్తి జరిగేలా చూసినట్లయితేమనకు కొంత లాభం జరుగుతుంది. NTPC నుంచి వచ్చే 4వేల మెగావాట్లల్లో, అంతకుముందు ఉన్నటువంటి 3వేల మెగావాట్లల్లో కూడా మా భాగం కూడా ఉన్నట్లే కదా. మూడు సంవత్సరాల్లో మీరు చేయబోయే 8-10వేల మెగావాట్లల్లో, ఇప్పుడు చేయబోయే 7-8వేల మెగావాట్లల్లో, మొత్తం 24వేల మెగావాట్లు రావడానికి ఇదే కారణం కదా. మీరు ఇచ్చిన కాగితం ప్రకారమే ఇప్పటికే 4,300మెగావాట్లు ఇన్‌స్టాల్డ్‌గా ఉన్నది. కాంగ్రెస్‌ను పదేపదే ఏమీ చేయలేదనే దానికన్నా ఇంకా బాగా చేసుంటే అని అంటే బాగుండేది. మేము ఇంకా బాగా చేయలేనందునే మేము ఈ వైపుగా కూర్చున్నాం. ఇంకా ఏమి బాగు చేయాలో మీరు చెప్పండి. మీరు ఇంకా బాగు చేయండి. కానీ, పదేపదే ఆ విషయాన్నే చెబితే దానిలో గంభీరం ఏమీ ఉండదు. ఇప్పటివరకే ఎలక్ట్రిసిటీ గురించి చాలా మాట్లాడినందున మరిన్ని విషయాలకు పోకుండా ఒక ముఖ్యమైన విషయాన్ని మిమ్మల్ని అడుగుతున్నాను. ఎలక్ట్రిసిటీకి రూ.6400 కోట్లకు పైబడి సబ్సిడీని అందిస్తామని ప్రభుత్వం ఆ రోజే కమిషన్ వద్ద అంగీకరించింది. కానీ, బడ్జెట్‌లో రూ.4,257 కోట్లను మాత్రమే పెట్టినట్లుగానేను చూశాను. కావున, మిగిలిన రెండువేల రెండు వందల కోట్ల రూపాయాలను సబ్సిడీని ఇస్తే ఎప్పుడిస్తారు?. ప్లాన్ బడ్జెట్ ఇప్పటికే తక్కువ అవుతుందని చెప్పారు. ఒకవేళ ఇస్తే దాని నుండి 2 వేల కోట్లు వెంటనే పంపాల్సిన అవసరం ఉన్నది. లేదా, ఆ మిగిలిన మొత్తాన్ని సర్దుబాటు చేసుకునేందుకు ఛార్జీలు పెంచుతారా? అని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కావున, ప్రజల భయాందోళనలు తొలగించడానికి కానీ, డిస్కమ్‌లు ఆ రెండు వేల రెండు వందల కోట్ల రూపాయలు రాలేదనే ఇబ్బందులు పడకుండా ఉండటానికి మీరు చేయవలసిన కర్తవ్యాన్ని వెంటనే చేయండి. మీరు కమిషన్ ముందు అంగీకరించి సంతకం కూడా చేయడటం జరిగిన విషయంలో రెండు వేల రెండు వందల కోట్ల రూపాయలు లోటు ఉన్నదనే విషయాన్ని గమనించండి. అదే సందర్భంలో మిగతా ప్రాజెక్టుల విషయంలో రూ.50వేల కోట్ల అవసరమవుతాయని, దానిని JENCO ఈక్విటీల రూపంలో సమకూర్చుకుంటుందని చెప్పారు. బడ్జెట్‌లో ఈక్విటి కోసం రూ.2వేల కోట్లు పెట్టినట్లుగా తెలుస్తుంది. మూడు, నాలుగు సంవత్సరాల్లో త్వరత్వరగా పూర్తి చేయాలంటే ఈ రెండు వేల కోట్లు

సరిపోతాయా? అవసరమయిన సందర్భాల్లో కేటాయింపులు ఎక్కువ చేసుకొని కూడా ఆశించిన ఫలితాన్ని రాబడితే సంతోషమని, ఆ విధంగా చేయడానికి కూడా మా సహకారం ఉంటుందని మీకు తెలియజేస్తున్నాను. మాకు వచ్చిన సమాచారం పై కొద్దిగా అనుమానం ఉన్నట్లుగా అప్పుడప్పుడు అనిపిస్తోంది. మణుగూరు ప్రాజెక్టు విషయంలో 4 X270 మెగావాట్ల సామర్థ్యం గల ట అర్బైన్స్ రెడీగా ఉండటం వల్ల తొందరగా పని పూర్తవుతుందని దానిని BHEL కి ఇవ్వడం జరిగింది. కానీ, ఈ విషయంలో 4 X 500 సామర్థ్యం గల యూనిట్లను పెడితేనే నీటి వినియోగంలో కానీ, మెయింటనెన్స్ విషయంలో, బొగ్గు ఖర్చు కూడా తక్కువ కావడం జరుగుతుంది. మా దగ్గరున్నటువంటి ఈ సమాచారం శాస్త్రీయమా? కాదా అనే విషయాన్ని మీరొకసారి అధ్యయనం చేయించండి. ఈ ప్రాజెక్టు 25 సంవత్సరాల పాటు పనిచేస్తుంది. 4X270 సామర్థ్యం గల మోట్లార్లను ఏర్పాటుచేసినట్లయితే ప్రతి సంవత్సరానికి రూ.300 కోట్ల చొప్పున 25 సంవత్సరాల పాటు కూడా ప్రభుత్వం పై భారం పడే అవకాశం ఉన్నది. BHEL వారు రెండు, రెండున్నర సంవత్సరాల్లోనే ఈ ప్రాజక్టును పూర్తి చేసి ఇస్తామని చెప్పినందున ఏదో ఒక మోటార్‌లతో స్టార్ట్ చేయమని చెప్పినట్లుగా అనుకుంటున్నాము. నిజంగా ఈ భారం ప్రభుత్వం పై పడుతుందా? లేదా, అనే విషయాన్ని పరిశీలించాలని, భద్రాచలం ప్రాజెక్టు మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఆ ఆరు నెలలు ఏదో విధంగానో కష్టపడుదాం. 4 X 500 మెగావాట్ల చొప్పున ఆ మూడు సంవత్సరాలకు పూర్తి చేసి ఇవ్వమనండి. దాని మూలాన మనకు ఏమైనా భారం తగ్గుతుందా అనే విషయాన్ని ఆలోచించాలని, శాస్త్రీయంగా అధ్యయనం చేయాలనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మరో ప్రధానమైన అంశం హౌసింగ్‌కు సంబంధినది. ఈ విషయంపై మా సభ్యులు కూడా మాట్లాడుతారానుకుంటాను, అయినప్పటికి ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. మీరు ఆశించిన 'డబుల్ బెడ్ రూమ్ హౌస్ ' ఇప్పటివరకు టేకాఫ్ కాలేదు. దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారా అని ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. అదే విధంగా మీరు కూడా దీనిని ప్రారంభించాలనే ఆత్రుతతో ఉండవచ్చు. కానీ, ఈ లోపల హౌసింగ్ డిపార్ట్‌మెంట్ పడుకుంది.

1.00 మ. సుమారు 4 లక్షల 67 వేల ఇళ్లు వివిధ దశల్లో పెండింగులో ఉన్నాయి. బేస్‌మెంట్, బిలో బేస్‌మెంట్, లింటల్ లెవల్, రూఫ్ లెవల్లో ఉన్నాయి. 8 లక్షల ఇళ్లు మంజూరైె స్టార్ట్ కాలేదు. కాబట్టి, ఇంక స్టార్ట్ చేయకండి. ఎందుకంటే, అర్హులైన వాళ్లకు డబుల్ బెడ్ రూం ఫ్లాట్ కట్టిద్దాము. లేకపోతే లేదు. ఆ సంగతి వేరు. కానీ, ఈ నాలుగున్నర లక్షల ఇళ్లలో అవకతవకలున్నాయి. ఇందులో అర్హులు కాని వాళ్లు ఎవరున్నారో, వాళ్లపైన రికవరీ చేయండి. ఆ ఇళ్లు ఆపేయ్యండి. సిఐడి విచారణ పూర్తయ్యాక యాక్షన్ తీసుకునే వాళ్లపైన యాక్షన్ తీసుకోండి. ఇప్పుడు, అక్రమమని గుర్తించిన ప్రతి ఒక్క దాన్ని పక్కన పెట్టి, లేకపోతే రికవరీ పెట్టి ఈ నాలుగున్నర లక్షల ఇళ్లు పూర్తి చేయకపోతే సంవత్సరం నుండి స్టాండ్ స్టిల్‌గా ఉన్న మీ ప్రభుత్వంపై ఒక రియాక్షన్ ఉంటుంది. ఒకవేళ ఈ నాలుగున్నర లక్షల ఇళ్లు పూర్తయితే, రేపు కట్టబోయే రెండు బెడ్రూముల ఇళ్లలో నాలుగు లక్షలు మిగులుతాయి మీకు. అది నాలుగు లక్షల రూపాయలకు కట్టేదాయె. ఇదేమో తొంభై వేలు, ఎనభై వేలదాయె. ఈ విధంగా పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది. అర్హుడు కాకుండా, ఎవడైనా తప్పు చేస్తే, ఆ తప్పుకు కారకుడైన వాడిని శిక్షించడం కంటిన్యూయస్ ప్రాసెస్. Let it go on. కానీ, ఇది పూర్తి చేయకుంటే, దీనిపైన ఆల్‌రెడీ ప్రభుత్వం కూడా రూ.1600 కోట్లు పేమెంట్ చేసింది. ఈ 4,67,000 ఇళ్లకు ప్రభుత్వం రూ.1600 కోట్లు చెల్లించింది. ఇంకో రూ.2500 కోట్లు పెచ్చిస్తే, ఇవి పూర్తవుతాయి. ముందు ఇవి పూర్తయితే, ఈ లోపు మీరు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్‌ల గురించి ఆలోచించవచ్చు. అందులో అవకతవకలు ఉన్న వాళ్ల మీద యాక్షన్ తీసుకోండి. కానీ, పేద ప్రజల్ని ఇబ్బందిపెట్టకండి.

ఇంకొకటేమంటే, మనం పెట్టిన ఖర్చే కాదు. ఆ పేదవాళ్లు కూడా మనం పెట్టిన ఖర్చుకు ఒకపదో, ఇరవయ్యో కలుపుకుని ఇళ్లు వస్తాయని ఆశ పెట్టుకుని ఉన్నాడు. అవి కూలిపోతే అటు ప్రజాధనం పోయింది, ఇటు లబ్ధిదారుడి డబ్బు కూడా పోయింది. ఆ తరువాత వాడి ఇల్లు మధ్యలో ఆగిపోయి ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది. దీనివల్ల మీకు ఏం ఉపయోగం? ఉపయోగం ఏమీ లేదని నేను ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఈ విషయాలపై అధ్యయనం చేయండి. పేదవాడికి సాయం చేయండి. ఏదో మేం శాంక్షన్ చేస్తే, మీరు ఆపారనే అపవాదు అవసరం లేదు. శాంక్షన్ అయిన మనిషి ఎవడో మేం మాత్రం చూశామా! అర్హత ఉన్నవాడని భావించి, ఇన్ని ఇళ్లు ఇస్తున్నామని మీరు అనొచ్చు. ఏదేమైనా, ఇప్పుడు ఇన్ని ఇళ్లు కడుతున్నారంటే దానివల్ల మీకే పేరొస్తుంది. ఇలా చేశామంటే మాకే పేరు. ప్రస్తుతానికైతే పేరు లేదు, మన్ను లేదు, నా పైసలు పోయాయని లబ్ధిదారుడు తిడుతున్నాడు. కాబట్టి, ఈ పరిస్థితిని గమనించమని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రారంభం కాని ఇళ్లను ఆపండి, నిర్మాణం మధ్యలో ఉన్నటువంటి వాటిని పూర్తి చేయండి. అనర్హులైన వాళ్లు ఎవరైనా ఉంటే, వాళ్లపై యాక్షన్ తీసుకోండి. రికవరీ కూడాపెట్టుకోండనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్లో రూ.1000 కోట్లు కేటాయించారు. అందులో, రూ.372 కోట్లు ఐఏవై క్రింద వస్తే, రూ.391 కోట్లు డబుల్ బెడ్‌రూం హౌస్‌కు మీరు రిలీజ్‌చేస్తున్నారు. అంటే, పది వేల ఇళ్లు వస్తాయి. అయినా, మోడల్ విలేజ్ తీసుకుని కట్టిఉంటే బాగుండేది. దానివల్ల ఒక్కో నియోజకవర్గానికి ఒక ఊరో, రెండు ఊళ్లో వస్తాయి. ఆ రెండు ఊళ్లలోనన్నా ఇళ్లు కట్టేదానికి ప్రయత్నం చేయండి. ఈ నాలుగు లక్షల ప్రోగ్రాం ముందుకు సాగుతుంటే, లబ్దిదారులకు న్యాయం జరుగుతుంది. వాళ్ల నుండి కొంత రియాక్షన్ తగ్గుతుంది. అది ప్రతి ప్రభుత్వం యొక్క విధి, పరంపర. మొదలుపెట్టిన ప్రతి ప్రజా కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన విధి ఏ గవర్నమెంట్‌పైనైనా ఉంటుంది. తప్పు జరిగిన దాని మీద యాక్షన్ తీసుకోండి. అది వేరే విషయం. అందువల్ల, ఈ హౌసింగ్ విషయంలో వెంటనే శ్రద్ధ తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇవన్నీ చాలాసార్లు చెప్పినవే. మా సభ్యులు మాట్లాడతారు, వాటిపైన నేనేమీ మాట్లాడను. అయితే, ఒక్క విషయం గుర్తు చేస్తున్నాను. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఏవైతే ఉన్నాయో, వాటి విషయంలో నేను మొదటి సమావేశంలోనే చెప్పాను. ఇదైతే అధ్యయనంలోనే మిగిలిపోతుందని చెప్పాను. ఇప్పుడు దానికి కమీషన్ వేశారు. ఆ కమీషన్ అధ్యయనం పూర్తయ్యేటప్పటికి మరొక సంవత్సరం పడుతుంది. ఆ తరువాత కోర్టులు అడ్డంపడితే, మరో సంవత్సరం పొయ్యి, అసలు ఈ 12 శాతం రిజర్వేషన్లు అమలౌతాయా, కావా అన్న పరిస్థితి తలెత్తుతుంది.

ఇక ఎస్సీ, ఎస్టీ రైతులకు మీరిస్తామన్న మూడెకరాల భూమి విషయం గురించి నేను అసలు చెప్పనక్కర్లేదు. 21 లక్షల మంది గిరిజన, హరిజన కుటుంబాలు ఈ రాష్ట్రంలో ఉంటే, సుమారు 10, 12 లక్షల మంది అనుకుంటే, ఎకరం ఉన్న వాడు గానీ, అసలు భూమి లేనివాడు గానీ కలిపితే యావరేజ్‌గా 30, 40 లక్షల ఎకరాలు అవసరపడుతుంది. సుమారు 40 లక్షల ఎకరాల భూమిని మీరు కొనుగోలు చేయాలి. ఇది కొనుగోలుకు సాధ్యమా? ఆచరణ సాధ్యమా? అనేది ఆలోచించండి. ఒకవేళ కొందామన్నా ఎంత కావాలి? మీరు ఈ బడ్జెట్ పుస్తకంలోనే చెప్పారు. ఎకరా సుమారు రెండు లక్షల నుండి ఏడు లక్షల వరకు ఉంటుందన్నారు. నేను మాత్రం నాలుగు లక్షల నుండి ఐదు లక్షలు యావరేజ్‌గా లెక్క వేస్తున్నాను. అంటే పది లక్షల మందికి భూమి కొనాలంటే, రూ.150 కోట్లు కావాలి. రాష్ట్రంలో ఉన్న 21 లక్షల మంది హరిజన, గిరిజనుల్లో కేవలం 10 లక్షల మందే ఉన్నారనుకుందాము. వాళ్లందరికీ భూమి కొనివ్వాలంటే, కనీసం లక్షన్నర కోట్లు కావాలి. మరి మీరు రూ.1000 కోట్లు ఎలాట్ చేశారు. అలా చూస్తే, ఈ పథకం పూర్తవ్వడానికి ఎన్నాళ్లు పడుతుంది? 150 సంవత్సరాలు కావాలి. అలాంటి పరిస్థితి ఉంటుంది. అందువల్ల, దీని విషయంలో సీరియస్‌గా ఆలోచన చేయండి. వీటిని ఎలా అమలు చేయాలనేది ఆలోచించండి. సరే, ఇవన్నీ ఒకట్రెండు కాదు. మా సభ్యులంతా వాళ్లు మాట్లాడేందుకు టైం కావాలని రిక్వెస్టు చేస్తున్నారు. అందువల్ల, ఒకట్రెండు విషయాలు చదువుకుంటూ వెళ్లిపోతాను.

ముఖ్యమంత్రి గారూ.. మీరు హైదరాబాద్‌ని విశ్వనగరం చేస్తాం అన్నారు. దాని ఏర్పాటుకు కావాల్సినంత డబ్బు మీ వద్ద లేదు. కొత్త జిల్లాలన్నారు. అదీ లేదు. ఇవన్నీ మీరు చెప్పినటువంటి విషయాలే. హరితహారం ఇంకా స్టార్ట్ కాలేదు. పరిశ్రమల పునరుద్ధరణ విషయం మీరు మొన్ననే చెప్పారు. ప్రాగాటూల్స్, ఆజంజాహీ మిల్స్, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ అన్నారు. బోధన్ ఫ్యాక్టరీ రైతులు తీసుకుంటే ఇస్తాము, లేకపోతే లేదన్నారు. వాళ్లు తీసుకునేది లేదు, మనమిచ్చేది లేదు. బోధన్ ఫ్యాక్టరీ అక్కడే ఉంటే ప్రమాదమున్నది.

రైట్.. కేజీ టు పీజీ విద్య గురించి మొన్న మీరు చెప్పారు. డెఫినెట్‌గా కావాలి. ఆ పనైతే తప్పకుండా చేస్తారు, డెఫినెట్‌గా మొదలుపెడతారు. కానీ, పూర్తవ్వడం ఎప్పుడా అని మా ఆశ. అదీ పరిస్థితి. సరే, పరిశ్రమల పునరుద్ధరణ చేస్తామన్నారు. అది మీరిచ్చిన మాటే. నియోజకవర్గాల్లో లక్ష ఎకరాల్లో ఏదేదో ఇస్తామన్నారు. మరి కొత్తగా లక్ష ఇస్తారా, ఇంతకుముందున్న దాన్ని కలిపి లక్ష ఇస్తారా? దీనితోబాటు, ఉద్యోగ, ఉపాధి విషయం చాలా ఆందోళనకరంగా ఉందని నా మొదటి ప్రసంగంలోనే చెప్పాను. లక్షలాదిమంది విద్యార్థులు మొన్నమొన్నటి వరకు ఉద్యమాల్లో ఉండి, తెలంగాణా వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆకాంక్షించిన వారంతా ఇప్పుడు ఆవేశంలో ఉన్నారు. వాళ్ల ఆవేశం కట్టలు తెగకముందే రిక్రూట్‌మెంట్స్ స్టార్ట్ చేసేందుకు పూనుకోండి. కొత్త ఉద్యోగాలు కల్పించడం తరువాత సంగతి. ఇప్పటికే ఉన్నటువంటి లక్షా ఇరవై వేల ఖాళీలను వెంటనే భర్తీ చేస్తే బాగుంటుంది. మీరే హామీ ఇచ్చారు. రెండు సంవత్సరాల్లో రిక్రూట్‌మెంట్ పూర్తి చేస్తామని చెప్పారు. సంతోషం మీరు రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తే ఫర్వాలేదు. వెంటనే మొదలుపెట్టి రిక్రూట్‌మెంట్ చేస్తున్నారనే విషయం వాళ్లకు అర్థం కావాలి. వాటి కొరకు వాళ్లు నిమగ్నమై ఉండాలి. రాష్ట్రంలో మళ్లీ అశాంతి రేగకుండా ఉండాలి. ఆత్మహత్యల విషయం అనేకసార్లు ఘోషించాము. కనీసం వాళ్లను గుర్తించి, అవసరమైన మేరకు ఎక్స్‌గ్రేషియా అందజేయాల్సిన అవసరాన్ని గురించి చెప్పాము.

ఇక రుణమాఫీ విషయానికి వస్తే, అది కొంత వరకు ఇస్తున్నారనుకోండి. నా మొదటి ప్రసంగంలోనే చెప్పాను. రుణమాఫీ

విషయంలో జీరో పర్సంట్, పావలా పర్సంట్ వడ్డీలు ఉపయోగించుకుని రైతాంగం తీసుకుని వుంటే.. నిన్ననే మంత్రి గారితో కూడా చెప్పించారు. ఇందులో ఒక విషయం గమనించండి. 35 లక్షలపైన లబ్దిదారులు ఉంటే, 31 లక్షల మంది రెన్యువల్ చేసుకున్నారు, మిగతా వాళ్లు చేసుకోలేదని అన్నారు. అంటే దానర్థం ఇక ఆ 4 లక్షల మంది రెన్యువల్ చేసుకోరు. 12 శాతం పెనాల్టీతో కట్టనన్నా కట్టాలి, లేకపోతే ఎక్కువ భారమైనా వాళ్ల మీద పడుతుంది. ఇది తప్పనే తప్పదు. దీంట్లో కూడా అందరికీ రుణాలు ఇవ్వడం లేదు. నేను తెలుసుకున్నదేమంటే లక్ష రూపాయలు బాకీ ఉంటే, వాడికి రూ.25,000, రూ.85,000.. మొత్తంలో రూ.25,000 పోగా, రూ.75,000 ఉంటే, లక్షకు మించి ఉంటే రుణ మాఫీ లేదు. లక్షకు లోపల ఉంటే, లక్షలో రూ.25,000 ఇచ్చారు. ఒక్కోచోట ఎలిజిబిలిటీని పెంచి, ఇంకో రూ.50, 60 వేలు ఇచ్చారు. అంతకుముందు తీసుకున్న దానికి కలిపి. కానీ, మోస్ట్లీ వాడికి మిగిలిందే ఇచ్చుకుంటూ పోయారు. అయినా ఫర్వాలేదు. ఇది ప్రభుత్వానికి ఇబ్బందికరంగా ఉంది, రైతుకూ ఇబ్బందికరంగా ఉంది. బ్యాంకర్లతో మాట్లాడి ఆ కోర్డినేషన్ ఇంకా సక్రమంగా చూసి, వాళ్లని అవగాహనకు తీసుకురావాల్సిన అవసరముందని నేను తెలియజేస్తూ, ఇప్పటికే నేను చాలా సమయం తీసుకున్నాను. మా సభ్యులు కొంతమంది సమయం అడిగారు కాబట్టి, మాకున్న సమయాన్ని ఎక్కువ భాగం నేను కేటాయించుకోకుండా, విడిపోయినటువంటి ఈ రాష్ట్రంలో, రెండు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పోవడానికి, రెండు రాష్ట్రాల్లో ఉన్న సమస్యలను పరస్పరం పరిష్కరించుకుని, పరస్పర సహకారంతో మెలగవలసిన అవసరాన్ని గుర్తు చేస్తూ, అదేవిధంగా ఈ రాష్ట్రంలో లౌకిక విధానాన్ని పాటిస్తూ, మతవైషమ్యాలు లేనటువంటి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రభుత్వం పనిచేయాలని, అందుకు అవసరమైన విధంగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తుందని తెలియజేస్తూ, సెలవు అధ్యక్షా.

MR.SPEAKER: Now, Statement by the Hon'ble Chief Minister.

## ప్రకటన

జెడ్పీటీసీ సభ్యుల వేతనాన్ని రూ. 2250/- నుండి రూ. 10,000/-, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల వేతనాన్ని రూ.1500/- నుండి రూ.10,000/- పెంచడం జరిగింది. ఎంపిటీసీ సభ్యుల వేతనాన్ని రూ.750/- నుండి రూ. 5000/-, గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల వేతనం రూ.1000-1500 ఉండగా, దానిని రూ.5000/- పెంచడం జరిగింది. వారి వేతన సవరణ, దేశంలోనే ఖర్చు రూపంలో అత్యధికం అధ్యక్షా. కేరళ రాష్ట్రం ఎక్కువ వేతనాలు అందజేస్తుంది. అధ్యక్షా. వాళ్లు రూ. 6600/- ఇస్తున్నారు. వారి రాష్ట్రంలో వెయ్యి మంది లోపే సర్పంచులున్నారు. మన దగ్గర ఎంపీటీసీ, సర్పంచులు కలిసి 15000 మంది ఉన్నారు. ఆ రకంగా ఎంపిటీసీ సభ్యులకు, గ్రామ పంచాయతీ సర్పంచులకు నెలకు రూ. 5000/- వేతనాన్ని ప్రభుత్వం ప్రకటిస్తుంది.

అధ్యక్షా, అదే విధంగా పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులైన మేయర్ వేతనాన్ని రూ. 14,000/- నుండి రూ.50,000/- , డిప్యూటి మేయర్ వేతనాన్ని రూ.8000/- నుండి రూ. 25,000/-, కార్పొరేటర్ల వేతనాన్ని రూ. 4000/- నుండి రూ. 6,000/-, ఛైర్‌పర్సన్ (ప్రత్యేక గ్రేడ్) వేతనాన్ని రూ.10,000/- నుండి రూ. 15,000/-, ఇతర ఛైర్ పర్సన్స్ వేతనాన్ని రూ. 8,000/- నుండి రూ.12,000/-, వైస్ ఛైర్ పర్సన్ (ప్రత్యేక గ్రేడ్) వేతనాన్ని రూ. 5000/- నుండి రూ. 7500/-, ఇతర వైస్ ఛైర్ పర్సన్స్ వేతనాన్ని రూ. 3200/- నుండి రూ. 5000/-, కౌన్సిలర్స్ (ప్రత్యేక గ్రేడ్) వేతనాన్ని రూ. 2200/- నుండి రూ. 3500/- ఇతర కౌన్సిలర్ల వేతనాన్ని రూ.1800/- నుండి రూ. 2500/- సవరించడం జరిగింది.

ఇందుకు సంబంధించి, రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి అంటే ఏప్రిల్, 1వ తేదీని నుండి పెరిగిన గౌరవ వేతనం అమలు చేయడానికి ప్రభుత్వం అవసరమైన ఆదేశాన్ని జారీ చేస్తుంది.

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 9.30 AM tomorrow.

(The House then adjourned at 1.17 PM to meet again at 9.30 AM tomorrow i.e., on 14th March, 2015)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**